గౌతమ్ న్యూస్
తెలుగు దిన పత్రిక
రిపోర్టర్స్ కావలెను.
GAUTHAM NEWS
9441735522
9849440951
అనతి కాలంలోనే విశేష ప్రజాదరణ పొందుతున్న గౌతమ్ న్యూస్ తెలుగు దినపత్రికకు మరియు Gtv లో పని చేయుటకు స్టాఫ్ రిపోర్టర్లు ,ఆర్ సీ ఇంఛార్జీలు, మండల విలేకరులు కావలెను.


# గౌతమ్ న్యూస్
తెలుగు దిన పత్రిక


ప్రతి క్షణం ప్రజల కోసం...
24 X 7
GAUTHAM NEWS
Voice of Truth...
GAUTHAM NEWS TV



హైదరాబాద్ సంపుటి : 01 సంచిక : 142, ఎడిటర్,భీముడు నాయక్ పేజిలు : 12, వెల రూ. 1, గురువారం - 28- జూన్ - 2024

PUBILSHED FROM HYDERABAD, CIRCULATED BY RANGAREDDY, NALGONDA, KHAMMAM, KARIMNAGAR, WARANGAL, MAHABOOBNAGAR, MEDAK, NIZAMABAD, ADILABAD


## భారతదేశంలోకి ఎంట్రీ ఇచ్చిన ప్రాణాంతక జికా వైరస్.. ఇప్పటికే రెండు కేసులు నమోదు

ఢిల్లీ : పుణెలో రెండు ప్రాణాంతక జికా వైరస్ కేసులు నమోదయ్యాయి. ఈ ప్రమాదకరమైన వ్యాధి దోమల ద్వారా వ్యాపిస్తుంది. 46 ఏళ్ల వ్యక్తి మరియు అతని టీనేజ్ కుమార్తెలో తేలికపాటి జ్వరంతో సహా వైరస్ లక్షణాలను కనుగొన్నారు. పూణే మున్సిపల్ కార్పొరేషన్ అధికారులు కూడా ఆ వ్యక్తి శరీరంపై తీవ్రమైన దద్దుర్లు ఉన్నాయని మరియు ప్రస్తుతం నగరంలోని ఆసుపత్రిలో చికిత్స పొందుతున్నట్లు ధృవీకరించారు. అతని రక్త నమూనాను గత వారం నేషనల్ ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ వైరాలజీకి పంపగా, అతనికి జికా వైరస్ సోకినట్లు నిర్ధారించబడింది. ఒకట్రెండు కేసులు నమోదవగానే సంచలనం సృష్టించే ప్రమాదకరమైన జికా వైరస్ ఏమిటో తెలుసుకోవాలి. మిగతా..2లో






## నితిన్ గడ్కరీతో సీఎం రేవంత్ భేటీ..

భేటీలో పాల్గొన్న ఉపముఖ్యమంత్రి, మంత్రులు

రాష్ట్ర రహదారులపై సుదీర్ఘ చర్చ

ఫ్లైఓవర్ నిర్మాణం, రీజినల్ రింగ్ రోడ్డు సహా పలు ప్రాజెక్టులపై చర్చ

ఢిల్లీ : కేంద్రమంత్రి నితిన్ గడ్కరీతో తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి సమావేశమయ్యారు. ఈ సమావేశంలో ఉపముఖ్యమంత్రి మల్లు భట్టివిక్రమార్క, మంత్రులు కోమటిరెడ్డి వెంకట రెడ్డి, శ్రీధర్ బాబు, ఎంపీ గడ్డం వంశీకృష్ణ, ఎమ్మెల్యే వివేక్ తదితరులు పాల్గొన్నారు. కేంద్రమంత్రితో రాష్ట్ర మిగతా..2లో

## ఎవరికి ఏ బాధ్యత అప్పగించాలనేది పార్టీ హైకమాండ్ నిర్ణయిస్తుంది



- స్పీకర్ పోస్టుకు ఓం బిర్లాతో పాటు పురందేశ్వరి పేరును పరిశీలించినట్లు వార్తలు
- ఓం బిర్లా స్పీకర్ గా ఎన్నికైన నేపథ్యంలో స్పందించిన బీజేపీ నేత
- పార్టీ అప్పజెప్పిన బాధ్యతలను చిత్తశుద్ధితో చేసుకుంటూ పోవడమే తనకు తెలుసని వ్యాఖ్య

అమరావతి: సీనియారిటీ, అనుభవం, సామర్థ్యం ఆధారంగా ఎవరికి ఏ బాధ్యత అప్పగించాలనేది పార్టీ హైకమాండ్ నిర్ణయిస్తుంది.... మిగతా..2లో

## రేవంత్ గేర్ మార్చాల్సిన టైం వచ్చింది.. లేకుంటే భారీ డ్యామేజ్



హైదరాబాద్ : ఏమీ లేని చోట ఆముదం చెట్టు మహా వృక్షంగా కనిపిస్తుందన్న సామెతకు తగ్గట్లు.. ముఖ్యమంత్రిగా వ్యవహరిస్తూ అయితే ప్రగతిభవన్.. లేదంటే ఫామ్ హౌస్ కు మాత్రమే పరిమితమయ్యే గులాబీ బాస్ కేసీఆర్ ను పదేళ్ల పాటు చూసిన తర్వాత తెలంగాణ ప్రజలకు బోర్ కొట్టకుండా ఎందుకు ఉంటుంది? కష్టం వచ్చినా.. నష్టం కలిగినా.. పట్టని పాలకుడి పట్ల ప్రజలకు.. అందునా చైతన్యం నిండుగా ఉండే తెలంగాణ ప్రజలు తిరస్కరించటంలో పెద్ద ఆశ్చర్యం ఏమీ లేదు. కేసీఆర్ తప్పుల్ని బాగా స్టడీ చేసి.. ఆయనపై యుద్ధం చేసిన రేవంత్ రెడ్డి లాంటి వారికి ఏం చేయాలన్న దాని కంటే ఏం చేయకూడదన్న విషయంపై క్లారిటీ ఉంటుంది. ముఖ్యమంత్రి హోదాలో రేవంత్ మొదటి రెండు నెలలు మెరుపులే తప్పించి

## పన్ను చెల్లించడం అనేది తప్పనిసరి పరిస్థితి




ఢిల్లీ: భారతదేశంలో నిర్ణీయ ఆదాయం దాటాక ఆదాయపు పన్ను చెల్లించడం అనేది తప్పనిసరి పరిస్థితి. అయితే చాలా మంది పన్ను చెల్లింపుదారులు సెక్షన్ 80సీ ప్రయోజనాన్ని తమ ప్రాధాన్యత కలిగిన పన్ను ఆదా ఎంపికగా ఎంచుకుంటారు. ఆదాయపు పన్ను చట్టం 1961 లోని సెక్షన్ 80సీ ప్రకారం పన్ను చెల్లింపుదారులు పాత పన్ను విధానాన్ని ఎంచుకుంటే 2024-25 ఆర్థిక సంవత్సరానికి గరిష్టంగా రూ. 1.5 లక్షల తగ్గింపును పొందవచ్చు. కొత్త పన్ను విధానాన్ని ఎంచుకున్న వారు ఈ మినహాయింపును పొందేందుకు అర్హత ఉండదు. 2014లో అప్పటి ఆర్థిక మంత్రి అరుణ్ జైట్లీ 80సీ ప్రయోజన పరిమితిని సంవత్సరానికి రూ. 1.5 లక్షలకు పెంచారు. ఈ మార్పు ప్రభుత్వం తన మొదటి బడ్జెట్‌లో అందించిన ప్రధాన ఉపశమన రూపాల్లో ఒకటి. అయితే అప్పటి నుంచి ఇప్పటి వరకు 80సీ పరిమితిలో ఎలాంటి సర్దుబాటు మిగతా..2లో

# ఎన్డీఏతో జగన్ - మోదీ మార్క్ రాజకీయం, చంద్రబాబు అలర్ట్..!!

ఈ ఎన్నికలో బీజేపీ నాయకత్వం నలుగురు సభ్యుల వైసీపీ మద్దతు కోరింది

కేంద్రంలో అధికార -విపక్ష కూటముల మధ్య నెంబర్ గేమ్ కొనసాగుతోంది

అమరావతి: ఏపీ రాజకీయాల్లో ఆసక్తి కర సమీకరణం. తాజాగా జరిగిన ఎన్నికల్లో జగన్ పైన విజయం సాధించిన మిగతా..2లో



## 'వారందరికీ త్వరలోనే మళ్లీ టెట్ పరీక్ష.. ఆ తర్వాతే మెగా డీఎస్సీ' మంత్రి లోకేశ్




అమరావతి, : ఆంధ్రప్రదేశ్ టీచర్ ఎలిజిబిలిటీ టెస్ట్ (ఏపీ టెట్) - 2024 ఫలితాలు మంగళవారం విడుదలైన సంగతి తెలిసిందే. ఫిబ్రవరి 27 నుంచి మార్చి 6 వరకు నిర్వహించిన టెట్ పరీక్షకు మొత్తం 2,35,907 మంది హాజరుకాగా.. వారిలో 1,37,903 మంది అంటే 58.04 శాతం మిగతా..2లో

## దుబాయిలో తెలుగు వ్యక్తిని వరించిన అదృష్టం.. ఏకంగా రూ. 2.25 కోట్ల జాక్‌పాట్!



ఉపాధి కోసం 2017లో యూఏఈ వెళ్లిన ఏపీకి చెందిన బోరుగడ్డ నాగేంద్రం

బ్యాంకుల్లో సేవింగ్స్ స్కీమ్ చందాదారులకు నిర్వహించిన లక్కీ డ్రాలో విజేతగా నిలిచిన వైనం

దుబాయిలో ఎలక్ట్రీషియన్‌గా పనిచేస్తూ జీవనం సాగిస్తున్న నాగేంద్రం

## కళ్యాణలక్ష్మి చెక్కుల పంపిణీలో ఆలస్యమెందుకు..? రేవంత్ సర్కార్‌పై హైకోర్టు ఆగ్రహం



హైదరాబాద్ : కళ్యాణలక్ష్మి చెక్కుల పంపిణీలో ఆలస్యం ఎందుకు చేస్తున్నారని రేవంత్ రెడ్డి సర్కార్‌పై హైకోర్టు తీవ్ర ఆగ్రహం చేసింది. హుజూరాబాద్ నియోజకవర్గంలో బీఆర్ఎస్ ఎమ్మెల్యే పాడి కౌశిక్ రెడ్డిని కళ్యాణలక్ష్మి, షాదీ ముబారక్ చెక్కులను మంత్రి పొన్నం ప్రభాకర్ పంచనివ్వడం లేదు. మంత్రి పొన్నం ప్రభాకర్ ఆదేశాలతో అధికారులు చెక్కులు పంపిణీ చేయకుండా ఆపుతున్నారని హైకోర్టులో ఎమ్మెల్యే పాడి కౌశిక్ రెడ్డి పిటిషన్ దాఖలు చేశారు. ఈ నెల 27 వరకు మిగతా..2లో

## అవసరం లేకుంటే బయటకు రావొద్దు.. కెన్యాలోని భారత పౌరులకు కేంద్రం అడ్వైజరీ




పన్నుల పెంపును వ్యతిరేకిస్తూ కెన్యాలో హింసాత్మక ఆందోళనలు

మంగళవారం ఉద్రిక్తంగా మారిన పార్లమెంట్ ముట్టడి

పోలీసుల కాల్పుల్లో ఐదుగురి మృతి.. పలువురికి గాయాలు

ఆందోళన పరిస్థితులు నెలకొనడంతో భారత పౌరులకు కేంద్రం అడ్వైజరీ

ఢిల్లీ :దేశంలో పన్నుల పెంపు నిర్ణయానికి వ్యతిరేకంగా కెన్యాలో తీవ్ర ఆందోళనలు జరుగుతున్నాయి. నిరసనలు హింసాత్మకంగా మారాయి. ఆందోళనకర వాతావరణం నెలకొంది. దీంతో కెన్యాలోని భారత పౌరులకు కేంద్ర ప్రభుత్వం కీలక సూచన చేసింది. అత్యంత జాగ్రత్తగా ఉండాలని, అవసరం లేకుంటే బయటకు రావొద్దని సూచించింది. ఈ మేరకు మంగళవారం అడ్వైజరీని జారీ చేసింది. "ప్రస్తుత ఉద్రిక్త పరిస్థితుల దృష్ట్యా కెన్యాలోని భారతీయులందరూ చాలా జాగ్రత్తగా ఉండాలి. మిగతా..2లో

## కేసీఆర్‌కు పవర్ కమిషన్ మరోసారి నోటీసులు



ఈ నెల 27న వివరణ ఇవ్వాలని నోటీసుల్లో పేర్కొన్న కమిషన్

కేసీఆర్, జగదీశ్ రెడ్డి, మరికొందరికి నోటీసులు

ఇదివరకు ఒకసారి నోటీసులు జారీ చేసిన పవర్ కమిషన్

హైదరాబాద్: విద్యుత్ కొనుగోలు ఒప్పందాలకు సంబంధించి మాజీ ముఖ్యమంత్రి, బీఆర్ఎస్ అధినేత కేసీఆర్‌కు పవర్ కమిషన్ మరోసారి మిగతా..2లో

# అమరావతి కోసం అతివలు కదిలిన వేళ..!

చిత్తూరు జిల్లాలోని డ్వాక్రా పొదుపు సంఘాల మహిళలు భారీ విరాళం చంద్రబాబు అందించారు

మొత్తం రూ.4.5 కోట్ల విరాళం అందజేశారు

మెప్మా, మున్సిపాలిటీ ప్రాజెక్ట్స్ తరపున మరో రూ.కోటి విరాళం




అమ రావతి: "ఏపీ రాజధాని అమరా వతి ప్రాధాన్యం ప్రజలు గుర్తించారు. గత పాలకులు దీనిని భ్రష్టు పట్టించే ప్రయత్నం చేసినా.. ప్రజలే కాపాడుకున్నారు" అని ముఖ్యమంత్రి చంద్రబాబు వ్యాఖ్యానించారు. తాజాగా అమరావతి రాజధాని నిర్మాణం కోసం.. చిత్తూరు జిల్లాలోని డ్వాక్రా మిగతా..2లో

గౌతమ్ న్యూస్ తెలుగు దిన పత్రిక
గురువారం - 2 7- జూన్ - 2024

### దుబాయిలో తెలుగు వ్యక్తిని వరించిన అదృష్టం..

# ఏకంగా రూ. 2.25 కోట్ల జాక్‌పాట్!

ఢిల్లీ : ఉపాధి కోసం యూఏఈలోని దుబాయి వెళ్లిన ఏపీకి చెందిన ఓ తెలుగు వ్యక్తిని అదృష్టం వరించింది. నెలనెలా తాను చేసిన పొదుపుతో ఏకంగా రూ. 2.25 కోట్లు గెలుచుకున్నాడు. బ్యాంకుల్లో సేవింగ్స్ స్కీమ్ చందాదారులకు ఆఫర్ కింద లక్కీ డ్రా నిర్వహించగా అందులో మనోడు విజేతగా నిలిచాడు. దీంతో 46 ఏళ్ల ఎలక్ట్రీషియన్ బోరుగడ్డ నాగేంద్రం దుబాయిలో 1 మిలియన్ (సుమారు రూ. 2.25 కోట్లు) క్యాష్ ప్రైజ్‌ను సొంతం చేసుకున్నట్లు 'ఖలీజ్ టైమ్స్' వెల్లడించింది. ఏపీకి చెందిన బోరుగడ్డ నాగేంద్రం అనే వ్యక్తి ఉపాధి కోసం 2017లో యూఏఈ వెళ్లాడు. దుబాయిలో ఎలక్ట్రీషియన్‌గా పనిచేస్తూ జీవనం సాగిస్తున్నాడు. అలా కరెంటు పని చేస్తున్న ఆయన 2019 నుంచి తాను సంపాదించిన జీతం నుంచి నెల నెలా కొంత డబ్బు (దాదాపు 100 యూఏఈ దిర్హామ్స్) ను నేషనల్ బాండ్స్‌లో పొదుపు చేస్తూ వచ్చాడు. అయితే, ఈ సేవింగ్ స్కీమ్ కట్టేవారికి బ్యాంకు సదరు నిర్వాహకులు రివార్డు ప్రోగ్రామ్ కింద లక్కీ డ్రా తీశారు. ఈ డ్రాలో నాగేంద్రం విజేతగా నిలవడంతో భారీ మొత్తాన్ని గెలుచుకున్నాడు. నగదు బహుమతిగా రూ. 2.25 కోట్లు అతని సొంతమయ్యాయి. తాను కుటుంబానికి మెరుగైన జీవితాన్ని, పిల్లలకు మంచి విద్యను అందించడానికి యూఏఈకి వచ్చానని నాగేంద్రం 'ఖలీజ్ టైమ్స్'తో తెలిపాడు. ఇతనికి 18 ఏళ్ల కుమార్తె, 16 ఏళ్ల కొడుకు ఉన్నారు. ఇంత భారీ మొత్తం గెలవడం పట్ల ఆయన హర్షం వ్యక్తం చేశాడు. ఆ డబ్బు తన పిల్లల ఉన్నత చదువుల కోసం తనకు అక్కరకు వస్తుందని.. వారి భవిష్యత్తు బంగారంగా ఉంటుందని నాగేంద్రం ఆనందం వ్యక్తం చేశాడు. ఇదే కోవలో ఈ ఏడాది మేలో నిర్వహించిన 'దుబాయ్ డ్యూటీ-ఫ్రీ మిలీనియం' డ్రాలో పంజాబ్‌కు చెందిన ఒక మహిళ 1 మిలియన్ డాలర్లు బహుమతిని గెలుచుకున్న విషయం తెలిసిందే.

### కల్యాణలక్ష్మి చెక్కుల పంపిణీలో ఆలస్యమెందుకు..?

# రేవంత్ సర్కార్‌పై హైకోర్టు ఆగ్రహం

మొదటి పేజి తరువాయి

హుజూరాబాద్ నియోజకవర్గంలో బీఆర్ఎస్ ఎమ్మెల్యే పాడి కౌశిక్ రెడ్డిని కల్యాణలక్ష్మి, షాదీ ముబారక్ చెక్కులను మంత్రి పొన్నం ప్రభాకర్ పంచనివ్వడం లేదు. మంత్రి పొన్నం ప్రభాకర్ ఆదేశాలతో అధికారులు చెక్కులు పంపిణీ చేయకుండా ఆపుతున్నారని హైకోర్టులో ఎమ్మెల్యే పాడి కౌశిక్ రెడ్డి పిటిషన్ దాఖలు చేశారు. ఈ నెల 27 వరకు చెక్కులు పంపిణీ చేయకుంటే బౌన్స్ అయ్యే ప్రమాదం ఉందని, త్వరగా పంచడానికి అనుమతులు ఇప్పించాలని కౌశిక్ రెడ్డి కోర్టును అభ్యర్థించారు. దీనిపై చెక్కులను పంపిణీ చేయకుండా ఎందుకు అడ్డుకుంటున్నారని అధికారులను కోర్టు ప్రశ్నించింది. చెక్కుల పంపిణీలో ఎందుకు ఆలస్యమైందో చెప్పాలని అధికారులకు కోర్టు ఆదేశాలు జారీ చేసింది. గత బీఆర్ఎస్ ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన కల్యాణలక్ష్మి, షాదీ ముబారక్ చెక్కుల పంపిణీలో కాంగ్రెస్ ప్రభుత్వం నిర్లక్ష్యం వహిస్తున్న సంగతి తెలిసిందే. కొన్ని నియోజకవర్గాల్లో ప్రోటోకాల్ నిబంధనలు ఉల్లంఘించి, స్థానిక ఎమ్మెల్యేలకు, ఎంపీటీసీలు, జడ్పీటీసీలకు ప్రాధాన్యత ఇవ్వకుండా, ఎలాంటి పదవుల్లో లేని కాంగ్రెస్ నాయకులు చెక్కులు పంపిణీ చేస్తున్నారు. నిన్న కొడంగల్ నియోజకవర్గంలోని దౌల్తాబాద్‌లో సీఎం రేవంత్ సోదరుడు తిరుపతి రెడ్డి కల్యాణలక్ష్మి చెక్కులను పంపిణీ చేసిన సంగతి తెలిసిందే.

# అవసరం లేకుంటే బయటకు రావొద్దు.. కెన్యాలోని భారత పౌరులకు కేంద్రం అడ్వైజరీ

మొదటి పేజి తరువాయి

ఆందోళనకర వాతావరణం నెలకొంది. దీంతో కెన్యాలోని భారత పౌరులకు కేంద్ర ప్రభుత్వం కీలక సూచన చేసింది. అత్యంత జాగ్రత్తగా ఉండాలని, అవసరం లేకుంటే బయటకు రావొద్దని సూచించింది. ఈ మేరకు మంగళవారం అడ్వైజరీని జారీ చేసింది. "ప్రస్తుత ఉద్రిక్త పరిస్థితుల దృష్ట్యా కెన్యాలోని భారతీయులందరూ చాలా జాగ్రత్తగా ఉండాలి. అవసరం లేకుంటే బయటకు రావొద్దు. పరిస్థితులు చక్కబడే వరకు నిరసనలు, హింసాత్మక ఘటనలు జరుగుతున్న ప్రాంతాలకు వెళ్లకండి" అని కెన్యాలోని భారత కాన్సులేట్ 'ఎక్స్' వేదికగా అడ్వైజరీ ఇచ్చింది. ఉద్రిక్త పరిస్థితుల దృష్ట్యా కెన్యాలోని భారతీయులందరూ చాలా అప్రమత్తంగా ఉండాలని పేర్కొంది. ఇక కెన్యాలో నివసిస్తున్న భారత పౌరులు స్థానిక వార్తలను ఎప్పటికప్పుడు తెలుసుకుంటూ ఉండాలని సూచించింది. ఇక అప్‌డేట్స్ కోసం భారత కాన్సులేట్ మిషన్ వెబ్‌సైట్, సోషల్ మీడియా హ్యాండిల్స్‌ను ఫాలో కావాలని పేర్కొంది. కాగా పన్నుల పెంపు నిర్ణయానికి వ్యతిరేకంగా కెన్యాలో తీవ్ర నిరసనలు జరుగుతున్నాయి. మంగళవారం కెన్యా పార్లమెంట్‌ను ముట్టడించేందుకు నిరసనకారులు ప్రయత్నించారు. అయితే పరిస్థితులు ఆందోళనకరంగా మారడంతో నిరసనకారులపై పోలీసులు కాల్పులు జరిపారు. ఈ ఘటనలో ఐదుగురు ఆందోళనకారులు చనిపోయారు. డజన్ల సంఖ్యలో గాయాలపాలయ్యారు. పార్లమెంటు భవనంలోని కొన్ని విభాగాలు ధ్వంసమయ్యాయి. కాగా తీవ్ర ఆందోళన నేపథ్యంలో పార్లమెంట్‌లో పన్నుల పెంపు బిల్లుకు ఆమోదం లభించింది. దీంతో కెన్యాలో ఆందోళనలకు మరింత అవకాశం ఉంది.

# కేసీఆర్‌కు పవర్ కమిషన్ మరోసారి నోటీసులు

మొదటి పేజి తరువాయి

మాజీ ముఖ్యమంత్రి, బీఆర్ఎస్ అధినేత కేసీఆర్‌కు పవర్ కమిషన్ మరోసారి నోటీసులు జారీ చేసింది. ఈ నెల 27వ తేదీ లోపు వివరణ ఇవ్వాలని ఆ నోటీసుల్లో పేర్కొంది. కేసీఆర్‌తో పాటు మాజీ మంత్రి జగదీశ్ రెడ్డి, మరికొందరికి నోటీసులు ఇచ్చింది. ఈ కమిషన్ చైర్మన్ నర్సింహారెడ్డి ఈ నెల 19న కేసీఆర్‌కు నోటీసులు ఇచ్చింది. కమిషన్ ఎదుట హాజరు కావాలని అందులో పేర్కొంది. అయితే కేసీఆర్ 22 పేజీల సుదీర్ఘ లేఖను పవర్ కమిషన్‌కు లేఖ రాశారు. నర్సింహారెడ్డి కమిషన్‌పై కేసీఆర్ ఇప్పటికే హైకోర్టును ఆశ్రయించారు. ఈ కమిషన్‌ను రద్దు చేయాలని కోర్టును కోరారు. ఈ కమిషన్‌ను విచారణ కోసమే ఏర్పాటు చేశారు తప్ప... దానికి ఎలాంటి అధికారాలు లేవని కేసీఆర్ కోర్టుకు చెప్పారు. ఛత్తీస్‌గఢ్ విద్యుత్ కొనుగోలు ఒప్పందం ప్రకారం... ఈఆర్సీ ప్రతిపాదనలకు అనుగుణంగా జరిగాయన్నారు. విద్యుత్ విషయంలో ఏవైనా ఇబ్బందులు ఉంటే చట్టపరిధిలో పరిష్కరించాలన్నారు. కేసీఆర్ పిటిషన్‌పై హైకోర్టులో విచారణ సాగుతోన్న తరుణంలో కమిషన్ మరోసారి నోటీసులు ఇచ్చింది.

# ఎవరికి ఏ బాధ్యత అప్పగించాలనేది పార్టీ హైకమాండ్ నిర్ణయిస్తుంది

మొదటి పేజి తరువాయి

ఎవరికి ఏ బాధ్యత అప్పగించాలనేది పార్టీ హైకమాండ్ నిర్ణయిస్తుందని బీజేపీ ఏపీ ప్రెసిడెంట్, ఎంపీ పురందేశ్వరి స్పష్టం చేశారు. పార్టీ అప్పజెప్పిన బాధ్యతలను చిత్తశుద్ధితో చేసుకుంటూ పోవడమే తనకు తెలుసని చెప్పారు. ఈమేరకు ఢిల్లీలో తనను పలకరించిన మీడియాతో పురందేశ్వరి మాట్లాడారు. కేంద్రంలో ఏర్పడిన ఎన్డీఏ కూటమి సర్కారులో టీడీపీ, బీజేడీ పార్టీలు కీలకంగా మారిన విషయం తెలిసిందే. ఈ క్రమంలోనే లోక్ సభ స్పీకర్ పోస్టు కోసం ఆ రెండు పార్టీలు ప్రయత్నించాయని ప్రచారం జరిగింది. దీంతోపాటు ఓ దశలో స్పీకర్ పోస్టుకు మాజీ స్పీకర్ ఓం బిర్లా పేరుతో పాటు పురందేశ్వరి పేరును కూడా బీజేపీ పెద్దలు పరిశీలించినట్లు సమాచారం. ఈ క్రమంలోనే బుధవారం స్పీకర్ గా ఓం బిర్లా ఎన్నికయ్యారు. దీనిపై ఎలా స్పందిస్తారని అడిగిన మీడియా ప్రతినిధులకు జవాబిస్తూ.. బీజేపీ ఆంధ్రప్రదేశ్ చీఫ్ గా తాను సంతృప్తితో ఉన్నట్లు పురందేశ్వరి చెప్పారు. ఎవరు ఏమిటి.. ఎవరికి ఏ బాధ్యత అప్పగించాలనేది పార్టీ చూసుకుంటుందని వివరించారు. పార్టీ ఏ బాధ్యత అప్పగించినా, ఏ నిర్ణయం తీసుకున్నా అంగీకారం తెలపాల్సిన బాధ్యత పార్టీ నేతలుగా తమపై ఉందన్నారు. పార్టీలో సీనియర్ నేతలు అన్నీ ఆలోచించే నిర్ణయం తీసుకుంటారని పురందేశ్వరి చెప్పుకొచ్చారు.

# 'వారందరికీ త్వరలోనే మళ్లీ టెట్ పరీక్ష.. ఆ తర్వాతే మెగా డీఎస్సీ' మంత్రి లోకేశ్

మొదటి పేజి తరువాయి




ఫిబ్రవరి 27 నుంచి మార్చి 6 వరకు నిర్వహించిన టెట్ పరీక్షకు మొత్తం 2,35,907 మంది హాజరుకాగా.. వారిలో 1,37,903 మంది అంటే 58.04 శాతం మంది అర్హత సా ధించారు. ఈ ఫలితాలను విద్యాశాఖ మంత్రి నారా లోకేశ్ విడుదల చేశారు. సెకండరీ గ్రేడ్ టీచర్ల కోసం నిర్వహించిన పేపర్-1 పరీక్షను 1,13,296 మంది రాయగా, 75,142 (66.32 శాతం) మంది అర్హత సాధించారు. స్కూల్ అసిస్టెంట్ పేపర్ 2కు 1,19,500 మంది హాజరుకాగా, 60,846 (50.92 శాతం) మంది అర్హత సాధించారు. ఏపీ టెట్ ఫలితాల్లో క్వాలిఫై అయిన వారందరికీ రాష్ట్ర మానవ వనరుల అభివృద్ధి శాఖ మంత్రి నారా లోకేశ్ శుభాకాంక్షలు తెలిపారు. ఈ ఫలితాల కోసం ఎంతో ఆతృతగా ఎదురు చూశారని తెలిపారు. టెట్‌లో అర్హత సాధించిన అభ్యర్థులందరూ త్వరలో వెలువడనున్న మెగా డీఎస్సీకి సన్నద్ధం కావాలని లోకేశ్ పిలుపు నిచ్చారు. టెట్‌లో అర్హత సాధించని వారు నిరవాశకు గురికావద్దని విజ్ఞప్తి చేశారు. వారితోపాటు కొత్తగా బీఈడీ, డీఈడీ పూర్తి చేసిన వారికి అవకాశం కల్పిస్తూ త్వరలోనే మరోసారి టెట్ నిర్వహిస్తామని ఆయన తెలిపారు. తొలుత టెట్ పరీక్ష నిర్వహించి, అనంతరం మెగా డీఎస్సీ నిర్వహిస్తామని మంత్రి లోకేశ్ ఎక్స్ వేదికగా వెల్లడించారు. కాగా ఉపాధ్యాయ పోస్టుల భర్తీకి నిర్వహించే డీఎస్సీకి టెట్ అర్హతతోపాటు 20శాతం వెయిటేజీ ఉంటుందన్న సంగతి తెలిసిందే. అందుకే నిరుద్యోగులు టెట్ వెయిటేజీ పెంచుకోవడానికి టెట్ పరీక్ష నిర్వహించిన ప్రతీసారి పోటీపడుతుంటారు. ఈ సారి రాష్ట్రవ్యాప్తంగా 2.35లక్షల మందికి పైగా అభ్యర్థులు టెట్ పరీక్షలు రాయగా.. వారిలో 58.04 శాతం మంది హాజరయ్యారు.

# భారతదేశంలోకి ఎంట్రీ ఇచ్చిన ప్రాణాంతక జికా వైరస్.. ఇప్పటికే రెండు కేసులు నమోదు

మొదటి పేజి తరువాయి

46 ఏళ్ల వ్యక్తి మరియు అతని టీనేజ్ కుమార్తెలో తేలికపాటి జ్వరంతో సహా వైరస్ లక్షణాలను కనుగొన్నారు. పూణే మున్సిపల్ కార్పొరేషన్ అధికారులు కూడా ఆ వ్యక్తి శరీరంపై తీవ్రమైన దద్దుర్లు ఉన్నాయని మరియు ప్రస్తుతం నగరంలోని ఆసుపత్రిలో చికిత్స పొందుతున్నట్లు ధృవీకరించారు. అతని రక్త నమూనాను గత వారం నేషనల్ ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ వైరాలజీకి పంపగా, అతనికి జికా వైరస్ సోకినట్లు నిర్ధారించబడింది. ఒకట్రెండు కేసులు నమోదవగానే సంచలనం సృష్టించే ప్రమాదకరమైన జికా వైరస్ ఏమిటో తెలుసుకోవాలి.

జికా ఇన్ఫెక్షన్ ఎందుకు అంత ప్రమాదకరం?

జికా జ్వరం అనేది ఈడెస్ ఈజిప్టి మరియు ఈడెస్ ఆల్బోపిక్టస్ దోమల నుండి వచ్చే వ్యాధి. ఈ దోమలు ప్రపంచంలోని అనేక ప్రాంతాల్లో కనిపిస్తాయి. అమెరికా, కరేబియన్ మరియు ఆఫ్రికా మరియు ఆసియాలోని కొన్ని ప్రాంతాలలో వారి సంభవం ఎక్కువగా ఉంటుంది. ఇది ఒక రకమైన ఫ్లేవివైరస్ %-% సాధారణంగా దోమల ద్వారా వ్యాపించే జికా వైరస్. డెంగ్యూ మరియు వెస్ట్ నైలు జ్వరానికి కారణమయ్యే వైరస్‌లు కూడా ఫ్లేవివైరస్‌ల రకాలు. దోమలే కాకుండా, మీరు గర్భవతిగా ఉంటే మరియు ఇన్ఫెక్షన్ కలిగి ఉంటే, అది మావి ద్వారా పిండానికి చేరుతుంది. దీని బారిన పడిన పిల్లలు మైక్రోసెఫాలీ వంటి పుట్టుకతో వచ్చే పరిస్థితులతో పుడతారు. జికా వైరస్ సంక్రమణ తర్వాత వారాల నుండి నెలల వరకు శరీరంలో ఉంటుంది. లైంగిక సంపర్కం ద్వారా కూడా ఇది వ్యక్తి నుండి వ్యక్తికి వ్యాపిస్తుంది. రక్తమార్పిడి ద్వారా కూడా జికా వ్యాప్తి చెందుతుంది. జికా లక్షణాలలో తేలికపాటి జ్వరం, తలనొప్పి, కీళ్ల నొప్పులు, కళ్ళు తెల్లగా మారడం మరియు చర్మంపై ఎర్రటి దద్దుర్లు ఉంటాయి.

జికా వైరస్‌ను నివారించే మార్గాలు

జికా సంక్రమించే లేదా వ్యాప్తి చెందే ప్రమాదాన్ని తగ్గించడానికి దోమల నుండి మిమ్మల్ని మీరు రక్షించుకోండి. మీ చర్మం బహిర్గతం కాకుండా చూసుకోండి. దోమల నుండి మిమ్మల్ని మీరు రక్షించుకోవడానికి వికర్షకాలను ఉపయోగించండి. స్క్రీన్‌లు ఉన్న




కిటికీలు ఉన్న గదిలో లేదా దోమతెర కింద నిద్రించండి. మీరు రికెట్స్‌తో బాధపడుతున్న వ్యక్తితో సంబంధం కలిగి ఉంటే లైంగిక సంపర్కాన్ని నివారించండి. మీరు జికా-రిస్క్ ఉన్న ప్రాంతానికి ప్రయాణించినట్లయితే, మీకు లక్షణాలు లేకపోయినా, తిరిగి వచ్చిన తర్వాత మూడు నెలల పాటు నోటి, అంగ మరియు యోని సెక్స్‌ను నివారించండి. మీరు గర్భవతి అయితే జికా ఉన్న ప్రాంతాలకు వెళ్లడం మానుకోండి. మీ ఆరోగ్యాన్ని జాగ్రత్తగా చూసుకోండి.

# ఎన్డీఏతో జగన్ -మోదీ మార్క్ రాజకీయం, చంద్రబాబు అలర్ట్..!!

మొదటి పేజి తరువాయి

ఎన్నికల్లో జగన్ పైన విజయం సాధించిన ఎన్డీఏ కూటమికి ఇప్పుడు వైసీపీ మద్దతుగా నిలుస్తోంది. ఎన్డీఏ కూటమిలో చంద్రబాబు, పవన్ భాగస్వాములుగా ఉన్నారు. కానీ, స్పీకర్ ఎన్నికల్లో తమకు పూర్తి మెజార్టీ ఉన్నా..బీజేపీ నాయకత్వం వైసీపీ మద్దతు కోరింది. వెంటనే జగన్ అంగీకారం తెలిపారు. దీంతో..మోదీ వ్యూహం ఏంటనేది అంతు చిక్కటం లేదు. ఏపీలో కొత్త రాజకీయం మొదలైంది.

వైసీపీ మద్దతు : ఏపీ ఎన్నికల్లో ఓడిపోయిన వైసీపీకి లోక్ సభ లో నలుగురు సభ్యులు ఉన్నారు. ప్రస్తుతం లోక్ సభ స్పీకర్ కు ఎన్నిక అనివార్యంగా మారింది. సభలో ఎన్డీఏకు 293 మంది సభ్యుల బలం ఉంది. కానీ, ఈ ఎన్నికలో బీజేపీ నాయకత్వం నలుగురు సభ్యుల వైసీపీ మద్దతు కోరింది. 2019-24 వరకు ఎన్డీఏలో భాగస్వామి కాకపోయినా..వైసీపీ నుంచి అవసరమైన సమయాల్లో మద్దతు లభించింది. ఇప్పుడు ఎన్డీఏలో టీడీపీ, జనసేన ఉండటంతో లోక్ సభలో స్పీకర్ ఎన్నిక సమయంలో వైసీపీ మద్దతు ఎవరికి



దక్కుతుందనే చర్చ సాగింది. ఈ సమయంలోనే బీజేపీ నుంచి మద్దతు ఇవ్వాలని ప్రతిపాదన వచ్చింది.

బీజేపీ కోరటం వెనుక : లోక్ సభలో వైసీపీ పార్టీ నేత మిథున్ రెడ్డితో బీజేపీ నేతలు చర్చలు చేసారు. పార్టీ అధినేత జగన్ తో మిథున్ చర్చించారు. తమ మద్దతు ఎన్డీఏకు ఉంటుందని వైసీపీ ప్రకటించింది. తమకు సంఖ్య బలం ఉన్నా..తమ బలం నిరూపించుకొనేందుకు బీజేపీ ఈ ఎన్నికల్లో వైసీపీ మద్దతు కోరినట్లు కనిపిస్తోంది. అయితే, తాము జగన్ తో రాజకీయంగా పోరాటం చేస్తూ ఎన్డీఏలో భాగస్వాములుగా ఉండగా.. వైసీపీ మద్దతు బీజేపీ కోరటం పైన టీడీపీ, జనసేనలో భిన్నాభిప్రాయాలు వ్యక్తం అవుతున్నాయి. అయినా..బీజేపీ నిర్ణయాన్ని ప్రశ్నించే పరిస్థితి లేదు.

ఏపీలో కొత్త సమీకరణాలు : ముఖ్యమంత్రిగా చంద్రబాబు..మంత్రుల ప్రమాణ స్వీకారానికి ప్రధాని మోదీ హాజరయ్యారు. ఆ సమయంలో అదే వేదిక పైన మెగా బ్రదర్స్ చిరంజీవి - పవన్ చేతులను పైకి పట్టుకొని ప్రధాని మోదీ ప్రజలకు అభివాదం చేసారు. ఆ సమయంలో ఏపీలో ప్రధాని మోదీ వ్యూహం ఏంటనే చర్చ మొదలైంది. ఇప్పుడు వైసీపీ మద్దతు కోరటం పైన ఇదే రకమైన చర్చ మొదలైంది. కేంద్రంలో అధికార -విపక్ష కూటముల మధ్య నెంబర్ గేమ్ కొనసాగుతోంది. ఈ సమయంలో స్పీకర్ తో పాటుగా డిప్యూటీ స్పీకర్ ను గెలుచుకోవాలనేది ప్రధాని వ్యూహం. అందులో భాగంగానే కలిసొచ్చే వారి మద్దతు తీసుకుంటున్నారు. దీంతో..ఏపీలో వైసీపీ తో బీజేపీ వైఖరి ఎలా ఉంటుందనే చర్చ మొదలైంది.

# రేవంత్ గేర్ మార్చాల్సిన టైం వచ్చింది.. లేకుంటే భారీ డ్యామేజ్

మొదటి పేజి తరువాయి

లేదంటే ఫామ్ హౌస్ కు మాత్రమే పరిమితమయ్యే గులాబీ బాస్ కేసీఆర్ ను పదేళ్ల పాటు చూసిన తర్వాత తెలంగాణ ప్రజలకు బోర్ కొట్టకుండా ఎందుకు ఉంటుంది? కష్టం వచ్చినా.. నష్టం కలిగినా.. పట్టని పాలకుడి పట్ల ప్రజలకు.. అందునా చైతన్యం నిండుగా ఉండే తెలంగాణ ప్రజలు తిరస్కరించటంలో పెద్ద ఆశ్చర్యం ఏమీ లేదు. కేసీఆర్ తప్పుల్ని బాగా స్టడీ చేసి.. ఆయనపై యుద్ధం చేసిన రేవంత్ రెడ్డి లాంటి వారికి ఏం చేయాలన్న దాని కంటే ఏం చేయకూడదన్న విషయంపై క్లారిటీ ఉంటుంది. ముఖ్యమంత్రి హోదాలో రేవంత్ మొదటి రెండు నెలలు మెరుపులే తప్పించి మరకలు కనిపించవు. పాలనలో కాస్తంత కుదురుకుంటున్నారన్న వేళలోనే సార్వత్రిక ఎన్నికల నోటిఫికేషన్ వచ్చేయటం.. ఫోకస్ మొత్తం ఎన్నికల మీదనే ఉంచాల్సి వచ్చింది. ఎన్నికల తర్వాత బండి గాడిన పడలేదు. అదే సమయంలో ఏపీలో కొత్త ప్రభుత్వం కొలువు తీరటం.. ఎన్నికల ఫలితాలు సంచలనంగా మారటం తెలిసిందే. దీంతో.. ఇప్పుడు తెలుగు ప్రజల చూపు మొత్తం ఆంధ్రప్రదేశ్ మీదనే. గడిచిన ఐదేళ్లలో ఏపీలో ఎలాంటి పరిస్థితులు ఉన్నాయి? ఇప్పుడు చంద్రబాబు ముఖ్యమంత్రి అయ్యాక పరిస్థితుల్లో ఎలాంటి మార్పులు రానున్నాయి? అమరావతి సంగతేంటి? జగన్ అండ్ కో ఎలాంటి పరిణామాల్ని ఫేస్ చేయనున్నారు? లాంటి ఎన్నో ఆసక్తికర అంశాలు చర్చకు వస్తున్న పరిస్థితి. దీనికి తోడు పాలనలో మాంచి అనుభవం ఉన్న చంద్రబాబు సీఎంగా ఉన్నప్పుడు పాలనారథం ఎంత వేగంగా పరుగులు తీస్తుందన్న విషయం.. ఆయన ముఖ్యమంత్రిగా ప్రమాణస్వీకారం చేయటానికి ముందే పరిస్థితుల్ని సెట్ చేసిన వైనం పలువురిని ఆకట్టుకున్న పరిస్థితి. అదే సమయంలో చంద్రబాబు స్పీడ్ ను.. రేవంత్ పాలన వేగంతో పోల్చి చూసే పరిస్థితి. నిజానికి చంద్రబాబుకు.. రేవంత్ కు పోలిక లేదన్నది నిజమే అయినప్పటికీ.. ఈ గురు శిష్యుల మధ్య పని తీరు పోలిక సామాన్య ప్రజలు చేస్తుంటారు. ఇలాంటప్పుడు రేవంత్ మీద ఒత్తిడి మరింత పెరుగుతోంది. ఎన్నో పరిమితుల మధ్య పని చేయాల్సిన రేవంత్ కు అడుగు తీసి అడుగు వేయటం.. అధికారుల ఎంపిక మొదలు టీంను సెట్ చేసుకునే విషయం వరకు ఆయనకున్న ఇబ్బందులు అన్ని ఇన్ని కావు. వీటిని ఒక కొలిక్కి తెచ్చి.. పాలనలో స్పీడ్ చూపించాల్సిన అవసరం ఉంది. ఇదంతా చెప్పినంత తేలిక కాదు. అందుకే.. పాలనకు సంబంధించి రేవంత్ ఇప్పుడు గేర్ మార్చాల్సిన అవసరం ఉంది. ఇప్పటికే అమరావతి.. దాని చుట్టుపక్కల రియల్ ఎస్టేట్ జోరు పెరగమే కాదు.. అక్కడ ధరలు భారీగా పెరిగిపోతున్న పరిస్థితి. ఇలాంటి వేళ.. హైదరాబాద్ రియల్ ఎస్టేట్ జోరుకు ప్రత్యేక జాగ్రత్తలు తీసుకోవాల్సిన అవసరం ఉంది. ఇప్పటికే ఆశించినంత మేర రియల్ రంగం లేదన్న మాట వినిపిస్తున్న వేళ.. సీఎం రేవంత్ ఆ అంశంపై మరింత ఫోకస్ పెంచాల్సిన అవసరం ఉంది. ఇప్పటికే చంద్రబాబు జోరుకు తేలిపోతున్న వ్యాఖ్యలు రేవంత్ పైన వినిపిస్తున్నాయి. ఇలాంటి వేళ.. పాలనాపరమైన అంశాలపై మరింత ఫోకస్ పెట్టాల్సిన అవసరం తెలంగాణ సీఎంకు ఉంది.

# కేసీఆర్ కేసులు ఎత్తివేయాలని కోరడం బాధ్యతారాహిత్యం....

### బొగ్గు గనులను సింగరేణికి కేటాయించాలని కేంద్రానికి కోదండరాం విజ్ఞప్తి

### మేడిగడ్డ డిజైన్ ఒకటైతే... నిర్మాణం మరోరకంగా చేశారని ఆరోపణ

### విచారణ కమిటీని రద్దు చేయించి వాస్తవాలు బయటకు రాకుండా చేస్తున్నారని విమర్శ



హైదరాబాద్: పదేళ్లు అధికారంలో ఉన్న కేసీఆర్... ఇప్పుడు తనపై కేసులు ఎత్తివేయాలని కోరడం బాధ్య తారా హిత్యమని తెలంగాణ జన సమితి చైర్మన్ కోదండరాం అన్నారు. అప్పుడు బీఆర్ఎస్ పాలనలో తమపై నమోదైన కేసులు కూడా ఎత్తివేయాలని సీఎం రేవంత్ రెడ్డిని కోరుతున్నానని ఆయన వ్యాఖ్యానించారు. బొగ్గు గనులను వేలం వేస్తే ప్రైవేటీకరణకు దారి తీస్తుందన్నారు. బొగ్గు గనులను సింగరేణికి అప్పగించాలని ఆయన కేంద్రానికి విజ్ఞప్తి చేశారు. మేడిగడ్డ డిజైన్ ఒకటైతే... నిర్మాణం మరో రకంగా చేశారని... దీంతో ఆ ప్రాజెక్టు కుంగిపోయిందని విమర్శించారు. బుధవారం ఆయన మీడియాతో మాట్లాడుతూ... మేడిగడ్డ వద్ద ప్రాజెక్టు కట్టడం మంచిది కాదని చెప్పినప్పటికీ బీఆర్ఎస్ ప్రభుత్వం పట్టించుకోలేదన్నారు. కాళేశ్వరం ప్రాజెక్టు రీఇంజినీరింగ్‌కు ముందు డాక్టర్ బీఆర్ అంబేద్కర్ సుజల స్రవంతి పేరుతో ప్రారంభించారన్నారు. మేడిగడ్డ వద్ద ప్రాజెక్టు సరికాదని చెప్పినా బీఆర్ఎస్ ప్రభుత్వం ప్రాజెక్టు నిర్మాణానికి సిద్ధమైందన్నారు. ఆర్థికపరమైన అంశాల్లో ప్రభుత్వం నిర్లక్ష్యం వహించిందని ఇప్పటికే క్యాట్ చెప్పిందన్నారు. మేడిగడ్డ డిజైన్ ఒకటైతే నిర్మాణం మరో రకంగా చేయడంతో కుంగిపోయినట్లు చెప్పారు. నిర్మాణానికి సంబంధించిన మెటీరియల్ కూడా సక్రమంగా లేదన్నారు. నిర్వహణ లేమి కనిపించినట్లు డ్యాం సేఫ్టీ అధికారులు చెప్పారని తెలిపారు. తుమ్మిడిహట్టి నుంచి కాలువల ద్వారా నీరు తీసుకురాగలిగితే గతంలో ఖర్చు చేసిన నిధులకు సార్థకత దక్కుతుందన్నారు. తుమ్మిడిహట్టిని పరిశీలించాలని ప్రభుత్వం, కమిషన్‌ను కోరినట్లు కోదండరాం చెప్పారు. ఇంజినీర్ల సూచనలను గత ప్రభుత్వం బేఖాతరు చేసిందన్నారు. మేడిగడ్డ ప్రాజెక్టులో అవినీతికి పాల్పడిన వారిని గుర్తించి శిక్షించాలని డిమాండ్ చేశారు. విచారణ కమిషన్ వేయాలని బీఆర్ఎస్సే కోరిందని తెలిపారు. కమిషన్ వేస్తేనే వాస్తవాలు బయటకు వస్తాయని అసెంబ్లీ వేదికగా ఆ పార్టీయే కోరిందన్నారు. ప్రజల సొమ్మును ఏ ప్రభుత్వమైనా బాధ్యతగా ఖర్చు చేయాలన్నారు. విచారణ కమిటీలను రద్దు చేయించి వాస్తవాలు బయటకు రాకుండా చేయాలని చూస్తున్నారని విమర్శించారు. ఇలాంటి వైఖరిని తాను ఖండిస్తున్నానన్నారు.

# అమరావతి కోసం అతివలు కదిలిన వేళ..!

మొదటి పేజి తరువాయి

గత పాలకులు దీనిని భ్రష్టు పట్టించే ప్రయత్నం చేసినా.. ప్రజలే కాపాడుకున్నారు" అని ముఖ్యమంత్రి చంద్రబాబు వ్యాఖ్యానించారు. తాజాగా అమరావతి రాజధాని నిర్మాణం కోసం.. చిత్తూరు జిల్లాలోని డ్వాక్రా పొదుపు సంఘాల మహిళలు భారీ విరాళం చంద్రబాబు అందించారు. మొత్తం రూ.4.5 కోట్ల విరాళం అందజేశారు. కుప్పం బహిరంగ సభలో సంబంధిత చెక్కును మహిళలు ముఖ్యమంత్రి చంద్రబాబుకు అందించారు. ఈ సందర్భంగా డ్వాక్రా మహిళల ఉదారతను చంద్రబాబు అభినందించారు. అదే సభలో మెప్మా మున్సిపాలిటీ ప్రాజెక్టు తరపున మరో రూ.కోటి విరాళంగా ఇచ్చారు. ఆది నుంచి అతివలే! అమరావతి నిర్మాణం సాకారం కావడంలో అతివలదే కీలక పాత్ర ఉంది. చంద్రబాబు హయాంలో ఈ ప్రాజెక్టును చేపట్టినప్పుడు నిధుల కోసం అనేక మంది మహిళలు ఒంటి మీద ఉన్న బంగారాన్ని విరాళంగా ఇచ్చారు. మరికొందరు మహిళలు.. తమకు పసుపుకుంకాల కింద ఇచ్చిన ఆస్తిని కూడా అమ్మేసి ఆ సొమ్మును రాజధానికోసం ప్రత్యేకంగా తెరిచిన ఖాతాల్లో వేశారు. అమెరికా నుంచి




ఆస్ట్రేలియాల నుంచి కూడా వచ్చిన మహిళలు.. అప్పట్లో రాజధాని కోసం.. తమ ఒక నెల వేతనాన్ని అందించిన విషయం గుర్తుండే ఉంటుంది. కేవలం విరాళం ఇవ్వడమే కాదు.. రాజధాని అమరావతిని గుర్తించకుండా.. మూడు రాజధానులు అంటూ.. వైసీపీ సర్కారు చేసిన మూడు ముక్కలాటపైనా అతివలే అలుపెరుగని పోరాటం చేశారు. రైతు కూలీలు, మహిళా రైతులు కూడా.. అమరావతి సాధన కోసం ఉద్యమించారు. రోజుల పాటు పాదయాత్ర చేశారు. పోలీసులతో లాఠీ దెబ్బలు తిన్నారు. బెజవాడ దుర్గమ్మకు మొక్కుకున్నారు. తిరుమల శ్రీవారికి దణ్ణాలు పెట్టుకున్నారు. ఆ నాడు అమరావతి కదుతున్నామంటే.. కదిలిన మహిళలే .. అమరావతిని కూలుస్తున్నామని ప్రకటించగానే.. ఉగ్ర రూపం దాల్చి వైసీపీని ఇంటికి పంపించారు. ఇక, ఇప్పుడు ఆ మహిళలే ఒక్కొక్క చేయి వేసి.. రాజధాని నిర్మాణానికి ముందుకు రావడం గమనార్హం. మొత్తంగా చూస్తే.. అమరావతి నిర్మాణం.. కల సాకారం వెనుక.. అతివల పాత్ర అనిర్వచనీయం అనడంలో సందేహం లేదు.

# పన్ను చెల్లించడం అనేది తప్పనిసరి పరిస్థితి

మొదటి పేజి తరువాయి

అయితే చాలా మంది పన్ను చెల్లింపుదారులు సెక్షన్ 80సీ ప్రయోజనాన్ని తమ ప్రాధాన్యత కలిగిన పన్ను ఆదా ఎంపికగా ఎంచుకుంటారు. ఆదాయపు పన్ను చట్టం 1961 లోని సెక్షన్ 80సీ ప్రకారం పన్ను చెల్లింపుదారులు పాత పన్ను విధానాన్ని ఎంచుకుంటే 2024-25 ఆర్థిక సంవత్సరానికి గరిష్టంగా రూ. 1.5 లక్షల తగ్గింపును పొందవచ్చు. కొత్త పన్ను విధానాన్ని ఎంచుకున్న వారు ఈ మినహాయింపును పొందేందుకు అర్హత ఉండదు. 2014లో అప్పటి ఆర్థిక మంత్రి అరుణ్ జైట్లీ 80సీ ప్రయోజన పరిమితిని సంవత్సరానికి రూ. 1.5 లక్షలకు పెంచారు. ఈ మార్పు ప్రభుత్వం తన మొదటి బడ్జెట్‌లో అందించిన ప్రధాన ఉపశమన రూపాల్లో ఒకటి. అయితే అప్పటి నుంచి ఇప్పటి వరకు 80సీ పరిమితిలో ఎలాంటి సర్దుబాటు జరగలేదు ప్రతి సంవత్సరంలానే కేంద్ర బడ్జెట్ 2024లో ఆర్థిక మంత్రి సెక్షన్ 80సీ పరిమితిని పెంచుతారని చాలా మంది పన్ను చెల్లింపుదారులు ఆశిస్తున్నారు. చాలా మంది వ్యక్తుల ఆదాయం, ఖర్చులకు అనుగుణంగా 80సీ పరిమితిని పెంచలేదు. ఈ నేపథ్యంలో సెక్షన్ 80 సీపై రాబోయే రోజుల్లో నిర్ణయం తీసుకుంటారా? అనే విషయాన్ని ఓ సారి తెలుసుకుందాం. సెక్షన్ 80సీ కింద పన్ను చెల్లింపుదారులకు అనుమతించిన గరిష్ట పన్ను మినహాయింపు రూ. 1.5 లక్షలు. అయితే పన్ను చెల్లింపుదారుడు ఒకటి లేదా అంతకంటే ఎక్కువ పొదుపు పథకాల్లో పెట్టుబడి పెట్టవచ్చు. సెక్షన్ 80సీ కింద మినహాయింపు వ్యక్తులు, హిందూ అవిభాజ్య కుటుంబాలకు మాత్రమే అందుబాటులో ఉంటుంది. పన్ను చెల్లింపుదారులు పేర్కొన్న పొదుపు పథకాలలో పెట్టుబడులు లేదా 80సీ కేటగిరీ కింద కవర్ చేసిన నిర్దిష్ట పెట్టుబడులు, ఖర్చుల చెల్లింపుల కోసం మినహాయింపును క్లెయిమ్ చేయవచ్చు. అయితే ఒక వ్యక్తికు సంబంధించిన పన్ను విధించదగిన ఆదాయం అతని స్థూల మొత్తం ఆదాయం నుంచి అతని అర్హత కలిగిన సెక్షన్ 80సీ మినహాయింపు మొత్తాన్ని తీసివేయడం ద్వారా లెక్కిస్తారు. అందువల్ల సెక్షన్ 80సీఈ తగ్గింపు పరిమితిలో ఏదైనా మార్పు నేరుగా ఒక వ్యక్తికు సంబంధించిన పన్ను పరిధిలోకి వచ్చే ఆదాయాన్ని ప్రభావితం చేస్తుంది మరియు క్రమంగా వారి పన్ను బాధ్యతను ప్రభావితం చేస్తుంది. చాలా మందికి, ఖర్చులు పెరిగాయి, జీతాలు పెరిగాయి, కానీ సెక్షన్ 80సీ ప్రయోజనం మాత్రం పెరగలేదు.




అందువల్ల 80సీ పరిమితిని పెంచాలని కోరుతున్నారు. స్థూల పన్ను పరిధిలోకి వచ్చే ఆదాయం నుంచి సెక్షన్ 80%జ% మినహాయింపుకు అర్హత పొందాలంటే ఒక వ్యక్తి తప్పనిసరిగా నిర్దేశిత వ్యయంలో పెట్టుబడి పెట్టాలి. ఒక వ్యక్తి తన మొత్తం ఆదాయాన్ని నమోదు చేసి వారి స్థూల పన్ను పరిధిలోకి వచ్చే ఆదాయానికి చేరుకున్న తర్వాత వారు ఐటీఆర్ ఫారమ్‌పై మినహాయింపును క్లెయిమ్ చేస్తారు. ఈ ఆదాయం నుంచి నిర్దిష్ట మొత్తాలను తీసివేయడం ద్వారా నికర పన్ను విధించదగిన ఆదాయం వస్తుంది. ఈ నికర పన్ను విధించదగిన ఆదాయంపై పన్ను బాధ్యత లెక్కిస్తారు.

# మణికంఠ కోలాట భజన బృందం శ్రీ సాయి గణేష్ కోలాటం నెలరోజుల పాటు శిక్షణ తరగతులలో హాజరై కళా నృత్య విద్యను నేర్చుకొని ముగింపు కార్యక్రమాలను నిర్వహించడం జరిగింది



నందిగామ /జూన్ 26 (గౌతమ్ న్యూస్): ఖమ్మం జిల్లా గాంధీనగర్ గ్రామంలో శ్రీ సాయి గణేష్ కోలాటం నెలరోజుల పాటు శిక్షణ తరగతులలో హాజరై కళా నృత్య విద్యను నేర్చుకొని ముగింపు కార్యక్రమాలను నిర్వహించడం జరిగింది ఈ సందర్భంగా ఆటపాటలతో అంగరంగ వైభవంగా ప్రదర్శన చేయడం జరిగింది. శ్రీ రామ్మోహన్ రాజు రమేష్ నాగరాజ్ మణికంఠ యంగ్ మాస్టర్ ల ఆధ్వర్యంలో కోలాట ప్రోగ్రాం ఆటపాటలతో ముగించడం జరిగింది. ఈ సందర్భంగా మణికంఠ మాస్టర్ మాట్లాడుతూ సమాజంలో ఆనందమే ఆరోగ్యం ఆరోగ్యమే మహాభాగ్యం అనే విధానంతో అందరూ ఆరోగ్యంగా ఉండాలి ప్రాచీన జానపద కళ నృత్య కళా విద్య కాపాడాలి మన సంస్కృతి సంప్రదాయాలకు అనుగుణంగా ఉన్నటువంటి కోలాటం ప్రతి గ్రామంలో ఆడాలి అందరూ ఆరోగ్యంగా ఉండాలి నేర్చుకున్న విద్యను పండుగ పర్వదిన సందర్భాల్లో ప్రదర్శించాలని అన్నారు, ఈ అద్భుతమైన ఆరోగ్యకరమైన ఆహ్లాదకరమైన వాతావరణంలో ఈ కార్యక్రమంలో రాము, అరుణ, మాస్టర్ సరిత సవిత లక్ష్మి సాయి మాస్టర్స్ పాల్గొనడం జరిగింది



# మంత్రివర్యుల అనగాని సత్య ప్రసాద్ మర్యాదపూర్వకంగా కలిసిన సూర్య దినపత్రిక ఎడిటర్ కన్నెగంటి సజ్జనరావు మరియు సూర్య టీం





నందిగామ /జూన్ 26 (గౌతమ్ న్యూస్): ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర రెవెన్యూ రిజిస్ట్రేషన్ అండ్ స్టాంప్స్ శాఖ మాత్యులు అనగాని సత్య ప్రసాద్ బుధవారం నాడు ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర సచివాలయంలో మంత్రిగారి ఛాంబర్ లో మర్యాదపూర్వకంగా కలిసిన సూర్య దినపత్రిక ఎడిటర్ కన్నెగంటి సజ్జనరావు మరియు ఉమ్మడిగుంటూరు జిల్లా సూర్య దినపత్రిక జర్నలిస్టుల టీం

# కొండాపూర్ మండలం పంచాయతీ సెక్రెటరీల అధ్యక్షునిగా కిషోర్ పవర్

### జనరల్ సెక్రెటరీగా వనజ......కోశాధికారిగా రవితేజ.



కొండాపూర్/జూన్ 26 (గౌతమ్ న్యూస్): తెలంగాణ పంచాయతీ సెక్రటరీ ఫెడరేషన్ టి పి ఎస్ ఎఫ్ కొండాపూర్ మండలం నూతన కార్యవర్గం ఎన్నికల్లో భాగంగా మరొకసారి టి పి ఎస్ ఎఫ్ కొండాపూర్ మండల అధ్యక్షులుగా కిషోర్ పవర్ ని ఏకగ్రీవంగా ఎన్నుకోవడం జరిగింది అలాగే జనరల్ సెక్రెటరీగా వనజ ని కోశాధికారిగా రవితేజ ని ఎన్నుకోవడం జరిగింది ఈ కార్యక్రమంలో అధ్యక్షులు కిషోర్ పవర్ మాట్లాడుతూ కార్యదర్శులకు సంబంధించినటువంటి ఎలాంటి సమస్యలైనా పై అధికారుల దృష్టికి తీసుకెళ్లి సమస్య పరిష్కరిస్తాము అని హామీ ఇవ్వడం జరిగింది. ఈ కార్యక్రమంలో తోటి పంచాయతీ కార్యదర్శులు పాల్గొన్నారు.

# ఉన్నతాధికారులతో వర్ధన్నపేట ఎమ్మెల్యే సమీక్ష సమావేశం





హనుమకొండ/జూన్ 26 (గౌతమ్ న్యూస్): హనుమకొండలోని కూడా కార్యాలయంలో వరంగల్ జిల్లా కలెక్టర్ డాక్టర్ సత్య శారద, గ్రేటర్ వరంగల్ మున్సిపల్ కమిషనర్ అశ్విని తానాజీ మరియు పలువురు ఉన్నతాధికారులతో వర్ధన్నపేట ఎమ్మెల్యే కేఆర్ నాగరాజు సమీక్ష సమావేశం నిర్వహించారు. వర్ధన్నపేట నియోజకవర్గం పరిధిలోని 13వ డివిజన్లో పెండింగ్ లో ఉన్న పనులు, కొనసాగుతున్న పనులపై పలు సలహాలు సూచనలు చేశారు.

# ఉచిత కంటి వైద్య శిబిరానికి అపూర్వ స్పందన

## అమ్మ స్వచ్ఛంద సేవా సంస్థ అధ్యక్షులు శివశంకరరావు

నర్సాపూర్ /జూన్ 26 (గౌతమ్ న్యూస్): బుధవారం హత్నూర మండల కేంద్రంలోని హత్నూర గ్రామంలో అమ్మ స్వచ్ఛంద సేవా సంస్థ మరియు శంకర కంటి ఆసుపత్రి నానకరం గూడ వారు సంయుక్తంగా నిర్వహించిన ఉచిత కంటి వైద్య శిబిరానికి అపూర్వ స్పందన వచ్చిందని అమ్మ స్వచ్ఛంద సేవా సంస్థ అధ్యక్షులు శివశంకరరావు తెలిపారు. ఉచిత కంటి పరీక్షతో పాటు, షుగర్, బిపి పరీక్షలు నిర్వహించారు. క్యాంపుకు 387 మంది రోగులు చూయించుకోగా 45 మంది ఆపరేషన్ కు అర్హత పొందితే ఆపరేషన్ చేయించుకోవడానికి 15 మంది ముందుకు వచ్చారన్నారు. ఈ సందర్భంగా శివ శంకర్ రావు మాట్లాడుతూ సర్వేంద్రియానాం నైనం ప్రధానం. మనిషి శరీరంలో అత్యంత విలువైన అవయవాలు నేత్రాలు అని ఆ నేత్రాలను అశ్రద్ధ చేయకుండా జాగ్రత్తగా కాపాడుకోవాల్సిన అవసరం ప్రతి ఒక్కరి పైన ఉంటుందన్నారు. చూపు లేకపోతే సర్వస్వం కోల్పోయినట్టే నని. అలాంటి నేత్రాల గురించి ఉచితంగా క్యాంపులు ఏర్పాటు చేసి ఆపరేషన్ చేయడానికి ముందుకు వచ్చిన శంకర ఆసుపత్రిని అభినందించారు. క్యాంపు ఏర్పాటుకు సహకరించిన శంకర కంటి ఆసుపత్రి వారికి మరియు క్యాంపుకు వచ్చిన ప్రజలకు కృతజ్ఞతలు తెలియజేశారు. ఎల్లప్పుడూ అమ్మ స్వచ్ఛంద సేవా సంస్థ ప్రజాసేవలో ప్రజలకు అండగా ఉండి సేవలందిస్తుందన్నారు. కార్యక్రమంలో శంకర కంటి ఆసుపత్రి మార్కెటింగ్ మేనేజర్ విజయ్, డాక్టర్ షాహద్, జస్లిన్, కార్తిక తోపాటు వైస్ ఎంపీపీ పండుగ రవికుమార్, మాణిక్య రెడ్డి, శ్రీకాంత్ రావు, పాష, మాజీ జెడ్పిటిసి మైసగళ్ళ ఆశయ్య, గొల్ల యాదయ్య, ఆకుల మానయ్య, నీరుడి యాదగిరి, మన్నే యాదగిరి, ఎల్లయ్య ఎండి కాజా, జహీర్, మహమ్మద్ సాబీర్, నందిగామ వినోద్ కుమార్, మన్నె దశరథ తోపాటు కార్యకర్తలు మరియు ప్రజలు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.







# కార్పొరేట్ శక్తుల కబంధ హస్తాల నుండి వ్యవసాయ రంగాన్ని రక్షించుకొందాం

## ఏఐకేఎమ్ఎస్ రాష్ట్ర అధ్యక్షులు బిక్షపతి.

బయ్యారం,/జూన్ 26 (గౌతమ్ న్యూస్): కేంద్రంలో బిజెపి పార్టీ మూడవసారి అధికారంలోకి వచ్చిన మోదీ ప్రభుత్వం వ్యవసాయ రంగాన్ని కార్పొరేట్ శక్తులకు అప్పగించటానికి ఉవ్విళ్లూరుతున్నదని, దేశ భవిష్యత్తు కోసం, రైతుకూలీల భద్రత కోసం కార్పొరేట్ శక్తుల బారినుండి వ్యవసాయ రంగాన్ని రక్షించుకోవాల్సిన అవసరం ఎంతైనా ఉందని అఖిల భారత రైతుకూలీ సంఘం (ఏఐకేఎమ్ఎస్)రాష్ట్ర అధ్యక్షులు మామిడాల బిక్షపతి అన్నారు. ఈరోజు మహబూబాబాద్ జిల్లా జనరల్ కౌన్సిల్ ను అమరుడు దేశెట్టి రామచంద్రయ్య హాల్ (ముదిరాజ్ సంఘ భవనం)లో మామిడాల బిక్షపతి ప్రారంభించారు. ఆయన తన ప్రారంభోపన్యాసంలో" నరేంద్రమోదీ ప్రభుత్వం తీసుకొచ్చిన మూడు వ్యవసాయ నల్ల చట్టాలకు వ్యతిరేకంగా ఈదేశ రైతాంగం ఢిల్లీ సరిహద్దులను దిగ్బంధనం చేసి వీరోచిత పోరాటం నిర్వహించి వాటిని వెనక్కు కొట్టారని అన్నారు. ఇప్పటికే విత్తనాలు, ఎరువులు, పురుగు మందులపై బహుళజాతి సంస్థలు గుత్తాధిపత్యం సాధించాయని అన్నారు. మార్కెట్ ను సైతం వీరే శాశిస్తున్నారని అన్నారు. నకిలీ విత్తనాలు, కల్తీ పురుగు మందుల వలన భూమి సారం కోల్పోవటం, పైర్లకు రకరకాల కొత్త వైరస్ లు సోకి రైతులు దారుణంగా నష్టపోతున్నారని అన్నారు. పాలకుల రైతు వ్యతిరేక విధానాల ఫలితంగా అంపశయ్య పైకి చేరిన వ్యవసాయ రంగాన్ని మొత్తంగా బహుళజాతి సంస్థలకు అప్పచెప్పటానికి మోదీ ప్రభుత్వం కుట్ర చేస్తున్నదని ఆయన అన్నారు. వ్యవసాయ రంగం కార్పొరేట్ శక్తుల చేతుల్లోకి పోతే 140 కోట్ల మంది ప్రజల ఆహారభద్రత ప్రమాదంలో పడుతుందన్నారు. ఆహార పదార్థాల ధరలు ఆకాశాన్నంటే ప్రమాదం వుందన్నారు. డాక్టర్ స్వామినాథన్ సిఫారసుల ప్రకారం రైతులు పండిస్తున్న అన్నిరకాల పంటలకు మద్దతు ధరలు నిర్ణయించి వాటికి చట్టబద్ధత కల్పించాల్సిన అవసరం వుందన్నారు. కనీస మద్దతు ధర, రైతు రుణవిముక్తి చట్టాలను పార్లమెంటులో పెట్టి ఆమోదింపచేయాలని ఆయన డిమాండ్ చేశారు. పాలకులు ఎన్నికల సందర్భంగా ఇచ్చిన హామీలైన రుణమాఫీ, పంటల బోనస్, పంటల భీమా పథకాలను వెంటనే అమలు చేయాలని, రైతులకు అవసరమైన విత్తనాలు, ఎరువులు ఉచితంగా అందించాలని, పంట పెట్టుబడికోసం బ్యాంకు రుణాలను యిప్పించే బాధ్యత ప్రభుత్వం తీసుకోవాలని ఆయన డిమాండ్ చేశారు. ఏఐకేఎమ్ఎస్ జిల్లా నాయకులు తాజ్ పాషా, బట్టు నాగేశ్వరరావు, గజ్జి లింగన్నలు జనరల్ కౌన్సిల్ కు అధ్యక్ష వర్గంగా వ్యవహరించగా ఈజనరల్ కౌన్సిల్ లో (ఏఐకేఎమ్ఎస్) రాష్ట్ర కార్యదర్శి గౌని ఐలయ్య, సిపిఐ(ఎంఎల్ )న్యూడెమోక్రసీ జిల్లా నాయకులు మోకాళ్ళ మురళీకృష్ణ, జిల్లా కార్యదర్శి ఊకె పద్మ,(ఏఐకేఎమ్ఎస్) రాష్ట్ర నాయకులు బూర్క వెంకటయ్య, జిల్లా నాయకులు గుజ్జు దేవేందర్, యాదగిరి యుగేందర్, బానోత్ నర్సింహ ప్రసంగించారు. జనరల్ కౌన్సిల్ ప్రారంభానికి ముందుగా (ఏఐకేఎమ్ఎస్) జండాను సంఘం సీనియర్ నాయకులు కల్లా వెంకటరెడ్డి ఆవిష్కరించారు. అనంతరం ఇటీవల అమరులైన సంఘం నాయకులు దేశెట్టి రామచంద్రయ్య, సందు వెంకన్న, కసనబోయిన ఐలయ్య తదితరులకు నివాళులర్పించి సంతాపం తెలియజేశారు. కౌన్సిల్ అనంతరం రైతు రుణమాఫీ తక్షణం అమలుచేసి కొత్త పంట రుణాలను బ్యాంకుల ద్వారా యిప్పించాలని కోరుతూ బస్టాండ్ సెంటర్ వరకు ర్యాలీ నిర్వహించారు.. ఈకార్యక్రమంలో సంఘం జిల్లా నాయకులు కొట్టం అంజయ్య, అద్దూరి వెంకన్న, కొటెం అచ్చన్న, కోడి నర్సయ్య, యడ్ల మల్లయ్య, ముండ్ల రంగారావు, పూనెం లింగన్నలతో పాటు ఇఫ్టూ జిల్లా కార్యదర్శి శివారపు శ్రీధర్, జిల్లా సహాయ కార్యదర్శి మాధంశెట్టి నాగేశ్వరరావు, పిడిఎస్యూ రాష్ట్ర నాయకులు ఇడంపాక శ్రీశైలం, నేతకాని రాకేష్, బోనగిరి మధు, మాదారపు నాగరాజు, అరుణోదయ జిల్లా కార్యదర్శి చారి హరీష్, పి వై ఎల్ జిల్లా కార్యదర్శి బట్టు చైతన్య తదితరులు పాల్గొన్నారు..







# వేయి స్తంభాల దేవాలయాన్ని సందర్శించిన ఎమ్మెల్సీ తీన్మార్ మల్లన్న

హనుమకొండ/జూన్ 26 (గౌతమ్ న్యూస్): వరంగల్, ఖమ్మం, నల్లగొండ ఎమ్మెల్సీ తీన్మార్ మల్లన్న హన్మకొండలో పర్యటించారు. ఈ సందర్భంగా ఆయన వేయి స్తంభాల ఆలయాన్ని సందర్శించారు. స్వామివారిని దర్శించుకుని పూజలు చేశారు. ముందుగా ఆలయానికి





వచ్చిన తీన్మార్ మల్లన్నకు ఆలయ అధికారులు, పూజారులు ఘన స్వాగతం పలికారు. అనంతరం స్వామివారి తీర్థప్రసాదాలు ఇచ్చి ఆశీర్వదించారు.



### కాజీపేట దర్గాలో ప్రార్థనలు నిర్వహించిన ఎమ్మెల్సీమల్లన్న

కాజీపేట దర్గాను ఎమ్మెల్సీ తీన్మార్ మల్లన్న బుధవారం సందర్శించి దర్గాలో ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం స్థానిక ప్రజలతో ముచ్చటించి వారి సమస్యలను అడిగి తెలుసుకున్నారు. ప్రజా సమస్యల పరిష్కారమే ప్రధాన లక్ష్యంగా సీఎం రేవంత్ రెడ్డి నాయకత్వంలో ప్రజా ప్రభుత్వం పనిచేస్తుందని ఆయన అన్నారు.

### కే యూ సమస్యలు పరిష్కరించాలని వినతి

కాకతీయ యూనివర్సిటీలో నెలకొన్న సమస్యలను వెంటనే పరిష్కరించాలని కోరుతూ గ్రాడ్యుయేట్ ఎమ్మెల్సీ తీన్మార్ మల్లన్న పలు విద్యార్థి సంఘాల నేతలు వినతి పత్రం అందజేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్సీ మాట్లాడుతూ.. సమస్యలను మంత్రుల దృష్టికి తీసుకుని వెళ్లి వెంటనే పరిష్కరించేలా చర్యలు తీసుకుంటామని, నిరుద్యోగుల సమస్యల పరిష్కారమే ప్రధాన ధ్యేయంగా పనిచేస్తామన్నారు.

# వర్ధన్నపేట ఎమ్మెల్యే ని కలిసిన కరీంనగర్ జిల్లా జడ్పీ చైర్మన్ పూనమల్ల విజయ గణపతి



హనుమకొండ/జూన్ 26 (గౌతమ్ న్యూస్): హనుమకొండ సుబేదారిలోని ఎమ్మెల్యే క్యాంప్ కార్యాలయంలో వర్ధన్నపేట ఎమ్మెల్యే కే ఆర్ నాగరాజు ను కరీంనగర్ జిల్లా జడ్పీ చైర్మన్ పూనమల్ల విజయ గణపతి మర్యాదపూర్వకంగా కలిశారు. వారితో పాటు హుజురాబాద్ నియోజకవర్గం జమ్మికుంట మండల పరిధిలోని కోరపల్లి, బిజిగిరి షరీఫ్, తనుగుల పెద్దంపల్లి గ్రామాల సర్పంచులు మరియు సీనియర్ న్యాయవాది గడ్డం విష్ణువర్ధన్ పాల్గొన్నారు.

# డయల్ యువర్ ఎమ్మెల్యే ప్రోగ్రాంలో విద్యుత్ ఫిర్యాదులు



హనుమకొండ/జూన్ 26 (గౌతమ్ న్యూస్): హనుమకొండలోని సుబేదారి లో గల వర్ధన్నపేట ఎమ్మెల్యే కార్యాలయంలో డయల్ యువర్ ఎమ్మెల్యే ప్రోగ్రాం కి విద్యుత్ సమస్యల మీద చాలా ఫిర్యాదులు రావడంతో ఎమ్మెల్యే కేఆర్ నాగరాజు వెంటనే స్పందించి విద్యుత్ శాఖ రూరల్ ఏడి మరియు డి ఈ, ఏ ఈ లతో విద్యుత్ సమస్యల మీద సమీక్ష సమావేశం నిర్వహించారు. ప్రజలకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా పనిచేయాలని అధికారులను ఆదేశించారు.

## మొక్కలు నాటిన విద్యార్థిని పారుల్ ను అభినందించిన

జిహెచ్ఎస్ రామవరం హెడ్ మాస్టర్ ప్రభు దయాల్.



భద్రాద్రి కొత్తగూడెం ఆర్ సి/**జూన్ 26 (గౌతమ్ న్యూస్):** కొత్తగూడెం : భద్రాద్రి కొత్తగూడెం జిల్లా కేంద్రమైన సింగరేణి కార్మిక ప్రాంతం రామవరం పట్టణంలోని గవర్నమెంట్ హై స్కూల్ హెడ్మాస్టర్ ప్రభు దయ్యాల్ విద్యార్థిని పారుల్ ను మొక్కలు నాటినందుకు అభినందించారు.ప్రకృతి హరిత దీక్ష వ్యవస్థాపకులు కొట్టూరు. నుర్వి రాజశేఖర్ అలియాస్ మొక్కల రాజశేఖర్ నుండి ప్రకృతి హరిత దీక్ష తీసుకొని వేలాది మొక్కలు నాటుట కు ముందుకు వచ్చి మొక్కలు నాటు తున్న చిన్నారి పారుల్ తన తండ్రి కన్నా యొక్క పుట్టినరోజుకి శుభాకాంక్షలు తెలుపుతూ ఈరోజు జి హెచ్ ఎస్(గవర్నమెంట్ హైస్కూల్) రామవరం స్కూల్లో 4 మొక్కలు నాటి ఎందరికో ఆదర్శంగా ఉంది, ప్రతి ఒక్క విద్యార్థిని విద్యార్థులు కూడా ఈ విధంగా ప్రకృతి హరిత దీక్ష తీసుకొని మొక్కలు నాటి వాటిని సంరక్షించాలని పిలుపునిచ్చారు.

## ఈనెల 29న కొత్తగూడెం క్లబ్బులో మెగా జాబ్ మేళా వాల్ పోస్టర్లు ను ఆవిష్కరించిన

భద్రాద్రి కొత్తగూడెం జిల్లా కలెక్టర్ జితేష్ వి పాటిల్.



భద్రాద్రి కొత్తగూడెం ఆర్ సి/**జూన్ 26 (గౌతమ్ న్యూస్):** కొత్తగూడెం కలెక్టరేట్ : ఈనెల 29న కొత్తగూడెం క్లబ్లో మెగా జాబ్ మేళా కార్యక్రమాన్ని జయప్రదం చేయాలని వాల్ పోస్టర్ను ఆవిష్కరించిన భద్రాద్రి కొత్తగూడెం జిల్లా కలెక్టర్ జితేష్ వి పాటిల్. ఈ జాబ్ మేళా ( టి జి స్టెప్) తెలంగాణ సొసైటీ ఫర్ ట్రైనింగ్ అండ్ ఎంప్లాయిమెంట్ ప్రమోషన్ సికింద్రాబాద్, మరియు జిల్లా కలెక్టర్ ఆదేశాల మేరకు జిల్లా యువజన మరియు క్రీడల శాఖ నిర్వహిస్తున్న అన్నారు. ఉచితంగా నమోదు చేసుకోండి మరియు జాబ్ మేళాకు హాజరు అవ్వండి ఈ కార్యక్రమంలో జిల్లా యువజన క్రీడల అధికారి కె సంజీవరావు, సూపర్డెంట్ ఉదయ్ కుమార్, తిరుమల రావు తదితరులు పాల్గొన్నారు.రిజిస్ట్రేషన్ కొరక రిజిస్ట్రేషన్ ఫారం మెగా జాబ్ మేళా - 29 - జూన్ 2024/దయచేసి 10 రెజ్యూమ్‌లను తీసుకెళ్లండి సమయం ఉదయం 10 గంటల నుండి సాయంత్రం 4 గంటల వరకు. వయసు - 18 - 35 సం. జాబ్ మేళా తేదీ: 29/06/2024 వేదిక : కొత్తగూడెం క్లబ్, కొత్తగూడెం.

## కొత్తగూడెం గవర్నమెంట్ హాస్పిటల్ లో పనిచేస్తున్న శానిటేషన్ పేషంట్ కేర్ సెక్యూరిటీ కార్మికుల సమావేశంలో

ఏఐటియుసి జిల్లా అధ్యక్షుడు కంచర్ల జములయ్య.



భద్రాద్రి కొత్తగూడెం ఆర్ సి/**జూన్ 26 (గౌతమ్ న్యూస్):** కొత్తగూడెం : గవర్నమెంట్ హాస్పిటల్ లో పనిచేస్తున్న శానిటేషన్ పేషెంట్ కేర్ సెక్యూరిటీ కార్మికులకి 15600 ఇవ్వాలని కొత్తగూడెం గవర్నమెంట్ హాస్పిటల్ లో పనిచేస్తున్న శానిటేషన్ పేషెంట్ కేర్ సెక్యూరిటీ కార్మికుల సమావేశంలో ఏఐటీయూసీ భద్రాద్రి కొత్తగూడెం జిల్లా అధ్యక్షులు కంచర్ల జమలయ్య మాట్లాడుతూ జీవో 60ప్రకారం కార్మికులకు ఈఎస్ఐ పీఎఫ్ కట్టవగా కార్మికులకి 13600 ఇవ్వాల్సి ఉన్నది కానీ అధికారులు చేసిన చిన్న తప్పు లెక్కల ప్రకారం కార్మికులకు జీతం తగ్గించడం జరిగింది. ఆర్.సి.ఎన్.ఓ 65 బిఎంఈ 2022 1982న సర్కులర్ విడుదల చేయడం జరిగింది. ఆ సర్కులర్ ప్రకారం ప్రభుత్వ ఆసుపత్రుల పని చేస్తున్న శానిటేషన్ పేషెంట్ కేర్ సెక్యూరిటీ కార్మికులకు జీతం 1293 రూపాయలు కార్మికుల చేతికి రావాల్సి ఉన్నది కానీ కాంట్రాక్టర్లు పీఎఫ్ కాంట్రాక్టర్ సైడ్ పీఫ్ మొత్తం 25% కలిపి 3025 రూపాయలు కార్మిక వేతనాల్లో జమ చేయాల్సి ఉంటుంది డీఎంఈ సర్కులర్ ప్రకారం 1293 రూపాయలు కార్మికుల అకౌంట్లో రావాల్సి ఉండగా ఆ మేరకు వేతనాలు వారి చేతికి అందటం లేదు తక్షణమే ప్రభుత్వ అధికారులు జీవోను సరిచేసి కార్మికులకు రావలసిన వేతనాన్ని తక్షణమే అందజేయాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు ఈ కార్యక్రమంలో భద్రాద్రి కొత్తగూడెం జిల్లా డిప్యూటీ కార్యదర్శి గెద్దాడి నగేష్ మెడికల్ కాంట్రాక్ట్ వర్కర్స్ యూనియన్ నాయకులు ఖయుమ్ ,ఫయుం , శివారెడ్డి, మనోజ్ ,నాగేశ్వర్, సీతారాం, ప్రవీణ్, వంశీ ,రాము, పవన్, వీరమ్మ ,వరలక్ష్మి, సుగుణ, దయానంద్ తదితరులు పాల్గొన్నారు.

## రాష్ట్ర ముఖ్యమంత్రి కి త్వరలో సింగరేణి రిటైర్డ్ ఉద్యోగుల ఉత్తరాల ఉద్యమం

సింగరేణి రిటైర్డ్ ఎంప్లాయిస్ వెల్ఫేర్ అసోసియేషన్ రాష్ట్ర నాయకత్వం.




భద్రాద్రి కొత్తగూడెం ఆర్ సి/**జూన్ 26 (గౌతమ్ న్యూస్):** తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రికి త్వరలో సింగరేణి విశ్రాంత ఉద్యోగుల ఉత్తరాల ఉద్యమం నిర్వహిస్తామని, ఇసిఐఎల్ కాప్రా,హైదరాబాద్ వద్ద గల వరుణ్ ఎన్ క్లివ్ లో సింగరేణి రిటైర్ ఎంప్లాయిస్ వెల్ఫేర్ అసోసియేషన్ రాష్ట్ర కార్యవర్గ సమావేశం అధ్యక్షులు దండంరాజు రాం చందర్ రావు అధ్యక్షతన జరిగింది. ఈ సమావేశంలో ప్రధాన కార్యదర్శి బుపెల్లి బానయ్య,ఉప ప్రధాన కార్యదర్శి ఆళవందార్ వేణు మాధవ్ మాట్లాడుతూ గత కొన్ని సంవత్సరాల నుంచి సింగరేణి యాజమాన్యంకు, కార్మిక సంఘ నాయకులకు పలు సార్లు వినతి పత్రాలు సమర్పించినప్పటికి ఎటు వంటి ఫలితం దక్కడం లేదని ఆవేదన వ్యక్తపరిచారు. అందుకే సింగరేణి విశ్రాంత ఉద్యోగులను సీనియర్ సిటిజన్లుగా గుర్తించి వారికి తగిన సౌకర్యాలు కల్పించాలని, వారికి తెల్ల రేషన్ కార్డులు మంజూరు చేయాలని,వృధ్యాప్య ఆసరా పెన్షన్ వర్తింప జేయాలని, చాలి చాలని అతి తక్కువ కోల్ మైన్స్ పెన్షన్ తో బ్రతకడం కష్టంగా ఉండటం వలన రిటైర్ కార్మికులకు ఆదుకోవాలని రాష్ట్ర ముఖ్య మంత్రి కి త్వరలో ఉత్తరాలు వ్రాసి ఉద్యమం చేబడుతామని, సింగరేణి అధికారులు, కోల్ మైన్స్ పెన్షన్ ఫండ్ అధికారులు విశ్రాంత ఉద్యోగులకు త్వరితగతిన రివైజెడ్ పెన్షన్ పేమెంట్ ఆర్డర్లను వారి ఇంటి చిరునామాకు పంపే ఏర్పాట్లు చేసేందుకు చొరవ చూపాలని సభ్యుల అంగీకారంతో తీర్మానం చేశారు.ఈ కార్యక్రమంలో సింగరేణి రిటైర్డ్ ఎంప్లాయిస్ వెల్ఫేర్ అసోసియేషన్ రాష్ట్రఅధ్యక్షులు దండంరాజు రామచందర్ రావు, ప్రధాన కార్యదర్శి బుపెల్లి బానయ్య,ఉప ప్రధాన కార్యదర్శి ఆళవందార్ వేణు మాధవ్, రాష్ట్రసంయుక్త కార్యదర్శి సామంతుల నర్సింగారావు,సలహాదారులు టి.ఉమాకర్, కోశాధికారి ఎం.విజయ బాబు, రాష్ట్ర నాయకులు మతంగి లింగయ్య,వి.పార్థ సారథి, బి.రామచంద్ర రెడ్డి,ఎస్ ఎస్.వి.ప్రసాద్, సత్యనారాయణ తదితరులు పాల్గొన్నారు.

# సింగరేణి లేని తెలంగాణను ఊహించుకోలేం

సింగరేణి ప్రైవేటీకరణ వ్యతిరేకిస్తూ జూలై 5 న బందు కు పిలుపునిచ్చిన. సీపీఐ రాష్ట్ర కార్యదర్శి,కొత్తగూడెం ఎమ్మెల్యే కూనంనేని సాంబశివ రావు.




భద్రాద్రి కొత్తగూడెం ఆర్ సి/**జూన్ 26 (గౌతమ్ న్యూస్):** హైదరాబాద్ :సింగరేణిలేని తెలంగాణను ఊహించుకోలేం ప్రత్యక్షంగా, పరోక్షంగా లక్షలాది మందికి ఉపాధి నీ కల్పిస్తున్న సింగరేణి .తెలంగాణ వస్తె బొగ్గ గనులు మనకు ఉంటాయని, గనుల్లో మన పిల్లలకు ఉద్యోగాలు వస్తాయని భావించాం కానీ తెలంగాణ వచ్చాక కేసీఆర్ ఇచ్చిన మాటకు భిన్నంగా వ్యవహరించి కేంద్ర ప్రభుత్వానికి కేసీఆర్ రాసిచ్చారు.కేసీఅర్ చేసిన పాపానికి సింగరేణి ప్రమాదంలో పడింది, అదానీ, అంబానీలు కొనుగోలు చేసేందుకు కుట్ర,ఈ కుట్రకు కేసీఆర్ సహకరించారు.సింగరేణి లేకపోతే బొగ్గ ఆధారిత పరిశ్రమలకు తీవ్ర నష్టం వాటిల్లుతుంది.బొగ్గ గనులను ప్రైవేట్ కు అమ్మేస్తున్నారు,ఇప్పటికే కోయగూడెం ఓపెన్ కాస్ట్ ని ఇచ్చేశారు.సింగరేణిని ప్రైవేట్ పరం చేయమని కిషన్ రెడ్డి చెప్పారు కానీ సింగరేణి కాలరీస్ ను ప్రైవేట్ పరం చేయమని చెప్పి ఇటీవల కేంద్ర బొగ్గ గనుల శాఖ మంత్రి గా భాద్యత చేపట్టిన కిషన్ రెడ్డి అబద్దాలు చెప్పాడు.తాజాగా కొత్త బొగ్గ గనుల ను ప్రైవేట్ వ్యక్తుల చేతుల్లోకి అప్పగించే మోదీ కుట్ర లో కిషన్ రెడ్డి భాగస్వామ్యం అయ్యారు.కిషన్ రెడ్డి సౌమ్యుడు గా ఇన్ని రోజులు అనుకున్నాము.. కానీ తెలంగాణ ప్రజలను మోసం చేశాడు..గతంలో ప్రైవేట్ వ్యక్తులకు ఇచ్చిన బొగ్గ గనుల లీజు రద్దు చేయాలి..ప్రజలను తప్పుదారి పట్టించినందుకు కిషన్ రెడ్డి సిగ్గుపడాలి.సింగరేణినీ కాపాడాల్సిన బాధ్యత సీపీఐ, సింగరేణిలో గుర్తింపు కార్మిక సంఘం ఏఐటియుసి పైన ఉందన్నారు. సింగరేణి ప్రైవేటీకరణ వ్యతిరేకిస్తూ రాష్ట్ర లోని సింగరేణి జిల్లాల లోని అన్ని ప్రాంతాలలో జులై 5న బంద్ నిర్వహిస్తున్నాం. 15 రోజుల పాటు నిరాహార దీక్షలు చేస్తాం.. కలెక్టరేట్ లను ముట్టడిస్తాం అదేవిధంగా రాష్ట్ర ప్రభుత్వం వేలం విషయంలో ధైర్యంగా ఉండాలని ,ప్రజల తరపున రాష్ట్ర ప్రభుత్వం పోరాటానికి సిద్ధం కావాలి ఈ సందర్భంగా విలేకరుల సమావేశంలో సిపిఐ రాష్ట్ర కార్యదర్శి, సింగరేణి గుర్తింపు కార్మిక సంఘం ఏఐటియుసి రాష్ట్ర గౌరవ అధ్యక్షులు, కొత్తగూడెం ఎమ్మెల్యే కూనంనేని సాంబశివరావు తెలిపారు. ఈ సమావేశంలో సిపిఐ జాతీయ కార్యదర్శి అజీజ్ పాషా, సింగరేణి కాలరీస్ వర్కర్స్ యూనియన్ ఏఐటియుసి రాష్ట్ర అధ్యక్షులు వాసిరెడ్డి సీతారామయ్య, రాష్ట్ర ప్రధాన కార్యదర్శి కొరిమి రాజ్ కుమార్ తదితరులు పాల్గొన్నారు.

# మాదక ద్రవ్యాల వినియోగం వల్ల ఎన్నో దుష్ఫలితాలు

కురవి /**జూన్ 26 (గౌతమ్ న్యూస్):** డి. యస్. రమేష్.... గంజాయి మత్తులో పడి యువత భవిష్యత్తు కోల్పోకండి. గంజాయి లాంటి మత్తుపదర్థాలకు దూరంగా ఉండండి. అంతర్జాతీయ మాదకద్రవ్యల వ్యతిరేక దినం సందర్భంగా మహబూబాబాద్ జిల్లా



కురవి మండల కేంద్రం లో బైక్ ర్యాలీ, మరియు మానవహారం లో పాల్గొన్న మహబూబాబాద్ జిల్లా ఎస్పీ సుధీర్ రాంనాధ్ కేకన్ లిప్స్. కురవి యస్. ఐ. టీ.గోపి... ఈ సందర్భంగా ఎస్పీ గారు మాట్లాడుతూ.... ప్రజల ఆరోగ్యం, ముఖ్యంగా యువత భవిష్యత్తును దృష్టిలో ఉంచుకుని మత్తుపదార్థాల నియంత్రణే లక్ష్యంగా పోలీసులు ముందుకు సాగుతున్నారు. ప్రభుత్వ ఆదేశాల మేరకు మత్తు దందాపై ప్రత్యేక నిఘా పెట్టామన్నారు. .డ్రగ్స్, గంజాయి విక్రేతలు, సరఫరాదారుల సమాచారం సేకరించి వారిపై నిఘా పెట్టాం అన్నారు. నేహశ్రీ స్కూల్ ప్రిన్సిపాల్ బి. రవికుమార్ తో పాటు విద్యార్థులు కూడా అవర్నెస్ ర్యాలీ లలో పాల్గొన్నారు. మాదకద్రవ్యాల వాడకంపై మహబూబాబాద్ జిల్లా పోలీసు యంత్రాంగం ప్రత్యేక అవగాహన కార్యక్రమాలు నిర్వహిస్తున్నారు అని అన్నారు.డ్రగ్స్, గంజాయి కొనుగోలు చేస్తూ పట్టుబటిన వారిని అదుపులోకి తీసుకుని తల్లిదండ్రుల సమక్షంలో కౌన్సెలింగ్ ఇచ్చి వారిలో మార్పు కోసం




రిహాబిటేషన్ సెంటర్స్ కు పంపి వారికి కొత్త జీవితం పరిచయం చెసే



ప్రయత్నంలో పోలీస్ ముందడుగు వేస్తుందాన్నారు.యువత మత్తు ఉచ్చులో చిక్కుకుని భవిష్యత్ నాశనం చేసుకోవద్దని సూచిస్తున్నారు. తల్లిదండ్రులు సైతం ఇంట్లో పిల్లలపై చెడుదారుల్లో వెళ్లకుండా పర్యవేక్షించాలని అన్నారు.. డ్రగ్స్, గంజాయి, గుట్కాలాంటి మత్తుపదార్థాలపై ప్రజల్లో విస్తృతంగా అవగాహన కల్పిస్తున్న పోలీసులు మాదకద్రవ్యాల రహిత రాష్ట్ర నిర్మాణంలో భాగస్వామ్యం కావాలని సూచించారు.. మత్తు విక్రయాల గురించి సమాచారం తెలిస్తే వెంటనే డయిల్ 100 లేదా మీ దగ్గరిలో ఉన్న పోలీస్ స్టేషన్ కు సమాచారం ఇవ్వాలని జిల్లా ఎస్పీ కోరారు. సమాచారం ఇచ్చిన వారి వివరాలు గోప్యంగా ఉంచుతామని తెలిపారు. ఈ కార్యక్రమంలో లో అదనపు ఎస్పీ జోగుల చెన్నయ్య, మహబూబాబాద్ డిఎస్పీ తిరుపతి రావు, డిసిఆర్బి వర్టికల్స్ డిఎస్పీ మోహన్,ఈ ర్యాలీ విజయవంతం చేశారు...

# కరాటే నేర్చుకుంటే ఆత్మవిశ్వాసం పెంపోందుతుంది

ఘనంగా ముగిసిన కరాటే ఉచిత శిక్షణ



ఖమ్మం/**జూన్ 26 (గౌతమ్ న్యూస్):** నేటి సమాజంలో ఆడపిల్లలకు ఆత్మరక్షణ కోసం మనోధైర్యాన్ని పెంపొందించు కోవడానికి శరీర దృఢత్వం ఆపదలో తమని తాము రక్షించు కోవడానికి సెల్ఫ్ డిఫెన్స్ కరాటే నేర్చుకోవడం అత్యవసరమని ఖమ్మం పెవిలియన్ గ్రౌండ్ వాకర్స్ అసోసియేషన్ అధ్యక్షులు 45వ డివిజన్ కార్పోరేటర్ బుడిగెం శ్రీనివాస్, సీనియర్ డాక్టర్ సామినేని సీతయ్య, పెవిలియన్ గ్రౌండ్ వాకర్స్ అసోసియేషన్ ఆర్గనైజేషన్ సెక్రటరీ రాకం శ్యామ్ బాబు, కార్యదర్శి కొండమీద వెంకట్, కార్మిక నేత మంద వెంకటేశ్వర్లు తెలిపారు. బుధవారం స్థానిక ఖమ్మం పెవిలియన్ గ్రౌండ్ లో గత 50 రోజులుగా ఝాన్సీ లక్ష్మీబాయి సెల్ఫ్ డిఫెన్స్ అకాడమీ ఆధ్వర్యంలో సెల్ఫ్ డిఫెన్స్ పర్ గల్స్ పేరుతో ఉచిత కరాటే శిక్షణ సమ్మర్ క్యాంప్ నిర్వహించడం జరిగింది. ముగింపు సందర్భంగా శిక్షణ పొందిన చిన్నారులు చేసిన పలు సాహసోపేత విన్యాసాలు ముగ్గురు పిల్లలు పడుకుంటే వారిపై నుండి బైక్ పై ఇద్దరు ఉండి బైక్ పోనియడం ఒళ్ళు గగురుపొడిందని విన్యాసాలు పలువురిని ఆకట్టుకున్నాయని తెలిపారు. ఆడపిల్లపై దాడుల జరిగినప్పుడు ఎలా ఎదుర్కోవాలి, పిల్లలను ఎత్తుకెళ్లె టప్పుడు ఎలా తిప్పికొట్టాలి, యాసిడ్ దాడుల జరిగినప్పుడు ఏంచేయాలి అనే పలు అంశాలపై కరాటే కోచ్



నేర్పడం జరిగిందన్నారు. అనంతరం శిక్షణ పొందిన వారికి సర్టిఫికెట్లు అందజేశారు. ఈ సందర్భంగా జరిగిన కార్యక్రమంలో వారు మాట్లాడుతూ. సెల్ఫ్ డిఫెన్స్ పర్ గల్స్ ఆడపిల్లలకు ఆత్మవిశ్వాసాన్ని పెంచుతుందని. కరాటే విద్య నేర్చుకొవడం వల్ల ఎటువంటి దుష్ప్రభావాలు ఉండవన్నారు. కరాటే నెర్చుకునే వారిలో అబ్బాయిలతో పోలిస్తే చాలా మంది అమ్మాయిలు శారీరకంగా బలహీనంగా ఉంటారని కితాబు ఇచ్చారు. అందువల్ల అమ్మాయిలకు కరాటే విద్య ఉపయోగపడుతుందని తెలిపారు. కరాటే ప్రాక్టీస్ చేసే వారు శారీరకంగా మెరుగుపడతారని ఫలితంగా మానసికంగా కూడా దృఢంగా తయారవుతారని అన్నారు. కార్యక్రమం లో కారాటే మాస్టర్స్ యం. బాబు, పాషా, షకీరా లతో పాటుగా వెంకట్, సుదర్శన్,



నిరంజన్, శ్రీనివాస, దుర్గాప్రసాద్, అంబాల వెంకటేశ్వర్లు, విజయకుమార్ విద్యార్థుల తల్లి తండ్రులు పాల్గొన్నారు.

## 16వ సారి రక్తదానం చేసిన మునిగాల రాంప్రసాద్



వరంగల్ /**జూన్ 26 (గౌతమ్ న్యూస్):** వరంగల్ జిల్లా , రంగంపేటకు చెందిన శ్రీ.శే మునిగాల యేషెందెర్ - మునిగాల లక్ష్మి దంపతుల కుమారుడు యువ నేతాజీ ఫౌండేషన్ వరంగల్ కీలక సభ్యుడు , వరంగల్ గవర్నమెంట్ పాలిటెక్నిక్ బాయ్స్ కళాశాలలో ప్రభుత్వ ఉద్యోగిగా విధులు నిర్వహిస్తున్న " మునిగాల రాంప్రసాద్ " . తాను ఎంతగానో అభిమానించే " ఆరేపల్లి బిక్షపతి పుట్టినరోజు " సందర్భంగా వరంగల్ ఎంజిఎం హాస్పిటల్ లో 16వ సారి రక్తదానం చేశారు. తాను రక్తదానం చేయడంతో పాటు ఎంతో మందించే రక్తదానం చేయడంతో పాటు అనేక అనాధ , వృద్ధాశ్రమంలో నిరుపేద పిల్లల చదువు కోసం తనతోపాటు దాతల సహకారంతో అన్నదానం కార్యక్రమాలు ఏర్పాటు చేయడం అనేక సామాజిక సేవా కార్యక్రమలు నిర్వహించిన మునిగాల రాంప్రసాద్ ను యువ నేతాజీ ఫౌండేషన్ వరంగల్ అధ్యక్షులు కొత్తకొండ అరుణ్ కుమార్ , వరంగల్ పోలీస్ కానిస్టేబుల్ కన్నె రాజు ( స్విమ్మర్ రాజు ) , కానిస్టేబుల్ బొట్టు కమలాకర్ , కోలా రాజేష్ , ప్రభుత్వ ఉపాధ్యాయుడు గజ్జెల సుమన్ , అలువల పృథ్వి , ఉప్పరపల్లి రాజ్ కుమార్ , పాలకుర్తి విష్ణు , ఎస్.కె ముస్తఫా , పులి కిరణ్ కుమార్ లు అభినందించడం జరిగింది.

## ఘనంగా జన్మదిన వేడుకలు



మెట్పల్లి/**జూన్ 26 (గౌతమ్ న్యూస్):** కాంగ్రెస్ పార్టీ కార్యాలయం జువ్వాడి భవన్ లో సీనియర్ కాంగ్రెస్ నాయకులు,యువజన కాంగ్రెస్ రాష్ట్ర మాజీ ప్రధాన కార్యదర్శి పూదరి రాము గౌడ్ పుట్టినరోజు వేడుకలు పట్టణ కాంగ్రెస్ ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా పట్టణ కాంగ్రెస్ అధ్యక్షులు జెట్టి లింగం ప్రధాన కార్యదర్శి తుమ్మనపల్లి రాంప్రసాద్ లు కేక్ కట్ చేసి శుభాకాంక్షలు తెలిపారు. కార్యక్రమంలో మండల కాంగ్రెస్ అధ్యక్షుడు తిప్పిరెడ్డి అంజిరెడ్డి, మున్సిపల్ కో ఆప్షన్ సభ్యులు మార్గం గంగాధర్, మైనార్టీ సెల్ అధ్యక్షులు . ఎంఏ ముఖీమ్ నాయకులు మేడిపల్లి శంకర్,ఇల్లందుల రమేష్, బర్ల సురేష్,గుండు గోపాల్,యూత్ కాంగ్రెస్ నాయకులు సోమిడి శివ, సంతోష్ మాదిగ, అమ్ముల రాహుల్, సోమిడి శ్యామ్, దినేష్,సోమిడ్డి రాజశేఖర్,ఈశ్వర్ తదితరులు పాల్గొన్నారు.

## నందిగామ సెక్టార్ రైతు పేట -1,2, విజయ టాకీస్ అంగన్వాడీ లు ప్రీ ప్రైమరీ స్కూల్ లో ఘనంగా గ్రాడ్యుయేషన్ డే వేడుకలు



**నందిగామ /జూన్ 26 (గౌతమ్ న్యూస్):** యన్టీఆర్ జిల్లా నందిగామ పట్టణం లో గల నందిగామ ఐసిడిఎస్. ప్రాజెక్టు పరిధిలోని నందిగామ సెక్టార్ రైతు పేట - 1, రైతు పేట -2 , విజయ టాకీస్ అంగన్వాడీ లు ప్రీ ప్రైమరీ స్కూల్స్ లో గ్రాడ్యుయేషన్ డే వేడుకలు సిడిపిఓ. భాగ్యరేణుక ఆధ్వర్యం లో ఘనంగా జరిగాయి. ఒకటో తరగతి కి 8 మంది విద్యార్థులు ప్రమోషన్ పొందారు. ఈ కార్యక్రమంలో నందిగామ సెక్టార్ అంగన్వాడి సూపర్వైజర్ కరుణ, అంగన్వాడీ టీచర్లు డి. లక్ష్మి , బేబీ రాణి, శ్యామల, అంగన్వాడి హెల్ప ర్లు, చిన్నారులు తదితరులు పాల్గొన్నారు.

## అంతర్జాతీయ మాదకద్రవ్యాల మరియు అక్రమ రవాణా వ్యతిరేక దినోత్సవం ఏసిపి రవి కిరణ్ సీఐ. హనీష్ ఆధ్వర్యంలో




**నందిగామ /జూన్ 26 (గౌతమ్ న్యూస్):** అంతర్జాతీయ మాదకద్రవ్యాల మరియు అక్రమ రవాణా వ్యతిరేక దినోత్సవం సందర్భంగా యన్టీఆర్ జిల్లా నందిగామ పోలీస్ వారి ఆధ్వర్యంలో విద్యార్థిని



విద్యార్థులతో పట్టణంలో పురవీధుల్లో ర్యాలీగా తిరుగుతూ ప్రజలకు అవగాహన కల్పించారు నందిగామ గాంధీ సెంటర్లో పోలీసులు మహిళా పోలీసులు విద్యార్థిని విద్యార్థులతో మానవహారంగా ఏర్పడి మాదకరద్రవ్యాలు ఏ విధంగా అరికట్టాలో ఏసిపి రవికిరణ్ వివరించారు మత్తు పదార్థాలు అమ్ముతున్న సేవిస్తున్న సమాచారం వెంటనే పోలీసులకు తెలియజేయాలని వెంటనే కఠిన చర్యలు తీసుకుంటామని అన్నారు ముఖ్యంగా యువత మత్తు పదార్థాలకు బానిసలు కాకుండా ఉండాలని మత్తు పదార్థాలకు బానిసలై మంచి భవిష్యత్తును నాశనం చేసుకుంటున్నారని ఆయన అన్నారు తల్లిదండ్రులు కూడా ఎప్పటికప్పుడు పిల్లలను గమనిస్తూ ఉండాలని వారికి దిశ నిర్దేశం చేయాలని ఏసిపి. రవికిరణ్ తెలిపారు ఈ కార్యక్రమంలో ఏసిపి రవి కిరణ్ సీఐ. హనీష్ , ఎస్సై. లు ఎన్ఫోర్స్మెంట్ సిబ్బంది మహిళా పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు.

## వైవి చౌదరి జన్మదినం సందర్భంగా



**హైదరాబాద్/జూన్ 26 (గౌతమ్ న్యూస్):** వైవి చౌదరి పుట్టినరోజు సందర్భంగా 500 మందికి పైగా ఆశ్రమాల్లో అన్నదాన కార్యక్రమం యూత్ ఐకాన్ వైవి చౌదరి జన్మదిన వేడుకలు ఆయన తమ్ముడు దగడ్



ప్రేమ్ ఘనంగా నిర్వహించారు ఒక్కరోజులో 500 మందికి పైగా అన్నదాన కార్యక్రమాన్ని నిర్వహించారు కేవలం తెలంగాణలో మాత్రమే కాకుండా ఆంధ్ర కర్ణాటక రాష్ట్రాల్లో ఉన్నటువంటి ఆశ్రమాల్లో కూడా అన్నదాన కార్యక్రమాన్ని నిర్వహించారు అన్నదాన కార్యక్రమం తో పాటు పిల్లలకు పౌష్టిక ఆహారాన్ని అందజేశారు ఈ కార్యక్రమంలో ప్రేమ్ మాట్లాడుతూ సినీరంగంలో తనకంటూ ఒక ప్రత్యేక గుర్తింపు తెచ్చుకున్నటువంటి మా అన్నయ్య జన్మదిన ఇలా లా జరుపుకోవడం చాలా ఆనందంగా ఉంది మాకు ఎప్పుడు ఎలాంటి సమస్య ఉన్నా కూడా వెంట ఉండి నడిపిస్తూ మమ్మల్ని ఎంతగానో ప్రోత్సహిస్తున్నటువంటి మా అన్న ముందు ముందు ఇంకా ఎన్నో సినిమాలు చేస్తూ జీవితం లో ఏంతో ఉన్నత స్థాయికి ఎదగాలని మనస్ఫూర్తిగా కోరుకుంటూనా రాబోయే రోజుల్లో టీం వైవిసి అనే ఒక ఆర్గనైజేషన్ ద్వారా యూత్కు ఎల్లవేళలా సహాయ సహకారాలు అందిస్తూ నిరుపేద కుటుంబాలకు పేదవారికి ప్రజలకు అండగా ఉంటామని ఈ సందర్భంగా తెలియజేశారు ఈ కార్యక్రమంలో టీం వైవిసి సభ్యులు డి ఎఫ్ ఎస్ టి టీం నెంబర్స్ అభిమానులు తమ్ముళ్లు భారీ ఎత్తున తదితరులు పాల్గొన్నారు.

## మాధాకద్రవ్యాలను నిర్మూలిద్దాం నవ సమాజాన్ని నిర్మిద్దాం

### యాంటీ నేషనల్ డ్రగ్స్ డే సందర్భంగా స్పెషల్ ప్రోగ్రాం




**తిరుమలగిరి/జూన్ 26 (గౌతమ్ న్యూస్):** సూర్యాపేట జిల్లా డ్రగ్స్ రహిత సమాజాన్ని నిర్మించేందుకు ప్రతి ఒక్కరు కృషి చేయాలని, వాటికి బానిసగా మారి జీవితాలు నాశనం చేసుకోవద్దని సీఐ రఘువీర్ రెడ్డి అన్నారు. బుధవారం తిరుమలగిరి మండలం తాటిపాముల గ్రామంలో యాంటీ నేషనల్ డ్రగ్స్ డే సందర్భంగా జిల్లా ఎస్పీ ఆదేశాల మేరకు డ్రగ్స్ పై అవగాహన నిర్వహించారు. ఈ సందర్భంగా సిఐ రఘువీర్ రెడ్డి మాట్లాడుతూ డ్రగ్స్, గంజాయి, మత్తు పదార్థాలు, మద్యపానం, ధూమపానం వంటి వాటికి అలవాటు పడి వాటికి బానిసగా మారి జీవితాలు నాశనం చేసుకోవద్దని అన్నారు. డ్రగ్స్ వినియోగం విష ప్రయోగం లాంటిదని ఇది అత్యంత ప్రమాదకరం కుటుంబ వ్యవస్థలను విచ్ఛిన్నం చేస్తుంది. డ్రగ్స్ సరఫరా చేస్తున్న సంఘ విద్రోహశక్తుల చేతిలో యువత జీవితాలు చిన్న భిన్నం అవుతున్నాయి. తెలిసి తెలియని వయసులో వాటి బారినపడి జీవితాలను నాశనం చేసుకుంటున్నారు. కొందరు కావాలనే తమ అక్రమ సంపాదన కోసం యువతకు డ్రగ్స్ అంటగడుతున్నారని అన్నారు. ఈ కార్యక్రమంలో ఎస్సై సత్యనారాయణ గౌడ్, కానిస్టేబుల్ వెంకన్న, సైదులు, గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.

# మన దేశం కోసమే మన దేహం వుంది

### జిల్లా కలెక్టర్ జితేష్ వి. పాటిల్. మాదక ద్రవ్యాల రవాణా అరికట్టడంలో మన జిల్లా అగ్రస్థానంలో ఉంది. జిల్లా ఎస్పీ రోహిత్ రాజ్.



**భద్రాద్రి కొత్తగూడెం ఆర్ సి/జూన్ 26 (గౌతమ్ న్యూస్):** కొత్తగూడెం : అంతర్జాతీయ మాదక ద్రవ్యాల దుర్వినియోగం, అక్రమ రవాణా వ్యతిరేక దినోత్సవాన్ని పురస్కరించుకుని బుధవారం మహిళా శిశు సంక్షేమ శాఖ వారి ఆధ్వర్యంలో కొత్తగూడెం పోస్ట్ ఆఫీస్ సెంటర్ నుండి రైల్వే స్టేషన్ వరకు. ర్యాలీ నిర్వహణ చెపట్టారు. వివిధ ప్రభుత్వ పాఠశాలల ఉపాధ్యాయులు, బాల బాలికలు, అంగన్వాడీ కార్యకర్తలు, ఆశ వర్కర్లు, దివ్యాంగులు తో చేపట్టిన ర్యాలీలో జిల్లా కలెక్టర్ జితేష్ వి. పాటిల్, జిల్లా ఎస్పీ రోహిత్ రాజ్ పాల్గొన్నారు. ముందుగా జిల్లా కలెక్టర్ జెండా ఊపి ర్యాలీని ప్రారంభించారు. ఈ సందర్భంగా పోస్ట్ ఆఫీస్ సెంటర్లో డ్రగ్ దుర్వినియోగం మరియు అక్రమ రవాణాకు వ్యతిరేకంగా పోరాడతామని ప్రతిజ్ఞ చేశారు. అనంతరం కొత్తగూడెం రైల్వే స్టేషన్ నందు ఏర్పాటుచేసిన సభలో భద్రాద్రి కొత్తగూడెం జిల్లా కలెక్టర్ జితేష్ వి. పాటిల్ మాట్లాడుతూ కొత్తగూడెం జిల్లా అతిపెద్ద జిల్లా అని, ఇంత పెద్ద సంఖ్యలో దివ్యాంగులు, వ్రయోవృద్ధులు మరియు యువత ఇంత ఎండలో ర్యాలీలో పాల్గొనడం స్ఫూర్తి కలిగించిందని తెలిపారు. యువత దివ్యాంగులను స్ఫూర్తిగా తీసుకోవాలని తెలిపారు. తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం సంకల్పంతో డ్రగ్ రహిత సమాజమే లక్ష్యంగా ముందుకు సాగుతున్న తరుణంలో మత్తు పదార్థాలను అరికట్టేందుకు యువత, విద్యార్థులు అంతా యాంటీ డ్రగ్స్ కమిటీలో సభ్యులుగా చేరి, డ్రగ్స్ సోల్జర్స్ గా మారాలని విజ్ఞప్తి చేశారు. మాదక ద్రవ్యాల దుర్వినియోగం, అక్రమ రవాణాకు వ్యతిరేకంగా పట్టణాలు, మండలాల్లోని పాఠశాలలు, కళాశాల విద్యార్థులకు వారం రోజుల పాటు విస్తృత స్థాయి లో అవగాహన కార్యక్రమాలు, ప్రదర్శనలు, ర్యాలీలు నిర్వహిస్తున్నట్లు తెలిపారు. మన దేహం ఉన్నది మన దేశం కోసమని మాదకద్రవ్యాలు సేవించి దేహాన్ని పాడు చేసుకోవద్దని కోరారు. అనంతరం భద్రాద్రి కొత్తగూడెం జిల్లా ఎస్పీ రోహిత్ రాజ్ మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్రంలో మాదక ద్రవ్యాలు రవాణా అరికట్టడంలో భద్రాద్రి కొత్తగూడెం జిల్లా అగ్రస్థానంలో ఉందని తెలిపారు. ఎవరైనా మాదకద్రవ్యాలు అక్రమ రవాణా లేదా సేవించిన కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. ఈ ర్యాలీని విజయవంతానికి కృషి చేసిన ప్రతి ఒక్కరికి ధన్యవాదాలు తెలిపారు. ఈ కార్యక్రమంలో డీఎస్పీ రెహమాన్, ఎక్సైజ్ సూపర్డెంట్ జానయ్య, జిల్లా సంక్షేమ అధికారి వేల్పుల విజేత, కొత్తగూడెం మున్సిపల్ కమిషనర్ శేషాంజస్వామి, జిల్లా ఇంటర్మీడియట్ అధికారి సులోచన రాణి, జిల్లా అధికారులు, పోలీస్ సిబ్బంది, దివ్యాంగులు, వయోవృతులు, ట్రాన్స్ జెండర్స్, అంగన్వాడి కార్యకర్తలు, ఆశా వర్కర్లు మరియు విద్యార్థులు సంబంధిత అధికారులు తదితరులు పాల్గొన్నారు.

## ఎంపీ చామలను కలిసిన ఎన్ ఎస్ యూ ఐ సూర్యాపేట జిల్లా అధ్యక్షులు



**తిరుమలగిరి/జూన్ 26 (గౌతమ్ న్యూస్):** సూర్యాపేట జిల్లా ఢిల్లీలో భువనగిరి పార్లమెంట్ సభ్యులు గా ప్రమాణ స్వీకారం చేసిన చామల కిరణ్ కుమార్ రెడ్డి ని బుధవారం నాడు వెస్టిన్ కోర్ట్ హోటల్ లో ఎన్ ఎస్ యు ఐ సూర్యాపేట జిల్లా అధ్యక్షులు కందుకూరి అంబేద్కర్ కలిసి శుభాకాంక్షలు తెలియజేసారు. ఆయనవెంట ఎన్ ఎస్ యు ఐ జనగామ జిల్లా అధ్యక్షులు అభి గౌడ్, రాష్ట్ర ప్రధాన కార్యదర్శి వినయ్ పటేల్, రంగా రెడ్డి జిల్లా కార్యదర్శి సందీప్ యాదవ్, ఇబ్రహీంపట్నం నియోజకవర్గ అధ్యక్షులు నంద కిషోర్ తదితరులు పాల్గొన్నారు.

## నా మిత్రుడు చంద్రబాబుతో కలిసి పని చేస్తా



దిల్లీ: ప్రధానమంత్రి నరేంద్ర మోదీని బుధవారం దిల్లీలో తెదేపా ఎంపీలు మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా మోదీ వారిని అప్యాయంగా పలకరించి మాట్లాడారు. రాబోయే అయిదేళ్లూ రాష్ట్రంలో, కేంద్రంలో తెదేపా, భాజపా కలిసి పని చేస్తాయని చెప్పారు. నా మిత్రుడు చంద్రబాబు నేతృత్వంలో కలిసి పని చేస్తామని ప్రధాని అన్నారు. దేశ, రాష్ట్ర అభివృద్ధికి శాయశక్తులా కృషి చేస్తామని పేర్కొన్నారు. ఈ మేరకు మోదీ 'ఎక్స్'లో పోస్టు పెట్టారు. కేంద్రమంత్రులు రామ్మోహన్‌నాయుడు, పెమ్మసాని చంద్రశేఖర్, ఎంపీలు మాగుంట శ్రీనివాసులురెడ్డి, లావు శ్రీకృష్ణదేవరాయలు, బైరెడ్డి శబరి, వేమిరెడ్డి ప్రభాకర్‌రెడ్డి, కలిశెట్టి అప్పలనాయుడు తదితరులు ప్రధానిని కలిసిన వారిలో ఉన్నారు.

## ఎమర్జన్సీకి 50 యేళ్లు.. దేశ ప్రజలపై ఇందిరమ్మ రుద్దిన చీకటి రోజులు..

దేశానికి వెన్నుముక అయిన ప్రజాస్వామ్యంలో ఎమర్జన్సీ ఓ చీకటి అధ్యాయం. ఏడో దశకం మధ్య భాగంలో దేశ ప్రజలపై విధించిన అత్యవసర పరిస్థితి అదో పీడ కల. నెహ్రూ కాలంలో బలంగా ఉన్న కాంగ్రెస్ పార్టీ, లాల్ బహదూర్ శాస్త్రి కాలంలో కాస్త బలహీన పడింది. ఆయన మరణంతో ఏ మాత్రం పాలన అనుభవం లేని ఇందిరా గాంధీ ప్రధాన మంత్రి అయ్యారు. అప్పట్లో కొంత మంది కాంగ్రెస్ నాయకులు ఇందిరాను కీలు బొమ్మలా ఆడించి పరిపాలన చేసారు. ఆ తర్వాత విషయం తెలుసుకున్న ఇందిరా గాంధీ తనకంటూ ప్రత్యేక కోటరి ఏర్పాటు చేసుకుంది. 1971 ఎన్నికల్లో ఇందిరా గాంధీ గరిబీ హఠావో నినాదంతో ఎన్నికల్లో గెలిచింది. ఆ సందర్భంగా ఇందిరా వర్గం ఆవు - దూడ గుర్తు 1971లో అనూహ్యంగా విజయం సాధించింది. దిమ్మ దిరిగిపోయిన అపోజిషన్ పార్టీలు ఏదో మోసం జరిగిందని ఆరోపించాయి. అప్పట్లో జనసంఘ్ (ఇప్పటి భారతీయ జనతా పార్టీ పూర్వ రూపం) జాతీయ అధ్యక్షుడు బలరాజ్ మధోక్ ఇందిరా గాంధీ అప్పట్లో గవర్నమెంట్ ఉద్యోగుల చేత రష్యా నుంచి కొనుగోలు చేసిన రంగు ఇంకు వాడిందనే ఆరోపణలు చేసారు. అప్పట్లో ఎవరు ఎవరికీ ఓటేసిన మరుసటి రోజు వరకు అది మాసిపోయి.. ఇందిరా గాంధీ కాంగ్రెస్ పార్టీ గుర్తు అయిన ఆవు - దూడకే ఓటు పడేవన్నారు. అప్పటి కాంగ్రెస్ పార్టీ గుర్తు అయిన కాడి జోడెద్దులు ఉండేది. 1971లో దెబ్బ తిన్న ప్రతిపక్ష పార్టీలు 1977 లో అనేక రాష్ట్రాల్లో ఇందిరా గాంధీ పార్టీని ఓడించారు. దీని వెనక పెద్ద రీజన్ ఎమర్జన్సీ. ఈ ఎమర్జన్సీ ఇందిరా గాంధీని ఓడిపోయేలా చేసింది. 1971 పార్లమెంటు ఎన్నికల్లో రాయబరేలి నియోజకవర్గం నుంచి గెలిచిన ఇందిరా గాంధీకి అప్పట్లో




183309 ఓట్లు వచ్చాయి. ఆమెకు పోటీ నిలబడిన సోషలిస్టు పార్టీ లీడర్ రాజ్ నారాయణ్ కు 71449 ఓట్లు వచ్చాయి. ఓడిపోయిన ఆయన ఎన్నికల్లో అక్రమాలు జరిగాయని కోర్టుకు ఎక్కాడు. కోర్డు కూడా ఎన్నికల్లో అక్రమాలు జరిగాయని నిగ్గుతేల్చింది. హైకోర్టు న్యాయమూర్తి జగ్‌మోహన్ లాల్ సిన్హా ఉత్తరప్రదేశ్ స్టేట్ వర్సెస్ రాజ్ నారాయణ్ కేసులో తీర్పు నిచ్చింది. అంతేకాదు ఇందిరా గాంధీ ఎన్నిక చెల్లదని అలహాబాద్ హైకోర్టు తీర్పు నిచ్చింది. అంతేకాదు ఆమె ఆరేళ్ల పాటు ఎన్నికల్లో పోటీ చేయకూడదంటూ తీర్పు ఇచ్చింది. తీర్పు వెలుబడిన తర్వాతే ఇందిరా గాంధీ దేశ ప్రజలపై అత్యవసర పరిస్థితి విధించింది. ఇందిరా తన ప్రధాని పదవికే ప్రమాదం ఏర్పడటంతో రాజ్యాంగంలో ఉన్న అంతర్గత భద్రత చట్టం ఆర్టికల్ 352 ప్రకారం.. జూన్ 25న అర్ధరాత్రి క్యాబినేట్ ఆమోదంతో అప్పటి రాష్ట్రపతి ఫకృద్దీన్ అలీ అహ్మద్ దేశంలో అత్యయిక పరిస్థితిని విధించారు. ఈ సందర్భంగా దేశంలో ఉన్న ప్రతిపక్ష నాయకులను జైల్లో పెట్టారు. ఈ సందర్భంగా ఇందిరా గాంధీ కుమారుడు సంజయ్ గాంధీ చేసిన అరాచకాల అన్నీ ఇన్నీ కావు. ఆయన చేసిన ఘోరాల గురించి ప్రతిపక్షాలు ఇప్పటికీ ప్రస్తావిస్తూనే ఉంటాయి. 25 జూన్ 1975లో ప్రారంభమైన ఎమర్జన్సీ.. 21 మార్చి 1977 వరకు 21 నెలలు పాటు కొనసాగింది. ఎమర్జెన్సీ ఎత్తివేసిన తర్వాత 1977లో జరిగిన ఎన్నికల్లో జనతా పార్టీ తరుపున ఇందిరా గాంధీ పై పోటీ చేసిన రాజ్ నారాయణ్ అప్పట్లో ఇందిరా గాంధీని 55 వేలకు పైగా ఓట్లతో ఓటమి పాలు చేసారు. ఆ ఎన్నికల్లో రాజ్ నారాయణ్ కు 177719 ఓట్లు రాగా.. ఇందిరా గాంధీకి 122517 ఓట్లు వచ్చాయి. ఇందిరా గాంధీ తన జీవితంలో చవిచూసిన తొలి ఓటమి అదే. అప్పట్లో రాజ్ నారాయణ్ ను అందరు జెయింట్ కిల్లర్ గా అభివర్ణించారు. ఆ తర్వాత ఏర్పడిన మొరార్జీ దేశాయ్ ప్రభుత్వంలో ఆరోగ్య శాఖ మంత్రిగా బాధ్యతలు నిర్వహించారు. ఆ తర్వాత ఇందిరా గాంధీతో కలిసి మొరార్జీ దేశాయ్ ప్రభుత్వాన్ని పడగొట్టడంలో కీ రోల్ పోషించారు. ఆ తర్వాత చరణ్ సింగ్ ను ప్రధాని చేయడంలో కీ రోల్ పోషించారు. ఆ తర్వాత 1984 ఎన్నికల్లో చరణ్ సింగ్ కు వ్యతిరేకంగా ఎన్నికల్లో పోటీ చేసి ఓడిపోయారు.

# అధైర్యపడొద్దు.. అండగా ఉంటాం

వైఎస్సార్‌సీపీ అధ్యక్షుడు, మాజీ సీఎం వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి పులివెందులలో మూడవ రోజు సోమవారం కూడా బిజీబిజీగా గడిపారు. వివిధ ప్రాంతాల నుంచి క్యాంపు కార్యాలయానికి భారీగా తరలివచ్చిన పార్టీ నేతలు, కార్యకర్తలు, స్థానికులతో ఆప్యాయంగా మాట్లా డారు. ఉదయం నుంచి మధ్యాహ్నం వరకు ప్రజలతో మమేకమై వారి కష్టసుఖాలను అడిగి తెలుసుకుని వినతి పత్రాలను స్వీకరించారు.

కడప: వైఎస్సార్‌సీపీ అధ్యక్షుడు, మాజీ ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి పులివెందులలో మూడవ రోజు సోమవారం కూడా బిజీబిజీగా గడిపారు. వివిధ ప్రాంతాల నుంచి క్యాంపు కార్యాలయానికి భారీగా తరలి వచ్చిన పార్టీ నేతలు, కార్యకర్తలు, అభిమానులు, స్థానికులతో ఆప్యాయంగా మాట్లాడారు. ఉదయం నుంచి మధ్యాహ్నం వరకు ప్రజలతో మమేకమై వారి కష్టసుఖాలు అడిగి తెలుసుకున్నారు. వైఎస్ జగన్ పులివెందులలో ఉన్నారని తెలుసుకుని రాయలసీమలోని ఇతర జిల్లాల నుంచి పెద్ద సంఖ్యలో అభిమానులు, ప్రజలు తరలివచ్చారు. అందరితోనూ ఓపికగా మాట్లాడారు. పలువురు నేతలను పేరుపేరునా పలకరించి బాగోగులు అడిగి తెలుసుకున్నారు. ప్రజల నుంచి వినతి పత్రాలు స్వీకరించారు. కార్యాలయ ఆవరణలో ఎక్కడ చూసినా జనం భారీగా కనిపించారు. 'వైఎస్సార్‌సీపీ పట్ల ప్రజలకు సంపూర్ణ విశ్వాసం ఉంది. మనం చేసిన మంచి అందరికీ తెలుసు. ప్రజల గుండెల్లో ఉండిపోయింది. తప్పకుండా ప్రజలు మళ్లీ మన వైపే చూస్తారు. ఎవ్వరూ అధైర్యపడొద్దు. అండగా ఉంటాం' అని కార్యకర్తలకు ధైర్యం చెప్పారు.



పార్టీ నేతలతో మాట్లాడుతున్న వైఎస్ జగన్

రెండు కుటుంబాలకు పరామర్శ

పులివెందుల నారాయణ పాఠశాల సమీపంలోని పురుషోత్తం నగర్‌లో నివాసముంటున్న దివంగత మాజీ ఎమ్మెల్యే పురుషోత్తమరెడ్డి కుమారుడు మైఖెల్ వర్ధంతి కార్యక్రమం ఇటీవల జరిగింది. అప్పట్లో రాలేక పోయిన వైఎస్ జగన్.. కడప ఎంపీ వైఎస్ అవినాష్‌రెడ్డితో కలిసి సోమవారం ఉదయం మైఖెల్ ఇంటికి వెళ్లి కుటుంబ సభ్యులను పరామర్శించారు. మైఖెల్ సతీమణి అమూల్యారాణి, కుమారుడు వినీత్‌లను ఓదార్చారు. సమీప బంధువు నర్రెడ్డి సంగిరెడ్డి మృతి చెందారని తెలిసి మున్సిపల్ కార్యాలయం సమీపంలోని వారి ఇంటికి వెళ్లారు. వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి కోసం భారీగా తరలివచ్చిన అభిమానులు, ప్రజలు వైఎస్ జగన్‌తో పాటు ఆయన సతీమణి వైఎస్ భారతీరెడ్డి, కడప ఎంపీ వైఎస్ అవినాష్‌రెడ్డి, వైఎస్ మనోహర్‌రెడ్డిలు నివాళులర్పించారు. భౌతికకాయం వద్ద పుష్పగుచ్ఛాలు ఉంచి.. సంగిరెడ్డి భార్య సత్యవతి, కుమారులు సుధాకర్‌రెడ్డి, సునీల్‌రెడ్డిలను జగన్ దంపతులు ఓదార్చారు. ప్రగాఢ సానుభూతి తెలిపారు. ఈ కార్యక్రమంలో వైఎస్సార్‌సీపీ నాయకులతో పాటు చవ్వా సుదర్శన్‌రెడ్డి, మిట్టా కరుణాకర్ తదితరులు పాల్గొన్నారు. అనంతరం మూడు రోజుల పులివెందుల పర్యటన ముగించుకుని బెంగళూరు బయలుదేరి వెళ్లారు.

మరోసారి విషం కక్కిన ఎల్లో మీడియా

బెంగళూరు: ఆంధ్రప్రదేశ్ మాజీ ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డిపై ఎల్లో మీడియా మరోసారి అక్కసు వెళ్లగక్కింది. వైఎస్ జగన్‌పై కార్యకర్తలు ఆగ్రహంగా ఉన్నారని ఒక మార్ఫింగ్ వీడియోను వదిలారు. వైఎస్ జగన్ సోమవారం పులివెందుల పర్యటన ముగించుకుని బెంగళూరుకు చేరుకున్నారు. తమ అభిమాన నాయకుడు ఇక్కడికి వచ్చారని తెలుసుకున్న వైఎస్సార్‌సీపీ కార్యకర్తలు, అభిమానులు ఆయన నివాసం వద్దకు వందలాదిగా చేరుకున్నారు. జగన్‌తో మాట్లాడాలని, ఫొటో దిగాలని పెద్ద సంఖ్యలో యువకులు తరలి వచ్చారు. ఈ సందర్భంగా వైఎస్ జగన్ ఇంటి వద్దకు 'జై జగన్, జోహార్ వైఎస్సార్' అంటూ నినాదాలు చేస్తూ తమ అభిమానాన్ని చాటుకున్నారు. ఇందుకు సంబంధించిన వీడియో వైరల్ అయింది. ఇది గిట్టని ఎల్లో మీడియా కొద్ది గంటల్లోనే ఈ వీడియోలోని వాయిస్‌ను మార్చి 'జగన్ డౌన్ డౌన్..' అన్నారని నిస్సిగ్గుగా విషం కక్కింది. పులివెందులలో సైతం ఇదే రీతిలో దుష్ప్రచారం చేసి ఖంగుతింది. అయినా పద్ధతి మార్చుకోక బెంగళూరులోనూ అదే వైఖరి ప్రదర్శించి అభాసుపాలైంది.

## క్షీణించిన మంత్రి అతిశీ ఆరోగ్యం.. నిరసన దీక్ష విరమణ



ఢిల్లీ: ఢిల్లీ నీటి సంక్షోభాన్ని పరిష్కరించాలని చేపట్టిన నిరవధిక నిరాహారదీక్షను ఆప్ జలవనరుల శాఖ మంత్రి అతిశీ విరమించారని ఆప్ ఎంపీ సంజయ్ సింగ్ వెల్లడించారు. నిరవధిక నిరాహారదీక్ష చేపట్టిన మంత్రి అతిశీ ఆరోగ్యం క్షీణించటంతో ఆమెను ఆస్పత్రికి తరలించినట్లు తెలిపారు. అదే విధంగా హర్యానా నుంచి ఢిల్లీకి రావాల్సిన నీటి వాటాను అందించాలని ప్రధాని నరేంద్రమోదీకి లేఖ రాసినట్లు తెలిపారు. ''మంత్రి అతిశీ ఆరోగ్యం క్షీణించింది. ఆమె బీపీ లెవల్స్ పడిపోయాయి. ఎల్ఎన్‌జేపీ ఆస్పత్రి వైద్యులు వెంటనే ఆమెను ఆస్పత్రితలో చేరి చికిత్స తీసుకోవాలన్నారు. హర్యానా నుంచి ఢిల్లీకి రావాల్సిన న్యాయమైన నీటి వాటాను కేటాయించాలని ఆమె గత ఐదు రోజులుగా నిరవధిక నిరాహారదీక్షలో ఉన్నారు. ప్రస్తుతం ఆమె ఎల్ఎన్‌జేపీ ఆస్పత్రి ఐసీయూలో జాయిన్ అయ్యారు. ఆమె త్వరగా కోలుకోవాలని ప్రార్థిస్తున్నా'' అని ఆయన 'ఎక్స్'లో తెలిపారు. తీవ్ర నీటీ సంక్షోభ సమయంలో హర్యానా నుంచి ఢిల్లీకి రావాల్సిన నీటి వాటా విషయంలో ప్రధాని మోదీ జోక్యం చేసుకోవాలని డిమాండ్ చేస్తూ మంత్రి అతిశీ జూన్ 21 నుంచి నిరవధిక నిరాహారాదీక్ష చేపట్టారు. మంగళవారం ఆమె ఆరోగ్యం క్షీణించటంతో దీక్ష విరమించి హాస్పిటల్‌లో చేరారు.

## ఎంపీల సస్పెన్షన్ జరగదని ఆశిస్తున్నా: స్పీకర్‌తో అఖిలేష్




న్యూఢిల్లీ: లోక్‌సభ స్పీకర్‌గా మరోసారి ఓం బిర్లా ఎన్నికయ్యారు. కాంగ్రెస్ ఎంపీ కే సురేష్‌పై ఓం బిర్లా అత్యధిక ఓటింగ్ సాధింగా వరుసగా రెండోసారి స్పీకర్ పదవి దక్కించుకున్నారు. అనంతరం స్పీకర్ అధ్యక్షతన సమావేశాలు కొనసాగాయి. ఈ సందర్భంగా లోక్‌సభ స్పీకర్‌గా ఎన్నికైన ఓం బిర్లాకు సమాజ్‌వాదీ పార్టీ అధ్యక్షుడు అఖిలేష్ యాదవ్ అభినందనలు తెలిపారు. అదేవిధంగా గత సమావేశాల్లో జరిగిన విషయాలను ప్రస్తావిస్తూ స్పీకర్‌కు చురకలంటించారు. గతంలో ఎంపీల సస్పెన్షన్ వంటి చర్యలు సభ గౌరవాన్ని దెబ్బతీశాయని అన్నారు. ఎంపీల సస్పెన్షన్, బహిష్కరణ వంటి చర్యలు కొత్త లోక్‌సభలో జరగవని ఆశిస్తున్నట్లు పేర్కొన్నారు. 'ప్రజాప్రతినిధి గొంతు అణచివేయడం, బహిష్కరణ వంటి చర్యలు మళ్లీ జరగవని మేము ఆశిస్తున్నాము. మీ నియంత్రణ కేవలం ప్రతిపక్షంపైనే ఉంది, కానీ అది కూడా అధికార వర్గం వైపు కూడా ఉండాలి' అని అన్నారు. కాగా గత పార్లమెంట్ శీతాకాల సమావేశాల్లో రికార్డు స్థాయిలో వందకుపైగా ప్రతిపక్ష ఎంపీలపై సస్పెన్షన్ వేటు పడింది. టీఎంసీ మహువా మొయిత్రా కూడా నైతిక దుష్ప్రవర్తన కారణంగా బహిష్కరణకు గురరయ్యారు. స్పీకర్ ప్రతిపక్షాల పట్ల నిష్పక్షపాతంగా వ్యవహరిస్తారని భావిస్తున్నట్లు చెప్పారు. నిష్పాక్షకతంగా ఉండటం అనేది ఈ పదవికి గొప్ప బాధ్యత అని పేర్కొన్నారు.సభ మీ సంకేతాలపై పనిచేయాలని కానీ ఇతర మార్గాల్లో కాదని అన్నారు. స్పీకర్ తీసుకునే న్యాయమైన నిర్ణయాలకు తాము కట్టుబడి నిలబడతామని అన్నారు. ప్రజాస్వామ్య న్యాయస్థానానికి ప్రధాన న్యాయమూర్తిగా స్పీకర్ ఇక్కడ కూర్చున్నారని, పాలక వ్యవస్థను గౌరవించినట్లే ప్రతిపక్షాలను కూడా గౌరవిస్తారని ఆశిస్తున్నట్లు చెప్పారు.

## జపాన్ బాలికపై అమెరికా సైనికుడి అత్యాచారం

ఇంటర్నెట్‌డెస్క్: అమెరికా సైన్యం జపాన్ లోని ఒకినావా దీవిలో తీవ్ర వ్యతిరేకతను ఎదుర్కొంటోంది. అక్కడ ఓ బాలికపై అగ్రరాజ్య సైనికుడు అత్యాచారం చేయడంతో స్థానికులు ఆగ్రహంతో రగిలిపోతున్నారు. అతడిని అదుపులోకి తీసుకొన్న జపాన్ అధికారులు తాజాగా నేరాభియోగాలు నమోదుచేసినట్లు వెల్లడించారు. 2023 డిసెంబర్ 24న ఓ అమెరికా సైనికుడు విధి నిర్వహణ ముగించుకొన్న సమయంలో స్థానిక పార్క్‌లో జపాన్‌కు చెందిన బాలికతో మాట్లాడాలి కారులోకి రమ్మని పిలిచాడు. ఆమె అందులోకి రాగా.. తన ఇంటికి తీసుకెళ్లి అత్యాచారం చేశాడు. ఈ విషయంపై బాలిక కుటుంబం ఫిర్యాదు చేసింది. దీంతో అధికారులు సీసీటీవీ దృశ్యాల ఆధారంగా నిందితుడిని గుర్తించి ఈ ఏడాది మార్చిలో అదుపులోకి తీసుకొని నేరాభియోగాలను నమోదు చేశారు. తాజాగా ఈ విషయాన్ని జపాన్ ప్రభుత్వ ప్రతినిధి హయాషీ బహిర్గతం చేశారు. దర్యాప్తు బృందాలకు ఆ దేశ అధికారులు పూర్తిగా సహకరిస్తున్నారని చెప్పారు. స్థానిక అమెరికా రాయబారి వద్ద కూడా జపాన్ అధికారులు ఫిర్యాదు నమోదు చేశారు. ఇటువంటి ఘటనలు చోటుచేసుకోకుండా చూసుకోవాలని కోరారు. ఇలాంటివి ఇరుదేశాల మధ్య అపనమ్మకాన్ని పెంచుతాయని ఒకినావా గవర్నర్ డెన్నీ టమాకీ పేర్కొన్నారు. ప్రపంచంలో అమెరికాకు విదేశాల్లో ఉన్న అతిపెద్ద సైనిక స్థావరం ఒకినావా. రెండో ప్రపంచయుద్ధంలో జపాన్‌ను ఓడించిన తర్వాత దీనిని ఏర్పాటుచేశారు. ఇక్కడ 30,000 మందికిపైగా సిబ్బంది విధుల్లో ఉంటారు. తైవాన్‌పై చైనా దాడి చేస్తే.. ఈ స్థావరమే దానిని అడ్డుకొనేందుకు తొలుత స్పందించాల్సి ఉంటుంది. గతంలో కూడా ఇక్కడ అమెరికా సైనికులు చేసిన తప్పుడు పనులపై స్థానికులు తీవ్ర వ్యతిరేకత వ్యక్తంచేసిన సందర్భాలున్నాయి. 1955లో అమెరికా సైనిక సిబ్బంది వారాల వ్యవధిలో ఇద్దరు బాలికలపై అత్యాచారానికి పాల్పడ్డారు. వీరిలో ఒక చిన్నారి ప్రాణాలు కోల్పోయింది. దీంతో స్థానిక ప్రజలు తీవ్ర స్థాయిలో ఆందోళనలకు దిగారు. ఇక్కడ 1959లో కదాన్ ఎయిర్ బేస్‌కు చెందిన ఎఫ్-100 ఫైటర్ విమానం ఎలిమెంటరీ స్కూల్‌పై పడిపోవడంతో దాదాపు 17 మంది చనిపోగా.. 210 మంది గాయపడ్డారు. నాడు కూడా స్థానికులు తీవ్ర స్థాయిలో ఆందోళనలకు దిగారు. 1970లో ఒకినావా నగరంలో మూడువేల మంది స్థానికులకు, అమెరికా మిలటరీ పోలీసులకు మధ్య తీవ్రస్థాయిలో ఘర్షణలు జరిగాయి. అగ్రరాజ్య సైనిక వాహనం చేసిన రోడ్డు ప్రమాదమే దీనికి కారణం. 1995లో అమెరికా మెరైన్ ఒకరు 12 ఏళ్ల స్థానిక బాలికను అపహరించి.. ఆమెపై అత్యాచారం చేశాడు. ఇది అతిపెద్ద ఆందోళనలకు కారణమైంది. నిందితుడిని జపాన్‌లోనే శిక్షించాలని స్థానికులు డిమాండ్ చేశారు. 80,000 మంది నాటి ఆందోళనలో పాల్గొనడంతో అంతర్జాతీయ సమాజం దృష్టి దీనిపై పడింది.

## ఉక్రెయిన్‌లోకి అమెరికా మిలటరీ కాంట్రాక్టర్లు.. కీలక నిర్ణయం దిశగా బైడెన్ సర్కారు..!



ఇంటర్నెట్‌డెస్క్: ఉక్రెయిన్ కు సాయంగా అమెరికా కీలక నిర్ణయం తీసుకోనున్నట్లు తెలుస్తోంది. కీవ్‌కు మద్దతుగా అమెరికా మిలటరీ కాంట్రాక్టర్లను తరలించేందుకు బైడెన్ సర్కారు గ్రీన్ సిగ్నల్ ఇచ్చేలా సన్నాహాలు చేస్తోంది. దీంతో ఇప్పటి వరకు అమల్లో ఉన్న అప్రకటిత నిషేధాన్ని తొలగించనున్నట్లు సీఎన్ఎన్ కథనంలో పేర్కొంది. ఉక్రెయిన్ పాలసీకి సంబంధించి అమెరికా ప్రభుత్వం తీసుకొన్న అత్యంత కీలక నిర్ణయాల్లో ఇది కూడా ఒకటిగా నిలవనుంది. రష్యా సైన్యంపై కీవ్ ఆధిపత్యం సాధించేందుకు ఈ నిర్ణయం ఉపయోగపడుతుందని భావిస్తోంది. ఈ ప్రతిపాదనకు ఒక్కసారి ఆమోదముద్ర పడితే.. ఈ ఏడాదే అమల్లోకి రావచ్చు. దీంతో పెంటగాన్‌లోని పలు అమెరికా కంపెనీలు ఉక్రెయిన్ సైన్యానికి మద్దతుగా అక్కడ పని చేసేందుకు అనుమతి ఇవ్వనుంది. దెబ్బతిన్న ఉక్రెయిన్ ఆయుధ వ్యవస్థల మరమ్మతులు, నిర్వహణను వేగవంతం చేసే అవకాశం ఈ నిర్ణయంతో లభిస్తుంది. దాదాపు రెండేళ్లుగా బైడెన్ సర్కారు అమెరికా జాతీయులను, సైనికులను ఉక్రెయిన్ సరిహద్దుల్లోకి పంపించేందుకు తటపటాయిస్తోంది. అంతేకాదు.. తమతో అమెరికా మిలటరీ నేరుగా తలపడిందన్న భావన రష్యా వారికి కలగకూడదని ఇన్నాళ్లూ వేచి చూసింది. ముఖ్యంగా విదేశాంగశాఖ కూడా ఈ విషయంలో విముఖంగానే ఉంది. దీంతో ఇన్నాళ్లు అమెరికా ఇచ్చిన ఆయుధ వ్యవస్థలు దెబ్బతిన్న సందర్భాల్లోను వాటిని పోలాండ్, రొమానియా, లేదా సమీపంలోని ఇతర నాటో దేశాలకు తరలించాల్సి రావడంతో తీవ్ర జాప్యం చోటుచేసుకొంటోంది. ఇక అమెరికా దళాలు వీటి రిపేర్లకు ఉక్రెయిన్ సేనకు వీడియో కాల్స్ లేదా సెక్యూర్ ఫోన్ల ద్వారానే సాయం చేస్తున్నాయి. ఇటీవల కాలంలో రష్యా దళాలు క్రమంగా ముందుకుసాగడం.. ఉక్రెయిన్‌కు అందాల్సిన నిధులను కాంగ్రెస్‌లో స్యలు మొదలయ్యాయి. దీంతో ప్రభుత్వ నిధులతో పనిచేసే కాంట్రాక్టర్లను అచాలాకాలం నిలిపేయడం వంటి సమక్కడకు పంపి ఆయుధాల మరమ్మతులు చేపట్టాలనితున్నారు. దీనికి భావిస్ ఈ ఏడాది చివర్లో అమెరికా ఎఫ్-16 కీవ్‌కు చేరనుండటంతో వాటి నిర్వహణకు కూడా ఈ సిబ్బంది ఉపయోగపడనున్నారు. తమ ఆయుధాలతో రష్యా భూభాగంపై కీవ్ దాడులు చేయవచ్చని మే నెలలో బైడెన్ సర్కారు అనుమతి ఇచ్చింది. ఆ తర్వాత నెల రోజుల్లోనే మిలటరీ కాంట్రాక్టర్లను పంపే ప్రతిపాదనను పరిశీలించడం గమనార్హం. దీనిపై అమెరికా అధికారులు మాట్లాడుతూ ముందే స్పందించడం తొందరపాటవుతుందన్నారు.

# కేసీఆర్ జగన్ : అసెంబ్లీ ఎంత దూరమో...?



రెండు తెలుగు రాష్ట్రాలలో ఉన్న ఇద్దరు కీలక నేతలు, ప్రాంతీయ పార్టీల అధినేతలకు ఒకే రకమైన పరిస్థితి ఏర్పడింది. ఆ ఇద్దరూ ఎవరో కాదు బీఆర్ఎస్ అధినేత కేసీఆర్, వైసీపీ అధినేత జగన్. ఈ ఇద్దరు నేతలూ అధికారంలో ఉన్నపుడు చాలా దూకుడుగా ఉండేవారు అని చెబుతారు. తామే శాశ్వతంగా అధికారంలో ఉంటామని వారు బహుశా అనుకున్నారో ఏమో కానీ ప్రత్యర్ధులను అసలు పట్టించుకోలేదు. ప్రతిపక్షాలను ఏ మాత్రం ఖాతరు చేయలేదు పదేళ్ల పాటు సీఎంగా పనిచేసిన కేసీఆర్ ప్రతిపక్షాలను చీల్చి చెండాడారు. విపక్షం అన్నది అసెంబ్లీలో లేకుండా చేశారు. కాంగ్రెస్ టీడీపీ వైసీపీ ఇలా అన్ని పార్టీలను చీల్చి బీఆర్ఎస్ లో కలిపేసుకున్నారు. ఇక 2018లో కాస్తా ఎక్కువ సీట్లు సాధించిన కాంగ్రెస్ కి విపక్ష హోదా లేకుండా ఆ ఎమ్మెల్యేలను లాగేసుకున్నారు. అలా రాజ్యం చేసిన కేసీఆర్ అనూహ్యంగా 2023 ఎన్నికల్లో ఓటమి పాలు అయ్యారు. దాంతో ఆయన మాజీ అయ్యారు. ఇక ఆరు నెలలు అయింది మాజీ సీఎం అన్న ట్యాగ్ ని కేసీఆర్ అసలు భరించలేక పోతున్నారు అని అంటున్నారు. ఆయన అసెంబ్లీకి రావడమే మానుకున్నారు. సీఎం గా పనిచేసిన చోట విపక్షంగా ఉండడం ఏమిటి అని ఆయన ఆలోచిస్తున్నట్లుగా ఉంది. దాంతో ఆయన అసెంబ్లీ సమావేశాలకు దూరంగా ఉన్నారు. సీఎం గా రేవంత్ రెడ్డి ఉంటే ఆయనని ఫేస్ చేయడం కూడా ఇష్టం లేనట్లుగా కేసీఆర్ వైఖరి ఉంది. దాంతో అసెంబ్లీ సమావేశాలు ఉంటే కేటీఆర్ హరీష్ రావు వెళ్ళి వస్తున్నారు. వారే విపక్ష నేత పాత్ర పోషిస్తున్నారు. అలా కేసీఆర్ అసెంబ్లీకి దూరం అయిపోయారు. సీన్ కట్ చేస్తే ఏపీలో జగన్ పరిస్థితి అలాగే ఉంది. ఆయన కూడా అసెంబ్లీకి రాకూడని అన్నట్లుగా సాకులు వెతుక్కుంటున్నారు అని అంటున్నారు. ప్రతిపక్ష నేత హోదా కావాలని ఆయన కోరుతున్నారు. నిజానికి ఈ హోదా కావాలని అడిగిన పార్టీలు అయితే ఇప్పటిదాకా లేవనే అంటున్నారు. హోదా ఇవ్వడం అన్నది సంఖ్యా బలం బట్టి ఉంటుందని సభా సంప్రదాయాలు చెబుతున్నాయి. రాజ్యాంగం ఏమి చెప్పింది చట్టాలు ఏమిటి అన్నది ఎవరూ లోతుగా వెళ్లి చూడటం లేదు. అసలు దేశంలో ఏమి జరుగుతోంది, ఎక్కడ ఏ విధంగా దానిని అనుసరిస్తున్నారు అనే చూస్తున్నారు. ఆ విధంగా చూస్తే కనుక మొత్తం చట్టసభలో పదవ వంతు వచ్చిన పార్టీకే విపక్ష హోదా ఇస్తారు. అదే ఆనవాయితీగా వస్తోంది. దాంతో హోదా సంగతి పక్కన పెట్టి ప్రజా సమస్యల మీద అసెంబ్లీలో చర్చించడానికి జగన్ కి ఏమిటి అభ్యంతరం అన్న ప్రశ్నలు వస్తున్నాయి. అయితే జగన్ అసెంబ్లీలో సీఎం ప్లేస్ లో చంద్రబాబుని ఫేస్ చేయడానికి ఇబ్బంది పడుతున్నారని అంటున్నారు. 151 సీట్లతో అయిదేళ్ల పాటు ఆయన తిరుగులేని అధికారాన్ని నడిపారు. అసెంబ్లీలో వైసీపీ హవా సాగింది. ఆనాడు విపక్ష స్థానంలో ఉన్న చంద్రబాబుని వైసీపీ నేతలు దారుణంగా విమర్శించారు, అవమానించారు. అపుడు అలాంటి పరిస్థితులు జరగడం వల్లనే ఇపుడు వైసీపీ అసెంబ్లీకి వెళ్ళేందుకు ఆలోచిస్తోంది అని అంటున్నారు. అసలే 11 మంది ఎమ్మెల్యేలు దాంతో సభలో ఎలా అన్నది ఒక విషయం అయితే సభలోకి వెళ్ళేందుకు అహం అడ్డు వస్తోందని కూడా అంటున్నారు. ఇలా అక్కడ కేసీఆర్ ఇక్కడ జగన్ ఇద్దరూ కూడా తమ దూకుడు రాజకీయం తో తామే చట్ట సభలకు దూరం అవుతున్నారు అని అంటున్నారు. ప్రజా సేవకు నెగ్గామని అనుకుని ఉంటే ప్రజలే అంతిమ ప్రభువులు అని భావించి ఉంటే విపక్షాన్ని గౌరవించి ఉంటే ఈ పరిస్థితి ఉండేది కాదు కదా అని అంటున్నారు. పొరుగున ఉన్న ఒడిశా మాజీ సీఎం నవీన్ పట్నాయక్ హాయిగా విపక్షంలో కూర్చుంటారు. ఆయనను అధికార బీజేపీ కూడా గౌరవిస్తోంది. దానికి కారణం ఆయన అధికారంలో ఉన్నప్పుడు ఎక్కడా మిడిసి పడలేదు, విపక్షం గౌరవం వారికి పూర్తిగా ఇచ్చారు. అందువల్లనే ఆయనకు తిరిగి ఆ గౌరవం లభిస్తోంది. ఓడలు బళ్ళు కావడం సహజం. మరి అది తెలిసి కూడా అంతా తామే అన్నీ తామే అని అనుకోబట్టే ఈ ఇబ్బందులు అని కేసీఅర్ జగన్ లను చూసిన వారు అనుకుంటున్నారు.

# ఓం బిర్లా ఎవరు.. రాజకీయ నేపథ్యమేంటి?




ఢిల్లీ : ఓం బీర్లా.. ఇప్పుడు మీడియాలో, సోషల్ మీడియాలోఎక్కడ చూసినా ఎక్కువగా వినిపిస్తున్న, కనిపిస్తున్న పేరు. అసలు ఎవరీయన..? ఎందుకు రెండోసారి కూడా ఏరికోరి మరీ ఈయన్నే స్పీకర్‌గా కూర్చోబెట్టాల్సి వచ్చింది..?

అంతమంది సీనియర్లు.. ఎన్నికల్లో హ్యాట్రిక్, డబుల్ హ్యాట్రిక్ కొట్టిన వాళ్లుండగా బిర్లాకే మోదీ ఎందుకు ఓటేశారు..? బిర్లా పొలిటికల్ బ్యాగ్రౌండ్, వ్యక్తిగత జీవితం.. ఇలా ఎన్నో ఇంట్రెస్టింగ్ విషయాలు తెలుసుకుందాం వచ్చేయండి మరి..!

రెండోసారి..

18వ లోక్‌సభ స్పీకర్ పదవికి ఓం బిర్లా వాయిస్ ఓటు ద్వారా ఎన్నికయ్యారు. బుధవారం (జూన్ 26, 2024) జరిగిన ఎన్నికల్లో బీజేపీ నేతృత్వంలోని నేషనల్ డెమోక్రటిక్ అలయన్స్ అభ్యర్థి ఓం బిర్లా కాంగ్రెస్‌కు చెందిన కోడికున్నిల్ సురేష్ (కె సురేశ్)పై విజయం సాధించారు. ప్రధాని నరేంద్ర మోదీ ఓం బిర్లా పేరును ప్రతిపాదించగా, ప్రతిపక్షం నుంచి కె. సురేష్ పేరును ప్రతిపాదించారు. ఆ తర్వాత లోక్‌సభ స్పీకర్‌గా ఓం బిర్లాను ఎన్నుకోవాలన్న ప్రతిపాదన మూజువాణి ఓటుతో ఆమోదం పొందింది. దీంతో బిర్లా లోక్‌సభ స్పీకర్‌గా రెండోసారి ఎంపికయ్యారు. గతంలో బలరాం జాఖర్ రెండుసార్లు లోక్‌సభ స్పీకర్‌గా పనిచేశారు. చాలా మంది నాయకులు స్పీకర్ అయిన తర్వాత ఎన్నికల్లో పోటీ చేయలేదు. కానీ ఓం బిర్లా ఎన్నికల్లో గెలిచారు.

మోదీ ఈసారి కూడా

సుదీర్ఘ పార్లమెంటరీ అనుభవం లేకపోయినా గతంలో ఓం బిర్లా సభను నడిపిన తీరు ఎంతో ప్రశంసనీయమని చెప్పవచ్చు. నేతల మాటల తీరును బట్టి సభలో చర్యలు తీసుకోవడంలో కూడా ఓం బిర్లా మోదీ ప్రశంసలు దక్కించుకున్నారు. దీంతో మళ్లీ ప్రధాని మోదీ ఈసారి కూడా ఓం బిర్లావైపే మొగ్గుచూపారు. అయితే ఎవరీ ఓ బిర్లా, ఆయన నేపథ్యం ఎంటనే విషయాలను ఇప్పుడు తెలుసుకుందాం.

ఓం బిర్లా రాజకీయ జీవితం?

ఓం బిర్లా రాజస్థాన్‌లోని కోటాకు చెందినవారు. కోటా బండి లోక్‌సభ స్థానం నుంచి ఆయన మూడోసారి లోక్‌సభ ఎన్నికల్లో విజయం సాధించారు. బీజేపీపై తిరుగుబాటు చేసి కాంగ్రెస్‌లో చేరిన మాజీ ఎమ్మెల్యే ప్రహ్లాద్ గుంజన్‌పై 41,974 ఓట్ల తేడాతో విజయం సాధించారు. 2003 నుంచి ఓం బిర్లా ఏ ఎన్నికల్లోనూ ఓడిపోలేదు. 2003లో తొలిసారిగా కోటాలో అసెంబ్లీ ఎన్నికల్లో పోటీ చేసి విజయం సాధించారు. 2008లో కోటా సౌత్ స్థానం నుంచి కాంగ్రెస్ నేత శాంతి ధరివాల్‌పై విజయం సాధించారు. 2013లో కోటా సౌత్ స్థానం నుంచి మూడోసారి గెలుపొందారు.

ఇప్పటి వరకు

అయితే 2014లో తొలిసారిగా లోక్‌సభ ఎన్నికల్లో పోటీ చేసి విజయం సాధించారు. అప్పటి నుంచి ఇప్పటి వరకు అంటే 2019, 2024లో విజయం సాధిస్తు వచ్చారు. 2019లో బీజేపీ ఆయనను స్పీకర్‌గా చేయడంతో అందరూ ఆశ్చర్యపోయారు. సుదీర్ఘ పార్లమెంటరీ అనుభవం లేకపోయినా ఓం బిర్లా సభను నడిపిన తీరు ప్రశంసనీయం. ఓం బిర్లా హయాంలో ఆర్టికల్ 370 రద్దు, పౌరసత్వ సవరణ చట్టం , మూడు క్రిమినల్ చట్టాల అమలుతో సహా అనేక ముఖ్యమైన పనులు జరిగాయి. ఆయన పదవీకాలంలో లోక్‌సభ డిప్యూటీ స్పీకర్‌ను ఎన్నుకోలేదు.

ఓం బిర్లా వ్యక్తిగత జీవితం

ఓం బిర్లా 1962 నవంబర్ 23న రాజస్థాన్‌లోని కోటాలో జన్మించారు. ఆయన తండ్రి పేరు శ్రీ కృష్ణ బిర్లా, తల్లి పేరు శ్రీమతి శకుంతలా దేవి. మార్చి 11, 1991న, ఆయన డాక్టర్ అమితా బిర్లాను వివాహం చేసుకున్నాడు. వీరికి ఆకాంక్ష, అంజలి బిర్లా అనే ఇద్దరు కుమార్తెలు ఉన్నారు. ఓం బిర్లా విద్యాభ్యాసం 1986లో మహర్షి దయానంద్ సరస్వతి విశ్వవిద్యాలయం నుంచి బి.కాం డిగ్రీ పూర్తి చేశారు.

# చెప్పేందుకే నీతులు!




న్యూఢిల్లీ :18వ లోక్సభ సమావేశాలు ప్రారంభం కావడానికి ముందు ప్రధాని నరేంద్ర మోడీ ప్రతిపక్షాలకు సుద్దులు చెప్పారు. ప్రజలు బాధ్యతాయుతమైన ప్రతిపక్షాన్ని కోరుకుంటున్నారన్నారు. వారు శ్రద్ధ, ఆసక్తితో జరిగే చర్చలను ఆశిస్తున్నారే తప్ప నినాదాలు, అవాంతరాలను కాదని అంటూ, ఇప్పటికైనా ప్రతిపక్షాలు తమ తీరును మార్చుకుంటాయని, ప్రజాస్వామ్యపు హుందాతనాన్ని కాపాడాలని కోరుకుంటున్నానని తెలిపారు. గత పదేండ్లుగా తాము ప్రతిపక్షంలో కూర్చోవడంపై ప్రతిపక్షం అసంతృప్తికి గురికాకూడదని, వికసిత్ భారత్ లక్ష్యాన్ని సాధించేందుకు తన ప్రభుత్వాన్ని అనుమతించాలని కోరారు. దేశంలోని ఇరవై ఐదు కోట్ల మందిని పేదరికం నుంచి బయటపడేశానని ప్రధాని పునరుద్ఘాటించారు.

ఎన్నికలకు ముందు '400 పార్' అంటూ ఊదరగొట్టి కేవలం 240 స్థానాలకే పరిమితమైనప్పటికీ తాను సాధించింది ఘన విజయమని మోడీ చెప్పుకున్నారు. ఎన్నికల ప్రక్రియ అద్భుతంగా సాగిందని కితాబు ఇచ్చారు కానీ ఎన్నికల కమిషన్ ప్రవర్తనా నియమావళిని తుంగలో తొక్కిన విషయాన్ని దాటవేశారు. తన ఉద్దేశాలకు, విధానాలకు ప్రజలు మద్దతు పలికారని చెప్పుకొచ్చారు.

మోడీ విధానాలకు ప్రజలు మద్దతిచ్చారా?

ఎన్నికల రణక్షేత్రంలో మోడీ తన వద్ద ఉన్న ప్రతి అస్త్రాన్నీ ప్రయోగించారు. తన రాజకీయాలు, పరిపాలనపై ప్రజలు విముఖంగా ఉన్నారని ఆయనకు తెలుసు. కానీ దానిని కప్పిపుచ్చడానికి విశ్వప్రయత్నం చేశారు. రాజకీయ సమీకరణ కోసం అయోధ్య రామమందిర నిర్మాణాన్ని వాడుకున్నారు. అయినప్పటికీ ఉత్తరప్రదేశ్లో బీజేపీ చావుదెబ్బలు తిన్నది. ఆయన విధానాలనే ప్రజలు అంగీకరించి ఉంటే ఎన్నికల ప్రచారంలో అగ్నిపథ్ పథకం, నిరుద్యోగం వంటి అంశాలు కీలకం అయి ఉండేవి కావు. ఆయన ఉద్దేశాలు, విధానాలకే ప్రజలు బ్రహ్మరథం పట్టి ఉంటే రాజ్యాంగానికి ఎదురైన పెను ముప్పుపై అట్టడుగు వర్గాల ప్రజలు ఆందోళన చెంది ఉండేవారు కారు. రాజ్యాంగానికి ఎదురవుతున్న ప్రమాదంపై ప్రతిపక్షాలు చేసిన ప్రచారం ఊరూవాడా పాకిందని, అదే తమ కొంపముంచిందని బీజేపీ, దాని మిత్రపక్షాల నేతలు బాహాటంగానే చెప్పుకున్నారు.

ప్రతిపక్షానికే ప్రజల బాసట

ఎన్నికల్లో ప్రజలు ఇచ్చిన తీర్పు చాలా స్పష్టంగా ఉంది. ప్రజలు మోడీ అహాన్ని దెబ్బతీశారు. పద్ధతి మార్చుకోవాలని హెచ్చరించారు. నినాదాలు చేయడం కాదని, బాధ్యతగా వ్యవహరించాలని మోడీ చేసిన హితబోధ వాస్తవానికి ప్రతిపక్షాలకు కాదు. అది ఆయనకు, ఆయన పార్టీకే వర్తిస్తుంది. ఎందుకంటే ప్రతిపక్షాలు చట్టసభల్లో నిరుద్యోగం, ధరల పెరుగుదల, ప్రజలకు జరుగుతున్న అన్యాయాల గురించే మాట్లాడాయి తప్ప నినాదాలు చేసి సభా సమయాన్ని వృథా చేయలేదు. వాస్తవానికి ఓటర్లు ప్రతిపక్షాలకే సత్తువ కల్పించారు.

నిరుద్యోగం, ద్రవ్యోల్బణం వంటి సమస్యలను సభలో ప్రస్తావించేందుకు తగిన బలాన్ని అందించారు. పాలకుల అప్రజాస్వామిక, రాజ్యాంగ విరుద్ధమైన చర్యలను ప్రతిఘటించేందుకు కావాల్సిన శక్తిని ఇచ్చారు. రాజ్యాంగాన్ని మార్చేందుకు అవసరమైన 400 స్థానాలు ఎన్డీఏకు దక్కకుండా చేశారు. ఒక్క మాటలో చెప్పాలంటే ఓటర్లు ప్రతిపక్షాలకు ఊతమిచ్చారు. పాలక పక్షాన్ని కుదించారు.

ప్రతిపక్షాల బాధ్యత ఇదే

ఓటింగ్ ప్రక్రియపై వ్యక్తమవుతున్న అనుమానాలను నివృత్తి చేయడం ద్వారా ప్రజల్లో విశ్వాసాన్ని కల్పించాలని, ప్రవర్తనా నియమావళి ప్రాధాన్యతను గుర్తించాలని ప్రతిపక్షాలు ప్రభుత్వాన్ని డిమాండ్ చేయాల్సి ఉంది. అగ్నిపథ్ పథకం రద్దు, ఎంఎస్పీకి చట్టబద్ధత, భారత్-చైనా సరిహద్దులో యధాతథ స్థితిని కాపాడడం, ఎన్నికల బాండ్ల కుంభకోణంపై సమగ్ర విచారణ, అదానీ వ్యవహారాలపై సంయుక్త పార్లమెంటరీ కమిటీ ఏర్పాటు, దేశవ్యాప్త కులగణన, పెట్రోలియం ఉత్పత్తుల ధరల తగ్గింపు వంటి అంశాలపై కూడా ప్రభుత్వంపై ఒత్తిడి తేవాల్సిన అవసరం ఉంది.

పాలక పక్షం ఏం చేయాలి?

భారతావని ఇప్పుడు ఎన్నో సమస్యలు ఎదుర్కొంటోంది. ఇది మోడీ ఆ సమస్యల పరిష్కారం గురించి ఆలోచించాల్సిన సమయమే తప్పించి మూడోసారి గెలిచినందుకు సంబరపడాల్సిన సందర్భం కాదు. గత పదేండ్ల కాలంలో దేశంలో నిరుద్యోగం పెరిగిపోయింది. దేశంలో ఎక్కడో ఒక చోట ప్రతిరోజూ పేపర్ లీకేజీల వార్తలు విన్పిస్తూనే ఉన్నాయి. మౌలిక లక్ష్యాలను కూడా నెరవేర్చడంలో మోడీ ప్రభుత్వం దారుణంగా విఫలమైంది. నీట్ ప్రశ్నాపత్రం లీకేజీకి కాంగ్రెస్, ఆర్జేడీయే కారణమని నిందించేందుకు బీజేపీ ప్రయత్నించడం శోచనీయం. మధ్యప్రదేశ్లో వెలుగు చూసిన వ్యాపం కుంభకోణంతో పాటు బీజేపీ పాలిత రాష్ట్రాల్లో లెక్కలేనన్ని పేపర్ లీకేజీలు జరుగుతున్న విషయాన్ని ఆ పార్టీ విస్మరిస్తోంది. ప్రభుత్వం ఇకనైనా సంక్షోభ తీవ్రతను గుర్తించి చట్టసభలో దానిపై కూలంకషంగా చర్చించాల్సిన అవసరం ఉంది. ఎన్నికల కమిషనర్ల నియామక ప్రక్రియపై సుప్రీంకోర్టు ఇచ్చిన తీర్పును అంగీకరించడం ద్వారా ఈసీపై ప్రజల్లో నమ్మకాన్ని కలిగించాల్సి ఉంది. పాలక పక్షానికి చెందిన నేతలు ఎన్నికల ప్రవర్తనా నియమావళిని పదేపదే ఉల్లంఘించినప్పటికీ ప్రధాన ఎన్నికల కమిషనర్ చేష్టలుడిగి చూస్తూ ఉండిపోయారు. పైగా ప్రతిపక్ష నేతలు, విమర్శకులనే బెదిరించారు. ఆయనను అభిశంసించాల్సిన అవసరం కూడా ఉంది. బాధ్యతాయుతంగా వ్యవహరించాలని ప్రతిపక్షాలకు సుద్దులు చెబుతున్న ప్రధాని ముందుగా వారికి కొన్ని బాధ్యతలు అప్పగించాల్సి ఉంటుంది.

పదేండ్లూ.. అప్రకటిత ఎమర్జెన్సే..

మోడీ తన ప్రసంగంలో ఎమర్జెన్సీని ప్రస్తావించడం గురివింద గింజ సామెతను గుర్తుకు తెస్తోంది. అత్యవసర పరిస్థితి ప్రజాస్వామ్యానికి మచ్చ వంటిదని ఆయన చెప్పారు. యువతరం ఈ చీకటి అధ్యాయాన్ని ఎన్నటికీ మరచిపోదని, ప్రజాస్వామ్యాన్ని కాపాడతామని ప్రతిజ్ఞ తీసుకుంటుందని తెలిపారు. ఎమర్జెన్సీ నిజంగానే సంస్థాగత, వ్యక్తిగత స్వేచ్ఛను హరించింది. అది చీకటి అధ్యాయమే. కానీ ఇదే రకమైన ఆరోపణను మోడీ కూడా ఎదుర్కోవాల్సి వచ్చింది. అత్యవసర పరిస్థితికి సంబంధించిన చట్టబద్ధమైన నిబంధనలేవీ అమలు చేయకుండానే ఆయన అన్ని రకాల స్వేచ్ఛలను హరించారు. గ విమర్శకుత పదేండ్ల పాలనలో కేంద్ర దర్యాప్తు సంస్థలను, పోలీసులను దుర్వినియోగం చేశారని,లు, హక్కుల కార్యకర్తలను అరెస్టు చేశారని, మీడియాను భయపెట్టారని మోడీపై ఆరోపణలు వచ్చాయి. ఎమర్జెన్సీని విధించకుండానే రాజకీయ కక్షసాధింపు చర్యలకు ఎలా పాల్పడవచ్చో ప్రజలు చూశారు. మహారాష్ట్రలో పార్టీలను నిట్టనిలువునా చీల్చారు. లోక్సభ ఎన్నికల్లో బీజేపీకి తగినంత మెజారిటీ రాకపోవడానికి ఆ రాష్ట్రంలో తగిలిన ఎదురుదెబ్బలే ప్రధాన కారణం. అయినా ప్రజాతీర్పు నుంచి గుణపాఠం నేర్చుకునేందుకు మోడీ సిద్ధంగా లేరు.

## స్పీకర్ ఓం బిర్లాపై ప్రధాని మోదీ ప్రశంసలు..




లోక్‌సభ స్పీకర్‌గా ఓం బిర్లా వరుసగా రెండోసారి ఎన్నికయ్యారు. ఈ పదవికి ప్రధాని నరేంద్ర మోడీ తన పేరును ప్రతిపాదించారు. ఎన్డీయేలోని అన్ని భాగస్వామ్య పార్టీలు ఆయన పేరుకు మద్దతు పలికాయి. ఆ తర్వాత.. వాయిస్ ఓటు ద్వారా ఈ పదవికి ఎంపికయ్యారు. మరోవైపు.. కాంగ్రెస్ తరుపు నుంచి ఎంపి కె. సురేష్‌ను లోక్‌సభ స్పీకర్‌గా ఎన్నుకునే తీర్మానాన్ని ప్రవేశపెట్టారు. కాగా.. ముజువాణీ ఓటుతో ఓం బిర్లా గెలిచినట్లు ప్రకటించారు. దీంతో.. వరుసగా రెండోసారి స్పీకర్ గా ఓం బిర్లా ఎన్నికయ్యారు. ఈ క్రమంలో.. ప్రధాని మోడీ, ప్రతిపక్ష నేత రాహుల్ గాంధీ ఓం బిర్లాను స్పీకర్ కుర్చీలో కూర్చోపెట్టారు. ఈ సందర్భంగా ప్రధాని నరేంద్ర మోడీ ఓం బిర్లాకు శుభాకాంక్షలు తెలిపారు. అనంతరం ప్రధాని బిర్లాపై ప్రశంసలు కురిపించారు. సభ ప్రజల అంచనాలకు అనుగుణంగా ఉండేలా చూడడంలో బిర్లా ముఖ్యమైన పాత్ర పోషిస్తారని పేర్కొన్నారు. రాబోయే ఐదేళ్ల పాటు మీ మార్గదర్శకత్వం కోసం ఎదురు చూస్తున్నానని మోడీ తెలిపారు. మీ మధురమైన చిరునవ్వు సభ మొత్తాన్ని సంతోషంగా ఉంచుతుందని ప్రశంసల జల్లు కురిపించారు. మీరు రెండవసారి స్పీకర్ పదవికి ఎన్నిక కావడం గౌరవప్రదమైన విషయం అని బిర్లాను అభినందించారు. 70 ఏళ్ల స్వాతంత్ర్యంలో జరగని పనులు మీ అధ్యక్షతన ఈ సభ వల్లే సాధ్యమయ్యాయని ప్రధాని మోడీ అన్నారు. కీలక బిల్లులు మీ నాయకత్వంలో ఆమోదం పొందాయని.. ప్రజాస్వామ్య సుదీర్ఘ ప్రయాణంలో అనేక మైలురాళు వచ్చాయని తెలిపారు. 17వ లోక్‌సభ సాధించిన విజయాల గురించి దేశం గర్విస్తుందని తనకు చాలా నమ్మకం ఉందని స్పీకర్ ఓం బిర్లాపై పొగడ్తలతో ముంచెత్తారు.ఏమరోవైపు రాహుల్ గాంధీ మాట్లాడుతూ.. ప్రతిపక్షాలకు ప్రభుత్వం సహకరించాలన్నారు. ప్రభుత్వానికి ఎక్కువ రాజకీయ అధికారం ఉంది.. అలాగే ప్రతిపక్షం కూడా భారతదేశానికి ప్రాతినిధ్యం వహిస్తుందని సూచించారు. ప్రభుత్వం ప్రతిపక్షాల గొంతును అణచివేయడం అప్రజాస్వామికం.. ప్రతిపక్షం ప్రభుత్వానికి పూర్తిగా సహాయం చేస్తుందని పేర్కొన్నారు. ప్రతిపక్షాల వాణి ఎంతవరకు వినిపిస్తుందో ఈ సభలో స్పీకర్ నిర్ణయిస్తారని, అయితే రాజ్యాంగాన్ని పరిరక్షించడానికి దేశ ప్రజలు కట్టుబడి ఉన్నారని ఈ ఎన్నికలు రుజువు చేశాయన్నారు. ప్రజల మద్దతుతో మేము పార్లమెంటులో పూర్తిగా ప్రాతినిధ్యం వహిస్తామని.. వారి రాజ్యాంగ హక్కులను పరిరక్షించడానికి పోరాడుతూనే ఉంటామని రాహుల్ గాంధీ చెప్పారు.

## పట్టాదారు పాస్ పుస్తకాలపై చంద్రబాబు కీలక నిర్ణయం ! ఇకపై ఇలా..!

ఏపీలో రైతులకు ఇచ్చే పట్టాదారు పాస్ పుస్తకాలపై కొత్త కూటమి ప్రభుత్వం కీలక నిర్ణయం తీసుకుంది. ప్రస్తుతం సొంత నియోజకవర్గం కుప్పం పర్యటనలో ఉన్న ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు దీనిపై తాజా నిర్ణయం ప్రకటించారు. గత వైసీపీ ప్రభుత్వ హయాంలో జగన్ ఫొటోతో ఉన్న పట్టాదారు పాస్ పుస్తకాలపై విపక్షాలు తీవ్ర విమర్శలు చేశాయి. ఈ నేపథ్యంలో ఇకపై పట్టాదారు పాస్ పుస్తకాల విషయంలో కొత్త విధానం అమలు కానుంది. కుప్పం పర్యటనలో ఉన్న సీఎం చంద్రబాబు పట్టాదారు పాసు పుస్తకాలపై ఇవాళ కీలక ప్రకటన చేశారు. కూటమి ప్రభుత్వం అధికారంలోకి వస్తే పట్టాదారు పాసు పుస్తకాలను మారుస్తామని గతంలో ఇచ్చిన హామీకి అనుగుణంగా మార్పులు చేయబోతున్నట్లు ఆయన తెలిపారు. గతంలో వైసీపీ ప్రభుత్వ హయాంలో తొలిసారి అప్పటి సీఎం జగన్ బొమ్మతో ఈ పుస్తకాలను పంపిణీ చేశారు. దీనిపై అభ్యంతరాలు వచ్చినా అప్పట్లో పట్టించుకోలేదు. దీంతో ఇప్పుడు ఆ బొమ్మను తీసేసి రాజముద్ర పెడతామని చంద్రబాబు ప్రకటించారు. మీ తాత ముత్తాతలు సంపాదించిన భూమికి ఇచ్చే పాస్ పుస్తకంపై గత ప్రభుత్వం జగన్ బొమ్మ వేసుకుందని ప్రజలతో చంద్రబాబు వ్యాఖ్యానించారు. ఇప్పుడు భూమికి తన బొమ్మ వేసుకోవాలా అని వారిని ప్రశ్నించారు. తాను అలా వేసుకోనని, అన్ని పట్టాదారు పాస్ పుస్తకాలనూ మారుస్తానని తెలిపారు. బొమ్మ తీసేస్తానని, రాజముద్రతో మీ భూములు మీకు ఇస్తానని చంద్రబాబు హామీ ఇచ్చారు. త్వరలో ఈ మేరకు చర్యలు తీసుకుంటామని హామీ ఇచ్చారు.

## కెనడా ప్రధాని జస్టిన్ ట్రూడోకు ఎదురుదెబ్బ



ఒట్టావా: కెనడా ప్రధానమంత్రి జస్టిన్ ట్రూడోకు ఎదురుదెబ్బ తగిలింది. టొరంటో-సెయింట్.పాల్ స్థానానికి మంగళవారం జగిరిన ఉప ఎన్నికలో ట్రూడో నేృత్వంలోని లిబరల్ పార్టీ ఓటమి పాలైంది. ఈ స్థానం లిబరల్ పార్టీ కంచుకోట స్థానం. లిబరల్ పార్టీ అభ్యర్థి లెస్లీ చర్చ్.. కన్జర్వేటివ్ పార్టీ అభ్యర్థి డాన్ స్టీవర్ట్ చేతిలో ఓడిపోయారు. డాన్ స్టీవర్ట్‌కు 42 శాతం ఓట్లు రాగా, లెస్లీకి 40 శాతం ఓట్లు పడ్డాయి. టొరంటో-సెయింట్.పాల్ స్థానంలో లిబరల్ పార్టీ గత 30 ఏళ్లుగా ఆధిపత్యం ప్రదర్శిస్తోంది. 2011లో లిబరల్ పార్టీ తరఫున తక్కువ మంది ఎంపీలు గెలిచినప్పటికీ.. టొరంటో-సెయింట్.పాల్ స్థానాన్ని కైవసం చేసుకుంది. ప్రస్తుతం ఈ స్థానాన్ని కోల్పోయిన లిబరల్‌పార్టీకి మొత్తం 338 స్థానాలకు గాను 155 ఎంపీలు ఉన్నారు. వచ్చే ఏడాది దేశవ్యాప్తంగా ఎన్నికలు జరగనున్న క్రమంలో ఈ ఓటమి ట్రూడోకు పెద్ద ఎదరుదెబ్బ అని రాజకీయల విశ్లేషకులు పేర్కొంటున్నారు. టొరంటో-సెయింట్.పాల్ స్థానంలో ఓటమిపై ప్రధాని ట్రూడో స్పందించారు. 'ఇవి చాలా కష్టమైన పరిస్థితులు. అందుకే, నేను నా టీం కెనడా ప్రజల అభివృద్ధి కోసం మరింత శ్రమిస్తాం'అని అన్నారు.

## పదేళ్ల వరకు.. జగన్‌కు ప్రతిపక్ష హెూదా రాదు



పదేళ్ల వరకు వైసీపీ చీఫ్ వైఎస్ జగన్ మోహన్ రెడ్డికి ప్రతిపక్ష హెూదా రాదని ఏపీ శాసనసభ వ్యవహారాల శాఖా మంత్రి పయ్యావుల కేశవ్ అన్నారు. ఆయన విపక్ష నాయకుడిగా కూడా పనికి రాదని ప్రజలు తీర్పు ఇచ్చారని చెప్పారు. ప్రతిపక్ష హెూదా రావడానికి అర్హతలు ఏంటో ఆయన గతంలో సభలో చెప్పారని గుర్తు చేశారు. అధికారంలో ఉన్నప్పుడు ఒకలా, అధికారం పోయాక మరొకలా మాట్లాడటం ఏంటని ప్రశ్నించారు. ఓనమాలు కూడా తెలియకుండా స్పీకర్‌కు లేఖ ఎలా రాశారని మండిపడ్డారు. జగన్‌కు ప్రతిపక్ష నాయకుడి హెూదా పొందే అవకాశం లేదని మంత్రి పయ్యావుల అన్నారు. మొత్తం సభ్యుల్లో పదో వంతు సీట్లు ఉంటేనే ప్రతిపక్ష హెూదా ఇస్తారని, జగన్ ఫ్లోర్ లీడర్ మాత్రమే అని స్పష్టం చేశారు. స్పీకర్ కు లేఖ రాసి జగన్ బెదిరించే ప్రయత్నం చేశారని , తన ఖాతా పుస్తకాలతో పాటు నిబంధనలు కూడా చదవాలని సూచించారు. ప్రతిపక్ష నేతగా ఉంటే కేబినెట్ హెూదా వస్తుందని జగన్ భావిస్తున్నారని, 1984లో రాజ్యసభ ఎంపీ ఉపేందర్, 1994లో జనార్దన్ రెడ్డిలకు ప్రతిపక్ష హెూదా కాదు.. ఫ్లోర్ లీడర్ హెూదా మాత్రమే ఉందని మంత్రి పయ్యావుల కేశవ్ వివరించారు.

## జులైలో రష్యా పర్యటనకు ప్రధాని మోదీ!



ప్రధానమంత్రి నరేంద్ర మోదీ జులై నెల మొదట్లో రష్యా పర్యటనకు వెళ్లనున్నారు. జులై 8న ఈ పర్యటన ఉండవచ్చని, తేదీ ఖరారుపై ఇంకా తుది నిర్ణయం తీసుకోలేదని దౌత్య వర్గాలు మంగళవారం వెల్లడించాయి. ఈ టూర్లో ప్రధాని మోదీ.. రష్యా అధ్యక్షుడు వ్లాదిమిర్ పుతిన్‌తో పలు అంశాలపై విస్తృతస్థాయి చర్చలు జరిపే అవకాశమున్నట్లు సమాచారం. ఈ టూర్ కార్యరూపం దాల్చితే గత అయిదేళ్లలో ఇది ప్రధాని మోదీకి తొలి రష్యా పర్యటన అవుతుంది. ఇంతకు మునుపు 2019లో రష్యాలోని వ్లాడివాస్టాక్ నగరంలో జరిగిన ఆర్థిక సదస్సుకు ఆయన హాజరైన విషయం తెలిసిందే. అయితే ఈ పర్యటనకు సంబంధించి భారత్ వైపు ఇంకా ఎటువంటి అధికారిక ప్రకటన వెలువడలేదు. కానీ మోదీ, పుతిన్ల భేటీకి క్రియాశీలక సన్నాహాలను తాము అపుడే ప్రారంభించినట్లు మాస్కోలోని క్రెమ్లిన్ అధికార వర్గాలు తెలిపాయి. "భారత ప్రధాని రాకకు మేము సిద్ధమవుతున్నట్లు నేను నిర్ధరించగలను. అయితే, పర్యటన తేదీని అపుడే చెప్పలేము. ఈ విషయం ఉభయులూ తర్వాత ప్రకటిస్తారు" అని రష్యా అధ్యక్షుడి సహాయకుడు యూరి ఉషకోఫ్ మీడియాకు వివరించారు.

# మా ఆస్తులనే అమ్ముకుంటున్నాం

### హైకోర్టుకు విశాఖ ఉక్కు యాజమాన్యం నివేదన.. ఇప్పటికే బిడ్డర్లు కొంత మొత్తం చెల్లించారు స్టేటస్ కో వల్ల విక్రయాల ప్రక్రియ ఆగిపోయింది.. ఉత్తర్వులు సవరించాలని అభ్యర్థన కౌంటర్లు దాఖలు చేయాలని పిటిషనర్లు, కేంద్రానికి కోర్టు ఆదేశం విచారణ వచ్చే వారానికి వాయిదా విశాఖ స్టీల్ ప్లాంట్‌ను అమ్మడం లేదు మా పెట్టుబడులను మాత్రమే ఉపసంహరిస్తున్నామన్న కేంద్రం



అమరావతి: విశాఖ స్టీల్ ప్లాంట్‌కు చెందిన భూములు, ఇతర ఆస్తుల విక్రయాల విషయంలో యథాతథస్థితి (స్టేటస్ కో) కొనసాగించాలని కేంద్ర ప్రభుత్వాన్ని ఆదేశిస్తూ గతంలో ఇచ్చిన మధ్యంతర ఉత్తర్వులను సవరించాలని విశాఖ ఉక్కు యాజమాన్యం (ఆర్ఐఎన్ఎల్) మంగళవారం హైకోర్టును కోరింది. స్టీల్ ప్లాంట్ ఆర్థిక అవసరాల నిమిత్తం సొంత ఆస్తులను విక్రయించుకునే హక్కు తమకు ఉందని, స్టేటస్ కో ఉత్తర్వుల వల్ల విక్రయాల ప్రక్రియ నిలిచిపోయిందని ఆర్ఐఎన్ఎల్ తరఫు సీనియర్ న్యాయవాది శ్రీనివాస్ నివేదించారు. విశాఖ ఉక్కు కర్మాగారం కోసం తాము సొంతంగా ఏపీఐఐసీ, హౌసింగ్ బోర్డు నుంచి భూములు కొన్నామని, కేంద్ర ప్రభుత్వం కూడా భూ సేకరణ ద్వారా పెద్ద మొత్తంలో భూములు సేకరించిందని తెలిపారు. కేంద్రం సేకరించిన భూముల జోలికి తాము వెళ్లడం లేదని, తాము కొనుగోలు చేసిన 24.99 ఎకరాల భూమినే అమ్ముకుంటున్నామని పేర్కొన్నారు. భూముల విక్రయానికి వేలం ప్రక్రియ కూడా మొదలైందని, 170 మంది బిడ్డర్లు పాల్గొనగా 72 మందిని హెచ్-1 బిడ్డర్లుగా ప్రకటించినట్లు చెప్పారు. హెచ్-1 బిడ్డర్ల నుంచి రూ.243 కోట్లు రావాల్సి ఉండగా, రూ.45 కోట్లు ఇప్పటికే జమ చేశారన్నారు. స్టేటస్ కో ఉత్తర్వుల వల్ల మిగిలిన మొత్తాన్ని జమ చేయకుండా నిలిపివేయడంతో తాము తీవ్రంగా నష్టపోతున్నామన్నారు. స్టేటస్ కో ఉత్తర్వుల విషయంలో స్పష్టత కోసం హైకోర్టులో దాఖలు చేసిన అనుబంధ పిటిషన్‌ను పరిగణనలోకి తీసుకోవాలని అభ్యర్థించారు. అనుబంధ పిటిషన్‌లో కోరిన విధంగా స్టేటస్ కో ఉత్తర్వులను సవరించడం వల్ల ఎవరికీ ఎలాంటి నష్టం వాటిల్లే అవకాశం లేదన్నారు. ఈ వాదనలను పరిగణనలోకి తీసుకున్న హైకోర్టు స్టేటస్ కో ఉత్తర్వుల సవరణ కోసం ఆర్ఐఎన్ఎల్ అనుబంధ పిటిషన్‌పై కౌంటర్లు దాఖలు చేయాలని పిటిషనర్లందరినీ ఆదేశిస్తూ తదుపరి విచారణను వచ్చే మంగళవారానికి వాయిదా వేసింది. ఈ మేరకు న్యాయమూర్తులు జస్టిస్ ఉప్మాక దుర్గా ప్రసాదరావు, జస్టిస్ జగడం సుమతి ధర్మాసనం ఉత్తర్వులు జారీ చేసింది.

### ప్రైవేటీకరణపై ప్రజా ప్రయోజన వ్యాజ్యాలు..

విశాఖ ఉక్కు కర్మాగారం ప్రైవేటీకరణ నిమిత్తం కేంద్ర ప్రభుత్వం తీసుకున్న నిర్ణయాన్ని సవాల్ చేస్తూ మాజీ ఐపీఎస్ జేడీ లక్ష్మీనారాయణ హైకోర్టులో ప్రజా ప్రయోజన వ్యాజ్యం (పిల్) దాఖలు చేసిన విషయం తెలిసిందే. ప్రజాశాంతి పార్టీ అధ్యక్షుడు కేఏ పాల్‌తో పాటు సువర్ణరాజు అనే వ్యక్తి కూడా వేర్వేరుగా పిల్స్ దాఖలు చేశారు. స్టీల్ ప్లాంట్ ప్రైవేటీకరణను వ్యతిరేకిస్తూ పలువురు హైకోర్టులో పిటిషన్లు దాఖలు చేశారు.

### అమ్మకం కాదు.. పెట్టుబడుల ఉపసంహరణ

కేంద్ర ప్రభుత్వం తరఫున అదనపు సొలిసిటర్ జనరల్ (ఏఎస్‌జీ) బి.నరసింహశర్మ వాదనలు వినిపించారు. విశాఖ ఉక్కు కర్మాగారం కోసం భూ సేకరణ ద్వారా 21 వేల ఎకరాలు సేకరించామన్నారు. ఇవి కేంద్ర ప్రభుత్వానికి చెందుతాయన్నారు. మిగిలిన భూములు ఆర్ఐఎన్ఎల్‌కే చెందుతాయన్నారు. అసలు తాము విశాఖ ఉక్కు కర్మాగారాన్ని అమ్మడం లేదని, కేంద్ర ప్రభుత్వానికి ఉన్న 100 శాతం పెట్టుబడులను ఉపసంహరిస్తున్నామని తెలిపారు. ఇదే రీతిలో దేశవ్యాప్తంగా 8 యూనిట్లల్లో పెట్టుబడులను ఉపసంహరిస్తున్నామన్నారు. ఆర్ఐఎన్ఎల్ ఆస్తులతో తమకు సంబంధం లేదన్నారు. వాళ్ల ఆస్తులను వాళ్లు అమ్ముకోవచ్చునన్నారు.

# ఎమ్మెల్యేలు పార్టీ మారితే నష్టమేమీ లేదు



హైదరాబాద్: ఎన్నికల హామీల అమలులో రేవంత్ ప్రభుత్వం విఫలమైందని, భవిష్యత్‌లో బీఆర్ఎస్‌కు మళ్లీ మంచిరోజులు వస్తాయని ఆ పార్టీ అధ్యక్షుడు, మాజీ సీఎం కేసీఆర్ పార్టీ ఎమ్మె ల్యేలకు భరోసా ఇచ్చారు. మాజీ స్పీకర్ పోచారం శ్రీనివాస్‌రెడ్డి పార్టీ మారడాన్ని పట్టించుకోవా ల్సిన అవసరం లేదని వ్యాఖ్యానించారు. తెలంగాణ ఉద్యమ సమయంలోనూ బీఆర్ఎస్ ఎమ్మె ల్యేలను కాంగ్రెస్ పార్టీ చేర్చుకొని ఉద్యమస్ఫూర్తి ని దెబ్బతీసేందుకు ప్రయత్నించినా వెనుకంజ వేయలేదన్నారు. పార్టీ ఫిరాయింపు వ్యవహారం చర్చనీయాంశంగా మారిన నేపథ్యంలో బీఆర్ ఎస్‌కు చెందిన పలువురు శాసనసభ్యు లు, శాసన మండలి సభ్యులు మంగళవారం కేసీఆర్‌తో భేటీ అయ్యారు. ఎర్రవల్లి నివాసంలో జరిగిన ఈ భేటీ లో గ్రేటర్ హైదరాబాద్ పరిధిలోని అరడజను మంది ఎమ్మెల్యేలు ఉండటం ప్రాధాన్యం సంతరించుకుంది. ఈ భేటీలో రాష్ట్రంలో తాజా రాజకీయ పరిణామాలపై కేసీఆర్ చర్చించారు. కాంగ్రెస్ ప్రభుత్వం వైఫల్యం, క్షీణించిన శాంతిభద్రతలు వంటి అంశాలు కూడా ప్రస్తావనకు వచ్చాయి. రాష్ట్ర ఏర్పాటు ద్వారా అనుభవం కలిగిన నేతలను పునర్నిర్మాణంలో భాగస్వాము లు చేయాలనే లక్ష్యంతోనే కొందరిని బీఆర్ ఎస్‌లో గతంలో చేర్చుకున్నట్టు కేసీఆర్ చెప్పారు. అధికారం కేంద్రంగా పరిభ్రమించే వ్యక్తులు కొందరు అన్నిచోట్లా ఉంటారని, అలాంటి వారిని సీరియస్‌గా తీసుకోవాల్సిన అవసరం లేదని చెప్పినట్టు సమాచారం. పార్టీ వెంట నడిచే వారికి ఉజ్వల భవిష్యత్ ఉంటుందని కేసీ ఆర్ భరోసా ఇచ్చినట్టు భేటీలో పాల్గొన్న నేతలు వెల్లడించారు.

### నగర ఎమ్మెల్యేల భేటీకి ప్రాధాన్యం

ఎర్రవల్లిలో కేసీఆర్‌ను కలిసిన వారిలో మాజీ మంత్రులు, బీఆర్ఎస్ ఎమ్మెల్యేలు హరీశ్‌రావు, వేముల ప్రశాంత్‌రెడ్డితోపాటు పలువురు పార్టీ ఎమ్మెల్యేలు, ఎమ్మెల్సీలు ఇతర నేతలున్నారు. గ్రేటర్ హైదరాబాద్ పరిధిలో ఖైరతాబాద్ ఎమ్మె ల్యే దానం నాగేందర్ కాంగ్రెస్‌లో చేరిన నేపథ్యంలో మరికొందరు బీఆర్ఎస్ ఎమ్మెల్యేలు కూడా అదే తోవ పడుతున్నారనే ప్రచారం జరు గుతోంది. ఈ నేపథ్యంలో గ్రేటర్ పరిధిలోని ఎమ్మెల్యే లు కేసీఆర్‌తో భేటీ కావడం ప్రాధాన్యం సంతరించుకుంది. కేసీఆర్‌ను కలిసిన గ్రేటర్ ఎమ్మెల్యేల్లో అరికెపూడి గాంధీ (శేరిలింగంపల్లి), మాగంటి గోపీనాథ్ (జూబ్లీహిల్స్), మాధవరం కృష్ణారావు (కూకట్‌పల్లి), ముఠా గోపాల్ (ముషీరాబాద్), ప్రకాశ్‌గౌడ్ (రాజేంద్రనగర్), కేపీ.వివేకానంద (కుత్బుల్లాపూర్) ఉన్నారు. వీరితోపాటు ఎమ్మె ల్సీలు శేరి సుభాష్‌రెడ్డి, దండె విఠల్, మాజీ ఎమ్మెల్యే జోగు రామన్న, పార్టీ నేతలు క్యామ మల్లేశ్, రావుల శ్రీధర్‌రెడ్డి కూడా కేసీఆర్‌ను కలి శారు. కేసీఆర్‌తో భేటీ అధికారిక సమావేశం కాదని బీఆర్ఎస్ వర్గాలు వెల్లడించాయి. బుధ వారం కూడా పలువురు ఎమ్మెల్యేలు, ఎమ్మెల్సీలు కేసీఆర్‌తో భేటీ అయ్యే అవకాశముంది. రెండు రోజులుగా కేసీఆర్‌ను కలిసేందుకు వందల మంది నాయకులు, కార్యకర్తలు తరలివస్తుండటంతో ఎర్రవల్లి నివాసం వద్ద సందడి నెలకొంది.

### కౌశిక్ హరికి అభినందనలు

ఇటీవల రామగుండం కేశోరాం సిమెంట్స్ ఫ్యాక్ట రీ కాంట్రాక్ట్ లేబర్ యూనియన్ ఎన్నికల్లో బీఆర్ ఎస్ ప్యానెల్ విజయం సాధించింది. ఈ నేపథ్యంలో కార్మిక సంఘంనేత కౌశిక్ హరి కుటుంబ సమేతంగా ఎర్రవల్లి నివాసంలో కేసీ ఆర్‌ను కలిశారు. కౌశిక్ హరిని కేసీఆర్‌తోపాటు కేటీఆర్, హరీశ్‌రావులు కూడా అభినందించారు.

### కేసీఆర్‌కు ఊరట రైల్‌రోకో కేసు దర్యాప్తును నిలిపివేసిన హైకోర్టు

హైదరాబాద్: మాజీ ముఖ్యమంత్రి, బీఆర్ఎస్ అధినేత కె.చంద్రశేఖర్‌రావుకు హై కోర్టులో ఊరట లభించింది. ఆయనను నిందితుడిగా చేర్చిన మౌలాలి రైల్‌రోకో కేసులో దర్యాప్తును నిలిపివేసింది. తదుపరి విచారణ వరకు దర్యాప్తుపై స్టే విధించింది. పోలీసుల కు నోటీసులు జారీ చేసిన జస్టిస్ బి.విజయ్ సేన్‌రెడ్డి తదుపరి విచారణలోగా కౌంటర్ దాఖలు చేయాలని ఆదేశాలు జారీ చేశారు. విచారణను జులై 23 కు వాయిదా వేశారు. 2011లో తనపై నమోదైన రైల్‌రోకో కేసును కొట్టివేయాలని, ఎలాంటి ఆధారాలు లేకు న్నా తనను నిందితుల జాబితాలో చేర్చారంటూ కేసీఆర్ హైకోర్టులో పిటిషన్ దాఖలు చేశారు. 'తెలంగాణ ప్రత్యేక రాష్ట్ర ఏర్పాటు ఉద్యమంలో భాగంగా 2011లో మౌలాలి రైల్వేస్టేషన్‌లో జరిగే రైల్‌రోకోలో పాల్గొనా ల ని ఉద్యమకారులను నేను, ప్రొఫెసర్ కోదండరామ్ పురిగొల్పినట్లు పేర్కొంటూ కేసు నమోదు చేశారు. స్వరాష్ట్ర పోరాటంలో నేను, కోదండరామ్‌లు తమకు పిలుపునిచ్చారన్న సాక్షుల మౌఖిక వాంగ్మూలం తప్ప పోలీసుల వద్ద ఎలాంటి ఆధారాలు లేవు. నేను ఆ రైల్ రోకోలో పాల్గొనలేదు. ఆధారాలు లేకుండా నిందితుల జాబితాలో నా పేరు చేర్చారు. కనుక ఈ కేసు కొట్టివేయాలి' అని కేసీఆర్ పిటిషన్‌లో పేర్కొన్నారు. ఈ పిటిషన్‌పై మంగళవారం విచారణ చేపట్టిన జస్టిస్ విజయ్ సేన్ రెడ్డి వాదనల సందర్భంగా.. కేసీఆర్ రైల్ రోకోలో పాల్గొన్నట్లు చార్జిషీట్‌లో పేర్కొనలే దు కదా అని అన్నారు. ఆధారాలు లేకుండా కేసు నమోదు చేయడం సరికాదని చెప్పారు.

# ముంచేసిన 'మై క్వీన్'

### ప్రకాశం జిల్లాలో మనీ సర్క్యులేషన్ స్కీమ్ ప్రైవేటు ఉపాధ్యాయులు, చిరు వ్యాపారులే లక్ష్యం రూ.100 కడితే రూ.700 చెల్లిస్తామంటూ బడా మోసం నాలుగైదు రోజుల నుంచి చెల్లింపులు నిలిపివేత



మార్కాపురం: ప్రకాశం జిల్లా మార్కాపురంలో మనీ సర్క్యులేషన్ స్కీమ్ ముంచేసింది. ఒక్క రూపాయి కడితే ఏడు రూపాయలు, రూ.100 కడితే రూ.700 చెల్లిస్తామంటూ వల విసిరి బాధితులకు శఠగోపం పెట్టింది. ప్రైవేటు ఉపాధ్యాయులు, యువత, చిరు వ్యాపారులు, సాధారణ ప్రజలు భారీ ఆదాయం వస్తుందనే ఆశతో ఈ మనీ సర్క్యులేషన్ స్కీమ్‌లో పెద్ద ఎత్తున పెట్టుబడులు పెట్టారు. మొదట్లో వారికి బాగానే డబ్బులు వచ్చాయి. అయితే నాలుగు రోజుల నుంచి కొంతమందికి డబ్బులు రాకపోవడంతో విషయం బయటకు వచ్చింది. ఈ మనీ సర్క్యులేషన్ స్కీమ్ యజమాని ఎక్కడుంటాడో తెలీదు.. చెన్నై కేంద్రంగా అంతా కేవలం ఆన్‌లైన్ ద్వారానే నగదు చెల్లింపులు జరుగుతున్నాయి. ప్రకాశం జిల్లాలో ఒక్క మార్కాపురంలోనే కాకుండా పెద్దారవీడు, తర్లుపాడు, పెద్ద దోర్నాల, త్రిపురాంతకం, యర్రగొండపాలెం తదితర మండలాలకు కూడా ఈ చైన్ లింకు స్కీమ్ విస్తరించినట్టు సమాచారం.

### మై క్వీన్ యాప్ లింక్ పంపి..

ఒక్క రూపాయి కడితే మరుసటి రోజు రూ.7 అకౌంట్లో జమయ్యేలా మనీ సర్క్యులేషన్ స్కీమ్‌ను రూపొందించారు. ఈ చైన్ సిస్టమ్‌లో భాగంగా మొదట డబ్బులు చెల్లించిన వ్యక్తికి 'మై క్వీన్' యాప్ లింక్ పంపుతారు. ఆ వ్యక్తి మరో కొంత మందిని చేర్పిస్తే వారికి కూడా లింక్‌ను షేర్ చేస్తారు. ఇందులో బ్యాంక్ అకౌంట్ వివరాలు అప్‌లోడ్ చేయాలి. రూ.100 ఈ రోజు చెల్లిస్తే 24 గంటలు గడిచాక నగదు చెల్లించిన వ్యక్తి ఖాతాలో రూ.700 జమవుతాయి. దీంతో 24 గంటల్లోనే తాము కట్టిన దానికి 7 రెట్లు ఆదాయం రావడంతో ఈ యాప్ పట్ల ప్రజలు ఆకర్షితులవుతున్నారు. దీంతో ఒక్క మార్కాపురం పట్టణంలోనే 8 నుంచి 10 వేల మంది సభ్యులుగా చేరి సుమారు రూ.5 కోట్ల వరకూ పెట్టుబడి పెట్టినట్టు తెలిసింది. గతంలో ఇలాంటి స్కీమ్‌ల విషయంలో మోసపోయినా ప్రజలు లెక్కచేయడం లేదు. త్వరగా డబ్బులు సంపాదించవచ్చనే ఆశతో అధిక వడ్డీలకు అప్పులు తెచ్చి మరీ మై క్వీన్ యాప్‌లో పెట్టుబడులు పెడుతున్నారు. నెల రోజుల్లోనే లక్షాధికారులు కావాలనే దురాశ వారిని తెగించేలా చేస్తోంది. ఈ క్రమంలో కొంతమందికి కొన్ని రోజుల నుంచి నగదు చెల్లింపులు కావడంలేదని తెలుస్తోంది. ఈ విషయమై మార్కాపురం సీఐ ఆవుల వెంకటేశ్వర్లును వివరణ కోరగా ఇప్పటివరకూ ఎటువంటి ఫిర్యాదు అందలేదని తెలిపారు. ప్రజలెవరూ ఇలాంటి మనీ సర్క్యులేషన్ స్కీమ్‌ల్లో పెట్టుబడులు పెట్టి మోసపోవద్దని హెచ్చరించారు.

గౌతమ్ న్యూస్
తెలుగు దిన పత్రిక



# భయపెడుతున్న నాసా వీడియో.. మానవాళికి భవిష్యత్తులో ముప్పు తప్పదా



ప్రస్తుతం ప్రపంచం ఎదుర్కొంటున్న అతిపెద్ద సమస్యల్లో ఒకటి వాతావరణ మార్పులు. పారిశ్రామికీకరణతో పర్యావరణంపై ప్రతికూల ప్రభావం పడుతోంది. అయితే మనుషులు చేసే కార్యకలాపాలు కూడా ఇందుకు ఒక కారణమని పర్యావరణ శాస్త్రవేత్తలు చెబుతున్నారు. తాజాగా నేషనల్ ఏరోనాటిక్స్ అండ్ స్పేస్ అడ్మినిస్ట్రేషన్ కూడా ఇదే విషయాన్ని స్పష్టం చేసింది. క్లైమేట్ ఛేంజ్‌పై మనుషుల ప్రభావం ఎక్కువగా ఉందని వెల్లడించింది. భూమిపై మనం చేసే పనుల కారణంగా సముద్రాలు వేడెక్కుతున్నాయని నాసా గుర్తించింది. ఫలితంగా భవిష్యత్తులో భయంకరమైన మార్పులు రావచ్చని హెచ్చరించింది. నాసా క్లైమేట్ ఛేంజ్ విభాగం ఇన్‌స్టాగ్రాంలో తాజాగా ఓ పోస్ట్ చేసింది. మానవుల కార్యకలపాల వల్ల సముద్ర ఉపరితలంపై ఎలాంటి ప్రభావం ఉంటుందనే విషయంపై ఓ గ్రాఫిక్ వీడియోను రిలీజ్ చేసింది. ఆయా భౌగోళిక ప్రాంతాల్లో సముద్ర వాతావరణం ఎలా మారుతుందో ఇందులో వివరించింది. ఈ వీడియోను బట్టి చూస్తే కొన్ని ప్రాంతాల్లో సముద్ర ఉపరితల వాతావరణం సాధారణంగా ఉంది. ఈ విషయాన్ని బ్లూ, గ్రీన్ రంగుల్లో గమనించవచ్చు. మరికొన్ని ప్రాంతాల్లో సముద్ర ఉపరితలం ఎర్రగా, నారింజ, పసుపు రంగుల్లో కనిపించింది. ఆయా ప్రాంతాల్లో సముద్ర ఉపరితల వాతావరణం వేడిగా ఉందని ఈ రంగులు తెలియజేస్తున్నాయి. ఈ వీడియో పోస్ట్ చేస్తూ 'మన సముద్రం మారుతోంది' అంటూ క్యాప్షన్ ఇచ్చింది. భూభాగంలో దాదాపు 70 శాతం నీరు ఆక్రమించి ఉన్నందున, భూ వాతావరణంపై సముద్రాలు కీలక పాత్ర పోషిస్తాయి. మానవుల చర్యల వల్ల గ్రీన్‌హౌస్ ఉద్గారాలు పెరిగిపోతున్నాయి. దీని ఫలితంగా మన కళ్లముందే సముద్రంలో మార్పులు జరుగుతున్నాయని నాసా తెలిపింది.

# ఢిల్లీ లిక్కర్ స్కామ్.. కేజ్రీవాల్‌ను అరెస్ట్ చేసిన సీబీఐ



ఎక్సైజ్ పాలసీ కుంభకోణం కేసులో ఢిల్లీ ముఖ్యమంత్రి అరవింద్ కేజ్రీవాల్‌ను సీబీఐ బుధవారం రోస్ అవెన్యూ కోర్టులో హాజరుపరిచింది. ఇక్కడి నుంచి కోర్టు అనుమతి తర్వాత అరవింద్ కేజ్రీవాల్‌ను సీబీఐ అరెస్ట్ చేసింది. కోర్టు విచారణ సందర్భంగా అరవింద్ కేజ్రీవాల్ షుగర్ లెవెల్ పడిపోయింది. ఆ తర్వాత టీ, బిస్కెట్లు తినిపించేందుకు కోర్టు గది నుంచి బయటకు తీసుకొచ్చారు. ఈ సమయంలో కేజ్రీవాల్‌తో పాటు ఆయన సతీమణి సునీతా కేజ్రీవాల్ కూడా ఉన్నారు. CBI అరెస్టు చేసిన తర్వాత కేజ్రీవాల్.. రోస్ అవెన్యూ కోర్టు బెయిల్ ఆర్డర్‌పై స్టే విధించిన హైకోర్టు నిర్ణయాన్ని సవాలు చేస్తూ సుప్రీంకోర్టులో వేసిన పిటిషన్‌ను ఉపసంహరించుకున్నారు. సీబీఐ అరెస్ట్‌పై కేజ్రీవాల్ తరపు న్యాయవాది ప్రశ్నలు సంధిస్తూ.. సీబీఐ పక్షపాత ధోరణితో వ్యవహరించిందని అన్నారు. గతేడాది ఏప్రిల్‌లో కేజ్రీవాల్‌ను సీబీఐ తొమ్మిది గంటలపాటు విచారించినందున సీబీఐ అరెస్టు నిర్ణయంపై కేజ్రీవాల్ తరపు న్యాయవాది విక్రమ్ చౌదరి అభ్యంతరం వ్యక్తం చేశారు. అంతకుముందు సీబీఐ మంగళవారం తీహార్ జైలుకు చేరుకుని సీఎం అరవింద్ కేజ్రీవాల్‌ను సుమారు మూడు గంటల పాటు విస్తృతంగా విచారించింది. గోవా ఎన్నికల్లో వినియోగించిన డబ్బు సహా 50కి పైగా ప్రశ్నలు అడిగారు. 10 మంది సభ్యులతో కూడిన సీబీఐ బృందం ఉదయం తీహార్ జైలుకు చేరుకుందని విశ్వసనీయ వర్గాలు తెలిపాయి. చాలా ప్రశ్నలకు కేజ్రీవాల్ స్పష్టంగా సమాధానం చెప్పలేకపోయారని సమాచారం.

# స్పీకర్ 'ఎమర్జెన్సీ' వ్యాఖ్యలతో లోక్‌సభలో దుమారం



ఢిల్లీ: స్పీకర్ ఎన్నిక జరిగిన కాసేపటికే లోక్‌సభలో ఇవాళ గందరగోళం నెలకొంది. స్పీకర్‌గా తిరిగి ఎన్నికైన ఓం బిర్లా సభలో ఎమర్జెన్సీ వ్యాఖ్యలు చేశారు. దీంతో ఒక్కసారిగా సభలో దుమారం రేగింది. బుధవారం ఉదయం మూజువాణీ ఓటింగ్ ద్వారా ఇండియా కూటమి అభ్యర్థి సురేష్‌పై ఎన్డీయే అభ్యర్థి ఓం బిర్లా గెలిచి.. స్పీకర్‌గా ఎన్నికయ్యారు. అనంతరం ఆయనకు అధికార, విపక్ష కూటమి నేతలు శుభాకాంక్షలు తెలిపారు. 18వ లోక్‌సభ స్పీకర్‌గా ఓం బిర్లా తొలి ప్రసంగం చేస్తూ.. ఎమర్జెన్సీ పాలనను ప్రస్తావించారు. ఎమర్జెన్సీ పాలన చీకటి రోజులని వ్యాఖ్యానించారు. ఈ వ్యాఖ్యలతో విపక్ష సభ్యులు తీవ్ర అభ్యంతరం వ్యక్తం చేశారు. అదే సమయంలో అధికార పక్ష సభ్యులు సైతం పోటీగా నినాదాలు చేశారు. దీంతో లోక్‌సభ ఒక్కసారిగా హోరెత్తిపోయింది. ఈ నేపథ్యంలో స్పీకర్ ఓం బిర్లా లోక్‌సభను రేపటికి వాయిదా వేశారు. తిరిగి రేపు( జూన్ 27) ఉదయం 11 గంటలకు ప్రారంభం కానుంది. రేపు రాష్ట్రపతి ప్రసంగంతో పార్లమెంట్ సమావేశాలు ముగుస్తాయి.ు

# దోడాలో ఎన్‌కౌంటర్.. ఇద్దరు ఉగ్రవాదుల హతం..



జమ్మూ కాశ్మీర్‌లో మరోసారి ఎన్‌కౌంటర్ చోటు చేసుకుంది. ఉగ్రవాదులు, భద్రతా బలగాలకు మధ్య బుధవారం ఉదయం కాల్పులు చోటు చేసుకున్నాయి. దోడా జిల్లాలోని అటవీ ప్రాంతంలో ఎన్‌కౌంటర్ జరిగింది. ఇద్దరు ఉగ్రవాదుల్ని భద్రతా బలగాలు హతమార్చాయి. జూన్ 11–12 తేదీల్లో జమ్మూలోని రియాసి, దోడా, కథువా జిల్లాల ఉగ్రవాద ఘటనల తర్వాత భద్రతా బలగాలు భారీ సెర్చ్ ఆపరేషన్ చేపట్టాయి. దాడులు చేసి దట్టమైన అడవుల్లో, కొండలు, గుహల్లో దాక్కుంటున్న ఉగ్రవాదుల కోసం భారీ ఆపరేషన్ చేపట్టారు. బుధవారం దోడా జిల్లాలో గండోహ్ ప్రాంతంలోని బజాద్ గ్రామంలో కాల్పులు ప్రారంభమయ్యాయి. జూన్ 11న దోడా జిల్లాలోని చటర్ గల్ల వద్ద ఆర్మీ, పోలీస్ జాయింట్ చెక్‌పోస్టుపై ఉగ్రవాదులు దాడి చేశారు. ఈ దాడిలో ఆరుగురు భద్రతా సిబ్బంది గాయపడ్డారు. ఈ ఘటన తర్వాత గండో ప్రాంతలోని కోట దిగువన ఉగ్రవాదుల కాల్పుల్లో ఒక పోలీస్ గాయపడ్డాడు. ఈ నేపథ్యంలోనే ఉగ్రవాదుల వేట కొనసాగుతుండగా ఈరోజు సినూ పంచాయతీ గ్రామంలో ఆపరేషన్ ప్రారంభించామని, దాక్కున్న ఉగ్రవాదుల నుంచి భారీ కాల్పులు జరిగినట్లు అధికారులు తెలిపారు. ఈ నెల ప్రధాని నరేంద్రమోడీ మూడోసారి ప్రమాణస్వీకారం చేసిన రోజునే రియాసీలో ఉగ్రవాదులు ఘాతుకానికి తెగబడ్డారు. శివ్ ఖోరీ నుంచి కత్రా వెళ్తున్న యాత్రికుల బస్సుపై దాడి చేశారు. దీంతో బస్సు లోయలో పడిపోయింది. ఈ ప్రమాదంలో 10 మంది మరణించారు. ఆ తర్వాత కథువా, దోడా జిల్లాల్లో ఉగ్రవాద ఘటనలు చోటు చేసుకున్నాయి.

# లోక్‌సభలో ప్రధాని మోడీ, రాహుల్ గాంధీ షేక్ హ్యాండ్..



లోక్‌సభ స్పీకర్‌గా బీజేపీ ఎంపీ ఓం బిర్లా ఎన్నికయ్యారు. ఈ నేపథ్యంలో ప్రధాని నరేంద్రమోడీతో పాటు ప్రతిపక్ష నేత రాహుల్ గాంధీ ఓం బిర్లాతో కరచాలనం చేసి అభినందనలు తెలిపారు. ఈ సందర్భంగా ఓం బిర్లాను అభినందించే సమయం లో ప్రధాని మోడీ, రాహుల్ గాంధీలు కరచాలనం చేశారు. గాంధీ కుటుంబం నుంచి ప్రతిపక్ష నేతగా ఎన్నికైన మూడో నేతగా రాహుల్ గాంధీ నిలిచారు. రాజీవ్ గాంధీ, సోనియా గాంధీల తర్వాత ఆయన ఈ ఘనత సాధించారు. ఓం బిర్లా ఎన్నిక తర్వాత ప్రధాని మోడీ, పార్లమెంటరీ వ్యవహారాల మంత్రి, ప్రతిపక్ష నేత రాహుల్ గాంధీలు ఓం బిర్లాని స్పీకర్ చైర్ వరకు తీసుకెళ్లారు. వరసగా రెండోసారి ఓం బిర్లా దిగువ సభ స్పీకర్‌గా ఎన్నికయ్యారు. ఓం బిర్లా రెండోసారి ఎన్నిక కావడంపై ప్రధాని మోడీ అభినందనలు తెలియజేశారు. రాబోయే ఐదేళ్లలో మీ మార్గనిర్దేశంలో ముందుకెళ్తామన్నారు. ప్రతిపక్షాలు, ఇండియా కూటమి తరుపున ఓం బిర్లాను రాహుల్ గాంధీ అభినందించారు. ప్రజల గొంతుకకు మీరే మధ్యవర్తి అని, ప్రభుత్వానికి రాజకీయ అధికారం ఉండొచ్చు, కానీ ప్రతిపక్షాలు కూడా ప్రజల గొంతును వినిపిస్తాయని, ప్రతిపక్షాలను సభలో మాట్లాడేందుకు అనుమతిస్తారనే నమ్మకం ఉందని ఆయన అన్నారు.

# వేగంగా, క్షేమంగా పట్టాలెక్కితేనే...



ఈ నెలలో పశ్చిమ బెంగాల్‌లో జరిగిన రైలు ప్రమాదం రైల్వేల పనితీరును మరోసారి వార్తల్లోకి తెచ్చింది. కాగ్ నివేదిక ప్రకారం, రైళ్లలో అత్యంత ప్రమాదాలకు కారణం అవుతున్నవి సిగ్నల్ వైఫల్యాలు, పట్టాల్లో బీటలు. భద్రతా ప్రమాణాలకు తోడు, నత్తనడక వేగం వల్ల రైల్వేలు తమ మార్కెట్ వాటాను కోల్పోయాయి. మెయిల్, ఎక్స్‌ప్రెస్ రైళ్ల సగటు వేగం గంటకు 50 – 51 కిలోమీటర్ల మధ్యనే ఉండిపోయిందనీ, 'మిషన్ రఫ్తార్' ద్వారా సగటు వేగం 75 కిలోమీటర్లకు పెరిగిందన్నది ప్రచారమేననీ తేలింది. వందే భారత్ రైళ్లు వేగం కంటే హంగులకే ప్రసిద్ధి చెందాయి. 140 కోట్ల జనాభా కలిగిన దేశంలో రైల్వే వ్యవస్థ అన్ని విధాలుగా పటిష్టంగా ఉన్నప్పుడే ప్రజల అవసరాలు తీరుతాయి. భారతీయ రైల్వే మరోసారి వార్తల్లోకి ఎక్కింది. ఈ నెల 16న పశ్చిమ బెంగాల్‌లోని సిలిగురి వద్ద ఓ గూడ్సు బండి, ప్యాసెంజర్ రైలును ఢీకొట్టడంతో తొమ్మిది మంది మరణించగా, సుమారు 40 మంది గాయపడ్డారు. 1995 నుంచి తీసుకుంటే దేశంలో కనీసం ఏడు భయంకరమైన ప్రమాదాలు చోటు చేసుకున్నాయి. వీటిల్లో ఐదింటిలో 200కు పైగా ప్రాణాలు పోయాయి. ఇంకోదాంట్లో 358 మంది మృతి చెందారు. ఈ దుర్ఘటన ఉత్తరప్రదేశ్‌లోని ఫిరోజాబాద్ వద్ద 1995లో జరిగింది. ఏడాది క్రితం ఒడిశాలోని బాలాసోర్ వద్ద పలు రైళ్లు ఢీకొనడంతో 287 మంది చనిపోయిన విషయం గుర్తుండే ఉంటుంది. ఈ ఏడు ప్రమాదాల్లోనే విలువైన 1,600 ప్రాణాలు గాల్లో కలిసిపోవడం గమనార్హం. 140 కోట్ల జనాభా కలిగిన మనలాంటి దేశంలో రైల్వే వ్యవస్థ పటిష్టంగా ఉండాలనీ, రోడ్డు, వాయు మార్గాలతో పోటీపడేలా ఉన్నప్పుడే ప్రజల అవసరాలు తీర్చగలమనీ రైల్వే ప్లానర్స్ చెబుతారు. రైల్వే బోర్డు లేదా కేంద్ర ప్రభుత్వం రెండూ ఈ ప్రాథమ్యాన్ని కాదని అనలేదు. రైల్వే వేగం రెట్టింపు చేస్తామనీ, మరిన్ని రైల్వే లైన్లతోపాటు భద్రతను కూడా పెంచుతామనీ కేంద్రం తరచూ ప్రకటనలు చేస్తూనే ఉంటుంది. ప్రధానమైన రైల్వే రూట్లలో రద్దీ విపరీతమైన నేపథ్యంలో ఇది అవసరం కూడా. కాకపోతే ఈ మాటలు ఇప్పటివరకూ మాటలకే పరిమితం కావడం గమనార్హం. గూడ్స్, ప్యాసెంజర్ రవాణా రెండింటిలోనూ రైల్వేలు తమ మార్కెట్ వాటాను ఎప్పుడో కోల్పోయాయి. 2010–12 మధ్యకాలంలో ఈ రెండింటిలో వృద్ధి స్తంభించిపోయింది. రోడ్డు, వాయు మార్గాల వాటా ఏటా 6 నుంచి 12 శాతం వరకూ పెరిగాయి. 2014–15 నుంచి 2019 – 20 మధ్యలో ప్రయాణికుల సంఖ్య కిలోమీటర్‌కు 99,500 కోట్ల నుంచి కిలోమీటర్‌కు 91,400 కోట్లకు పడిపోవడం గమనార్హం. అదే గూడ్స్ రవాణా విషయానికి వస్తే, అది కిలోమీటర్‌కు 68,200 – 73,900 టన్నుల మధ్యే నిలిచిపోయింది. 2019–20 నుంచి ఇప్పటి వరకూ ఉన్న కాలంలో ప్యాసెంజర్, గూడ్స్ రవాణా గణాంకాలను రైల్వే శాఖ వెల్లడించలేదు. దేశంలో రవాణాలో రైల్వేది గుత్తాధిపత్యం అనడం ఎంతమాత్రం అతిశయోక్తి కాదు. అయితే ప్రస్తుతం అది తీవ్ర సంక్షోభాన్ని ఎదుర్కొంటోంది. మార్కెట్ వాటా తగ్గుదల ఇప్పటిమాదిరే ఇంకో పదేళ్లు కొనసాగితే రైల్వేలు రెండో తరగతి రవాణా వ్యవస్థలుగా మారిపోతాయి. రైల్వే లైన్లు, వేగం, భద్రతా ప్రమాణాలు పెరగకపోవడాన్ని బట్టి చూస్తే భారతీయ రైల్వే ప్రస్థానం ఈ దిశగానే సాగుతోందని అనాలి. అమెరికా, కెనడా, ఆస్ట్రేలియా వంటి విశాలమైన, జనాభా తక్కువ ఉన్న దేశాల్లో రైల్వేలు ఇప్పుడు ఇదే దశలో ఉన్నాయి. అయితే భారతదేశంలోని జనాభా సాంద్రత, ఆర్థిక శక్తిగా ఎదుగుతున్న వైనాలను దృష్టిలో పెట్టుకుంటే రైల్వేల తిరోగమనం మంచిది కాదు. రైళ్లలో భద్రత అంశాన్ని విస్తృత దృష్టికోణంతో చూడాల్సి ఉంటుంది. గత రెండు దశాబ్దాల్లో కేంద్ర రైల్వే మంత్రిత్వ శాఖ ఆధ్వర్యంలో పని చేసే రైల్వే బోర్డు ఒక దిశ, దిక్కూ లేకుండా పని చేస్తోంది. అకస్మాత్తుగా విధానాల మార్పులు జరిగిపోతుండటంతో విస్తరణ, వృద్ధికి సంబంధించిన భవిష్యత్తు ప్రణాళికలు అస్తవ్యస్తంగా మారిపోయాయి. నత్తనడకన నడుస్తున్న రైళ్లను మరింత వేగంగా పరుగెత్తించడంలో బోర్డు ఘోరంగా విఫలమైంది. రైళ్ల రాకపోకలు దైవాధీనమన్న పరిస్థితి ఇప్పటికీ మారలేదు. భద్రతపై ఆందోళనలూ పెరిగిపోతున్నాయి. రైల్వేల భద్రత, వేగం, సమయపాలన విషయాల్లో భారత కంప్ట్రోలర్ అండ్ ఆడిటర్ జనరల్ (కాగ్) ఇటీవలే రెండు ముఖ్యమైన నివేదికలు సమర్పించారు. 2014–19 మధ్యలో మెయిల్, ఎక్స్‌ప్రెస్ రైల్వేల సగటు వేగంలో పెద్దగా మార్పుల్లేవనీ, గంటకు 50 – 51 కిలోమీటర్ల మధ్యనే ఉండిపోయిందనీ స్పష్టం చేసింది. 'మిషన్ రఫ్తార్' ద్వారా సగటు వేగం గంటకు 75 కిలోమీటర్లకు పెరిగిందన్న ప్రచారం వట్టిదేనని తేల్చింది. సరుకు రవాణా రైళ్ల విషయంలో రైల్వే బోర్డు చెప్పుకొంటున్నట్లుగా వేగం రెట్టింపు కాకపోగా, సగటు వేగం కొంత తగ్గినట్లు ఈ నివేదిక తెలిపింది. ఆసక్తికరమైన అంశం ఏమిటంటే, రైళ్లను గంటకు 110–130 కి.మీ. వేగం నుంచి, గంటకు 160 – 200 కి.మీ. వేగంతో పరుగెత్తించేందుకు కావాల్సిన టెక్నాలజీ, కోచుల తయారీ సామర్థ్యాలను భారత్ 20 ఏళ్ల క్రితమే సముపార్జించుకోవడం! కాగ్ విడుదల చేసిన రెండో నివేదిక ప్రమాదాలకు సంబంధించినది. ప్రమాదాల సంఖ్యలో కొంత తగ్గుదల ఉంది. మనుషుల కావలి లేని గేట్ల దగ్గర మనుషులను పెట్టడం దీనికి ముఖ్య కారణం. కానీ పట్టాలు తప్పిపోవడం, ఢీకొనడం వంటి వాటి విషయంలో పెద్దగా పురోగతి లేదు. సిగ్నల్ వైఫల్యాలు, రైల్ ఫ్రాక్చర్లు(పట్టాల్లో బీటలు) పెరిగిపోతూండటంపై ఆందోళన వ్యక్తం చేసింది. భారతీయ రైల్వేల్లో అత్యంత భారీ ప్రమాదాలు ఈ రెండు కారణాలతోనే జరగడం గమనార్హం. బాలాసోర్‌లో గత ఏడాది సంభవించిన ప్రమాదానికి సిగ్నల్ వైఫల్యం కారణమన్నది తెలిసిన విషయమే. మొత్తమ్మీద కాగ్ నివేదికలు రెండింటి సారాంశం చూస్తే రైల్వేల్లోని వ్యవస్థల వైఫల్యానికి వేగం, సామర్థ్యం పెంపు వంటివి తోడయ్యాయి. ఫలితంగా భద్రత అంతంత మాత్రంగా మారిపోయింది. సమయపాలన అసాధ్యంగా మారింది. భారతీయ రైల్వేల్లో ప్రస్తుత నెట్‌వర్క్ తిరోగమన దిశలో ఉంటే... ఏటికేడాదీ భారీ ప్రాజెక్టుల ప్రకటన కొనసాగుతూనే ఉంది. వీటి ఆర్థిక వెసలుబాటు గురించి ప్రశ్నలూ తలెత్తుతున్నాయి. ప్రధాన బ్రాడ్‌గేజ్ లైన్‌తో అనుసంధానం కాకుండా ఉండే 'స్టాండ్ అలోన్ బుల్లెట్ ట్రైన్లు' వీటిల్లో ఒకటి. ఈ లైన్లు అన్నీ స్టాండర్డ్ గేజ్‌పై నిర్మించినవి. అలాగే సరుకు రవాణాకు ఉద్దేశించిన కారిడార్ పొడవాటి, బరువైన రైళ్ల కోసం సిద్ధం చేసినది. దేశంలో తొలి బుల్లెట్ రైలు నిర్మాణం 2017లో మొదలైంది. 2012లోనే సరుకు రవాణాకు ప్రత్యేకమైన కారిడార్ల నిర్మాణం మొదలైంది. ఇదిలా ఉంటే... గత మూడేళ్లలోనే దేశంలో సుమారు 50 జతల 'సెమీ హై స్పీడ్' వందే భారత్ ఎక్స్‌ప్రెస్ రైళ్లను ప్రవేశపెట్టారు. ఇవి వేగం కంటే వాటి హంగులకే ఎక్కువ ప్రసిద్ధి చెందాయి. ఒక్క విషయమైతే స్పష్టం. రైల్వే బోర్డు తన ప్రాథమ్యాలను సమగ్రంగా సమీక్షించుకోవాల్సిన సమయం ఆసన్నమైంది. మరి కొత్త ప్రభుత్వం ఈ అంశాన్ని తలకెత్తుకుంటుందా అన్నదే ఇప్పుడు ప్రశ్నార్థకం.

# మత్తు తెస్తున్న ముప్పు



అదో తీయని వయస్సు.. ఉరుకుల పరుగుల చక్రంలో ఎటు వెళ్తామనే భావన లేని యవ్వనం. తెలిసినా ఏమీ కాలేదులే అన్న భ్రమ, ఆధునికత మోజులో పడి హ్యాపీ హ్యాపీగా ఉంటేనే యవ్వనం. ఖుషీ ఖుషీగా జీవితం అనుకుంటూ ఉండటం నేటి ఆధునిక యువత తీరు. కంప్యూటర్ యుగంలో ప్రపంచమే గ్రామంగా మారి ఆధునిక సమాజపు దురలవాట్లను తొందరగా అలవర్చుకుంటున్నారు. ఆల్కహాల్, సిగరెట్, గుట్కా, గంజాయి, కొకైన్, చివరకు దగ్గు మందులైన సిరప్‌లను తీసుకోనిదే తెల్లవారని పరిస్థితి ఏర్పడింది. ఏదో ఒక మత్తు పదార్థం లేకుండా గడవని గడ్డు పరిస్థితి నేడు యువతలో దాపురించింది. తెలంగాణ సర్కారు తన ఆదాయం పెంచుకోవడానికి చేస్తున్న ప్రయత్నాల కారణంగా రాష్ట్రంలో విచ్చలవిడిగా మద్యం విక్రయాలు, గంజాయి లాంటి డ్రగ్స్ వాడకం పెరిగి లక్షలాది కుటుంబాలు నడి రోడ్డున పడుతున్నాయి. ఎనిమిదేళ్ల క్రితం 30–32 పబ్బులుంటే, నేడు వాటి సంఖ్య 100 కి పైగా దాటింది. ఇందులో 70% పైగా రాజకీయ నాయకులవే. తెలంగాణ వచ్చినప్పుడు రాష్ట్రవ్యాప్తంగా 2216 వైన్స్ షాప్స్ ఉండగా, వాటి సంఖ్య ప్రస్తుతం 2620కి పెరిగాయి. 2014లో 1060 బార్లు ఉండగా, నేడు 1220 కి పెరిగాయి. 2014 సంవత్సరంతో పోలిస్తే ఇప్పుడు లిక్కర్ ఆదాయం మూడు రెట్లు పెరిగింది, ఆనాడు లిక్కర్ ఆదాయం రూ.10,800 కోట్లు ఉండగా,2021-22 లో 31 వేల కోట్లకు పైగా పెరిగింది.. నేడు పల్లెల్లో మద్యం ఏరులై పారుతోంది.. 90 శాతానికి పైగా నేరాలు, ఘోరాలు మద్యం, మత్తు పదార్థాల మత్తులోనే జరుగుతున్నాయని పోలీసుల రికార్డ్‌లే చెప్పడం బట్టీ, వీటి వల్ల నష్టాన్ని అంచనా వేయవచ్చు..

## యువతే టార్గెట్ !

గంజాయి, ఇతర మత్తు పదార్థాలు విక్రయించేవారు విద్యార్థులనే లక్ష్యంగా చేసుకుంటూ, వారికి వల వేస్తున్నారు. విద్యార్థులను గంజాయి మాఫియా గ్యాంగ్ సభ్యులు సీక్రెట్‌గా గమనించి సందర్భాన్ని బట్టి వారితో మాటలు కలిపి మొదట ఉచితంగా కొంత మత్తు పదార్థాన్ని ఇచ్చి, దాన్ని సేవిస్తే వస్తే ఆనందమే వేరంటూ తియ్యటి మాటలు చెబుతున్నారు. ఇలా నిదానంగా విద్యార్థులను మత్తుకు అలవాటు చేస్తూ, అవి లేకుండా ఉండలేని పరిస్థితి కల్పిస్తూ, ఆ తర్వాత అధిక ధరలకు వాటిని విక్రయిస్తున్నారు. ఈ గంజాయికి అలవాటు పడుతున్నవారు, గంజాయి రవాణా చేస్తున్న వారు కూడా 25 ఏళ్లలోపు వారే కావడం విశేషం. జల్సాల కోసం కొందరు, జీవనోపాధి కొరకు మరికొందరు, ఈ మాఫియా ఉచ్చులో పడుతున్నారు. కేవలం ఒక్కసారి రవాణా చేస్తే చాలు నెలకు సరిపోయే ఆదాయం వస్తుంది. ఫలితంగా నెల మొత్తం కష్టపడాల్సిన పని లేకుండా డబ్బులు సంపాదించాలని అమాయకులే కాదు. అత్యాశ వ్యాపారులు కూడా గంజాయి లాబీ మాయలో సులభంగా పడి, స్వల్పకాలంలోనే ఆర్థికంగా ఎదుగుతున్నారు. అనైతికంగా సంపాదించిన డబ్బుతో గ్రామీణ ప్రాంతాల్లో యువతను పెడదోవ పట్టిస్తున్నారు. తమ తమ అవసరాలకు వాడుకుంటూ, వాళ్లను గంజాయి మత్తుకు బానిస చేస్తున్నారు.

## నయా రూట్లలో భారీ దందా...

ఆన్‌లైన్ ద్వారా వస్తువుల విక్రయం పెరిగిపోవడంతో మాదకద్రవ్యాల వ్యాపారులు దీన్నొక సువర్ణావకాశంగా మలచుకుంటున్నారు. ఆన్లైన్ ద్వారా ఆర్డర్లు తీసుకొని ఆన్‌లైన్ ద్వారా లేదా కొరియర్ ద్వారా లేదా వాళ్ల సొంత ముఠా సభ్యుల ద్వారా సరఫరా కోట్ల రూపాయల్లో ఉందంటే ఈ నిషేధిత వ్యాపారంను అర్థం చేసుకోవచ్చు.. కొకైన్, హెరాయిన్ వంటివి ఇతరులకు ఎవరికీ అనుమానం రాకుండా టాబ్లెట్స్ రూపంలో సరఫరా చేస్తున్నారు, ఇవి అత్యంత ఖరీదైన మత్తుపదార్థాలు కావడంతో దొరికితే కోట్లలో నష్టం రావడంతో దాని కంటే గంజాయినే రవాణా చేయడం సులువు అనుకుంటున్నారు. గంజాయిని మాత్రలు ఆయిల్. పౌడర్‌ల రూపంలో, సులభంగా తీసుకెళ్లేలా ఉండటంతో విచ్చలవిడిగా అన్ని ప్రాంతాలకు సరఫరా చేస్తున్నారు, అలాగే పబ్బుల్లో, రెస్టారెంట్లలో, ఎక్కడపడితే అక్కడ స్వేచ్ఛగా వాడుతున్నారనే చేదు అనుభవాలు ఎన్నో చూస్తూనే ఉన్నాం.

## గమనిస్తే మత్తు దూరం చేయవచ్చు..

సరదాగా మొదలైన మత్తు పదార్థాలు వాడకం క్రమేణా వ్యసనంగా మారి, బాధితులను చిత్రవధ చేస్తుంది తల్లిదండ్రులు వాళ్ల పిల్లలను ఓ కంట కనిపెడితే చాలావరకు యువతను మత్తు పదార్థాల బారి నుండి కాపాడే అవకాశం ఉంది. పాశ్చాత్య పోకడలను అనుకరిస్తూ.. యువకులు తమ భవిష్యత్తును నిర్లక్ష్యం చేస్తున్నారు, పబ్‌లు, క్లబ్‌లు ఏకంగా రేవ్ పార్టీలకు, రేవ్ డ్యాన్స్‌లకు తమ పిల్లలు వెళ్తున్న విషయాన్ని తల్లితండ్రులు గొప్పగా, స్టేటస్ సింబల్‌గా కూడా ఫీలవుతున్నారు. మనిషిని పీల్చి పిప్పి చేసే, ఈ వ్యసనాల నుండి వీలైనంత తొందరగా బయటపడలేకపోతే.... ఈ మత్తు పదార్థాల వ్యసనమే మనిషిని పూర్తిగా దహించి వేస్తుంది సుమా!

# రాజకీయాల్లో ఊహాకందని పరిణామాలు..



దేశవ్యాప్తంగా గత కొంతకాలంగా జరుగుతున్న రాజకీయ మార్పులు పరిశీలిస్తుంటే రాజకీయ విశ్లేషకులకు, మేధావులకు సైతం అంతు చిక్కడం లేదని స్పష్టమవుతోంది. ఏ రాజకీయ పార్టీ గెలుస్తుందో.., ఏ పార్టీ ఓడిపోతుందో.. ఎవరు అధికారంలోకి వస్తారో అనే అంశాలపై వాస్తవాలను అంచనా వేయడంలో సఫలం కాలేకపోతున్నారు. ముఖ్యంగా తెలుగు రాష్ట్రాల్లో జరుగుతున్న రాజకీయ పరిణామాలు, కేంద్రంలో జరుగుతున్న రాజకీయ పరిణామాలు లోతుగా అర్థం కావడం లేదు. దేశ, రాష్ట్ర చరిత్రలో ఇంతలా తికమక పెట్టే కీలక పరిణామాలు ఎప్పుడూ చోటు చేసుకోలేదనే చెప్పాలి. తెలంగాణ ఉద్యమకారుడిగా, ప్రత్యేక తెలంగాణ రాష్ట్రం సాధించినవాడిగా పేరుపడిన కేసీఆర్ పరాజయం పొందడం. తెలుగుదేశం పార్టీలో చంద్రబాబు సన్నిహితుడుగా మెలిగిన రేవంత్ రెడ్డి కాంగ్రెస్ పార్టీలో చేరి, ఆ పార్టీ తరపున ముఖ్యమంత్రి కావడం, ఈసారి శాసనసభ ఎన్నికల్లో తెలుగుదేశం పార్టీ ఎన్నికల్లో తన అభ్యర్థులను పోటీకి నిలబెట్టకపోవడం. సుదీర్ఘ ఉద్యమ చరిత్ర గల ఉభయ కమ్యూనిస్టు పార్టీలు తెలుగు రాష్ట్రాల్లో మిణుగురు పురుగుల వెలుతురు స్థాయికి పరిమితం కావడం. కేంద్రంలో మోడీ ప్రభుత్వం హవా తగ్గిపోయి, సంకీర్ణ ఎన్డీఏ ప్రభుత్వం అధికారంలోకి రావడం.. వంటి వన్నీ షాక్ కలిగించేవే మరి.

## కేసీఆర్, జగన్‌లకు శృంగభంగం

తెలంగాణా రాష్ట్రాన్ని సాధించిన ఉద్యమ నేతగా కేసీఆర్‌ను గుర్తించి బీఆర్ఎస్‌కు పట్టం కట్టారు. రెండోసారి అమలు చేసిన సంక్షేమ పథకాలకు ఆకర్షితులై అధికారం ఇచ్చారు. మూడోసారి వచ్చేసరికి ఊహించని పరిణామాలు ఎదుర్కోవాల్సి వచ్చింది. కారణం.. ఉద్యోగ నియామకాలు పూరించకపోవడం, గ్రూప్ పరీక్షలు సకాలంలో నిర్వహించ లేకపోవడం, పేపర్ లీకేజీ నిరుద్యోగులు పెద్ద ఎత్తున తిరుగుబాటు చేశారు. వారే ప్రభుత్వంపై బహుళంగా వ్యతిరేక ప్రచారం చేశారు. బీజేపీతో అంతర్గత ఒప్పందం జరిగిందనే ప్రచారం కూడా కొంత వ్యతిరేక ఓటుకు కారణమయ్యింది. ఇలాంటి కారణాలతో కేవలం 1.8 శాతం ఓట్ల తేడాతో బీఆర్ఎస్ అధికారం చేజారిపోయింది. అలాగే అభ్యర్థులపై ఉన్న తీవ్ర వ్యతిరేకత బీఆర్ఎస్ ఓటమిలో కీలక భూమిక పోషించింది. ఇలాంటి కారణాలే వైఎస్ఆర్‌సీపీకి ఆంధ్రప్రదేశ్‌లోనూ ఎదురయ్యాయి. అధికారమే పరమావధిగా, అన్ని రకాలుగా సర్దుబాటు చేసుకుని, విశాల ఐక్య సంఘటనతో చంద్రబాబు ఎట్టకేలకు అధికారంలోకి రాగలిగారు.

## దయనీయ స్థితిలో వామపక్షాలు

తెలంగాణ ఎన్నికల్లో ఉభయ కమ్యూనిస్టు పార్టీల ప్రాభవం మసకబారిపోయింది. 1983కి ముందు ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో కాంగ్రెస్ పార్టీకి ప్రత్యామ్నాయ శక్తిగా కమ్యూనిస్టుల ఐక్య సంఘటన ఉండేది. ఆ తర్వాత ఎన్టీఆర్ స్థాపించిన తెలుగు శం పార్టీ అనుసంధాన పార్టీలుగా మారిపోయాయి. ఎన్నికల సమయంలో బేరసారాలాడి అభ్యర్థులను నిలబెట్టుకుని గెలిపించుకునే దుస్థితికి నెట్టివేయబడ్డాయి. ఇక ఆ వెనుకబాటు అలాగే కొనసాగుతూ వచ్చింది. ఇటీవలి తెలంగాణలో జరిగిన ఎన్నికల్లో సీపీఐ, సీపీఎం పార్టీలు చివరి వరకు బీఆర్ఎస్‌తో పొత్తుకు ప్రయత్నాలు చేశాయి. అది బెడిసికొట్టడంతో సీపీఐ, కాంగ్రెస్ పార్టీని అభ్యర్థించి కేవలం ఒక సీటులో పోటీచేసి గెలిచింది. మొదట్లో ఒంటరిగా పోటీ చేసిన సీపీఎం చావుతప్పి కన్నులొట్టపోయిన చందంగా కొద్ది ఓట్లకే పరిమితమై ఘోర పరాజయాన్ని చవిచూసింది. ఆ తర్వాత కాంగ్రెస్ పార్టీకి భేషరతుగా మద్దతు ప్రకటించింది. ఆంధ్రప్రదేశ్ ఎన్నికల సమయంలో కూడా ఆ పార్టీల ఊసేలేదు. తెలుగు రాష్ట్రాల్లో ఆ పార్టీల దీనస్థితిని ఎవరూ ఊహించి ఉండరు.

## చార్ సౌ పార్ ఎక్కడ?

కేంద్ర విషయానికొస్తే బీజేపీ చార్ సౌ పార్ ఆశించి, దో సౌ పార్‌కే పరిమితం అయింది. రాజ్యాంగ మార్పు చేస్తారనే అంశం, ముస్లిం వ్యతిరేక ప్రచార అంశాలు బీజేపీని ఇరుకున పెట్టాయి. ఎన్డీఏ కూటమిలోని చిన్నాచితకా పార్టీలతో పాటు చంద్రబాబు, నితీష్ కుమార్‌ల సహకారంతో అధికారంలోకి రాగలిగింది. అది మోడీ ప్రభావానికి, బీజేపీకీ పెద్ద దెబ్బ అనే చెప్పాలి. ఏక వ్యక్తి, ఏక పార్టీ పాలన నుండి ఎన్డీఏ కూటమిగా మాత్రమే అధికారంలోకి రాగలిగింది. ఇండియా కూటమి తీవ్రంగా కృషిచేసినా, అధికారాన్ని దక్కించుకోలేకపోయింది. బలమైన ప్రతిపక్షం స్థానంతో సరిపెట్టుకుంది.

## అందుకే పక్క పార్టీవైపు చూపులు..

పార్లమెంట్ ఎన్నికల్లోనూ తెలంగాణాలో ఎవరూ ఊహించని పరిణామాలు చోటు చేసుకున్నాయి. తెలంగాణలో అధికారంలో ఉన్న కాంగ్రెస్ పార్టీ అభ్యర్థుల విజయం 8 స్థానాలకే పరిమితం కాగా, బీజేపీ అభ్యర్థులు అనూహ్యంగా ఎనిమిది స్థానాల్లో విజయం సాధించడం ఊహలకందని విశేషం. ఒంటరిగా 12 లేదా 14 సీట్లు గెలుస్తామన్న కేసీఆర్ మాటలు.. ఒక్క సీటూ గెలవలేదు. దీనికి తోడు కాంగ్రెస్‌ను నిరోధించేందుకు బీజేపీ అభ్యర్థుల గెలుపునకు సహకరించారన్న అపవాదు మూటగట్టుకున్నారు. ఈ పరిణామాలు బీఆర్ఎస్‌లో అంతర్గత సంక్షోభానికి తెరలేపాయి. గెలిచిన ఎమ్మెల్యేలు, నాయకులు నెమ్మదిగా పక్క చూపులు మొదలుపెట్టారు. కొంతమంది అధికార పార్టీ బాట పట్టారు. ఇలా ఊహకందని పరిణామాలతో రాష్ట్ర, దేశ రాజకీయాలు రంజుగా మారనున్నాయి.

## ప్రజలే చరిత్ర నిర్మాతలు..

ఇన్ని చిత్ర విచిత్ర రాజకీయ పరిణామాల మధ్య కూడా ప్రైవేటీకరణ, కార్పొరేటీకరణ సజావుగా సాగుతూనే ఉన్నది. కార్మికులు, రైతాంగం, నిరుద్యోగులు, విద్యార్థుల పరిస్థితులు ఆందోళనకరంగానే ఉంది. పోటీ పరీక్షల లీకేజీలు ఆగడం లేదు. ఉచిత విద్యా, ఉచిత వైద్యం ఎన్నికల వాగ్దానాలుగానే మిగులుతున్నాయి. జీవించే హక్కుకు భద్రత కానరావడం లేదు. కేవలం కార్పొరేట్ శక్తుల రక్షణ కోసం కొత్త క్రిమినల్ చట్టాలు మరింత కఠినంగా అమలు కాబోతున్నాయి. ప్రజలకు, పాలకుల విధానాలకు మధ్య అంతరాలు నానాటికి పెరుగుతున్నాయి. హక్కుల సాధనకు ఉద్యమాలే శరణ్యం అన్న భావన స్థిరపడి, బలపడుతున్నది. ప్రజలే చరిత్ర నిర్మాతలన్నది నిత్య సత్యం!